# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,230 | పేజీలు -12 | శనివారం -20 - జూన్ - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## అరణ్యరామం భవనానికి శంకుస్థాపన చేసిన పవన్



సుమారు రూ.27 కోట్లతో నిర్మించనున్న ఈ భవనంలో మానవ , వన్యప్రాణి సంఘర్షణ నివారణ కేంద్రం, ఫారెస్ట్ ఫైర్ కమాండ్ కంట్రోల్ సెంటర్, స్టేట్ టైగర్ మానిటరింగ్ సెంటర్ ఏర్పాటు

తాడేపల్లి: గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం బ్రహ్మానందపురం అటవీ శాఖ ప్రాంతంలో అరణ్యరామం అనే పేరిట నిర్మించనున్న భవనానికి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. సుమారు రూ.27 కోట్లతో నిర్మించనున్న ఈ భవనంలో మానవ , వన్యప్రాణి సంఘర్షణ నివారణ కేంద్రం, ఫారెస్ట్ ఫైర్ కమాండ్ కంట్రోల్ సెంటర్, స్టేట్ టైగర్ మానిటరింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. వీటికోసం రెండు హెక్టార్లలో భవనం నిర్మించనున్నారు. భూమి పూజ అనంతరం పవన్ కల్యాణ్ అటవీ ప్రాంతంలో మొక్కను నాటారు. మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ , అటవీ శాఖ స్పెషల్ సెక్రటరీ కాంతిలాల్, దండి అటవీ దళపతి చలపతిరావు పాల్గొన్నారు.

## 30న మధిరలో రైతు సమ్మేళనం సభ..

# రైతుభరోసా విడుదల

### పంటల కొనుగోళ్లపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

- కేంద్ర ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తోంది
- కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకే ఈ నిర్ణయం
- ఈ ఏడాది ఏడు రకాల సన్నాలకు మాత్రమే బోనస్
- ఎల్‌నినో ప్రభావం తీవ్రమవుతోంది.. తొందరపడి విత్తనాలు వేయొద్దు
- 21న నీట్ పరీక్ష రాసే విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం



హైదరాబాద్: వానాకాలం పంటలకు రైతులకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా నిధులను విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రుల సమావేశం నిర్ణయించింది. ఈ నెల 30వ తేదీన ఖమ్మం జిల్లా మధిరలో పెద్దఎత్తున రైతుల సమ్మేళనం నిర్వహించాలని మిగతా 2 లో



## వచ్చే ఎన్నికల్లోనూ నిన్ను వెంటాడి మరీ ఓడిస్తాం”

### “కార్మికులకు, మాకు మధ్య రావాలని చూస్తే ఖబద్దార్

- గతంలో చేసిన తప్పులకే నిన్ను వెంటబడి ఓడించాం
- మంత్రి శ్రీధర్ బాబుకు కవిత మాస్ వార్నింగ్
- సింగరేణి బాయిబాట కార్యక్రమంలో పాల్గొన్న కవిత

హైదరాబాద్: ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో నిర్వహించిన సింగరేణి 'బాయిబాట' కార్యక్రమం తీవ్ర రాజకీయ వేడిని రగిల్చింది. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును టార్గెట్ చేస్తూ తెలంగాణ రక్షణ సమితి (టీఆర్ఎస్)

## మనకు ఎప్పటికీ ఆయనే స్ఫూర్తి

### రాహుల్ బర్త్‌డే సందర్భంగా రేవంత్ విషెస్



- రాహుల్ గాంధీ పుట్టినరోజు
- దేశ వ్యాప్తంగా వేడుకలు

## ఆర్టీసీలో గుర్తింపు సంఘం

# ఎన్నికలకు షెడ్యూల్



హైదరాబాద్: ఆర్టీసీలో గుర్తింపు సంఘాల ఎన్నికల ప్రక్రియకు షెడ్యూల్ విడుదల చేయాలని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారుల్ని ఆదేశించారు. ప్రభుత్వం 30 నెలలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్టీసీ పురోగతి, భవిష్యత్ కార్యాచరణపై సచివాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. ఆర్టీసీ సమ్మె సందర్భంగా ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు వేతన సవరణ-2021 కింద ప్రకటించిన 11 శాతం ఫిట్‌మెంట్‌ను జులై 1 నుంచి అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఆత్మహత్య చేసుకున్న డ్రైవర్ శంకర్ కుటుంబానికి ఉద్యోగుల నుంచి సేకరించిన డబ్బులతో రూ.కోటి రూపాయల చెక్కు, ఇంట్లో ఒకరికి ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని స్పష్టం చేశారు. '2023-26 మధ్యకాలంలో ప్రభుత్వం రూ.1,078 కోట్ల వ్యయంతో 2,815 నూతన బస్సులను కొనుగోలు చేసింది. ఏటూరునాగారం, పెద్దపల్లి ప్రాంతాల్లో రెండు కొత్త డిపోలను మంజూరు చేశాం. పీఎఫ్ బకాయిల్ని రూ.2,018.15 కోట్ల నుంచి రూ.1,714.39 కోట్లకు తగ్గించాం. సర్వీసు నుంచి తొలగించిన 490 మంది ఉద్యోగుల్లో ఇప్పటికే 244 మందిని విధుల్లోకి తీసుకున్నాం' అని మంత్రి వివరించారు. వేములవాడ, కథలాపూర్, హుజూర్ నగర్, కోదాడ, నాగర్‌కర్నూల్ బస్‌స్టేషన్లకు త్వరలో శంకుస్థాపనలు నిర్వహించాలి అని పొన్నం సూచించారు.

## మేకెదాటు డ్యామ్ కు వ్యతిరేకంగా తమిళనాడు అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం

మేకెదాటు వద్ద కావేరి నదిపై కర్ణాటక నిర్మిస్తున్న ప్రాజెక్టుకు వ్యతిరేకంగా తీర్మానం

ఈ ప్రాజెక్ట్ చట్ట విరుద్ధమన్న సీఎం విజయ్

ఇటీవల మోదీని కలిసినప్పుడు ఇదే విషయాన్ని ప్రస్తావించిన విజయ్



తమిళనాడు: కావేరీ నదీ జలాల పంపిణీ విషయంలో కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల మధ్య దశాబ్దాలుగా సాగుతున్న వివాదం.. 'మేకెదాటు డ్యామ్' ప్రతిపాదనతో మరోసారి తీవ్రరూపం దాల్చింది. కర్ణాటక ప్రభుత్వం కావేరీ నదిపై మేకెదాటు వద్ద కొత్త డ్యామ్ నిర్మాణానికి జరుపుతున్న ప్రయత్నాలను మిగతా 2 లో

## పేదల పక్షాన నిలబడండి..

# జగన్ 2.0లో మీకే అధిక ప్రాధాన్యం

### మీరు ప్రజల కోసం నిలబడండి.. వారి కోసం కష్టపడండి

- వచ్చే రెండేళ్లు ఎంతో కీలకం.. మీరంతా ప్రజలతో మమేకమవ్వాలి
- మీ అందరి బాధ్యత నాది.. నేను స్వయంగా చూసుకుంటాను
- అన్యాయ పాలన పోతుంది.. వెలుగు వస్తుంది
- జగన్ 2.0లో పార్టీ కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యం
- ఏజెన్సీలో విద్య, వైద్యానికి పెద్దపీట.. భూములపై హక్కుల కల్పన



అమరావతి: ఇంకా మూడేళ్లు. చివరి ఏడాది ఎన్నికల ఏడాది కాబట్టి. ఈ రెండేళ్లు చాలా ముఖ్యం. ఈ కాలంలో పార్టీని మోయాల్సిన బాధ్యత, బాధితులైన ప్రజల పక్షాన పార్టీ తరఫున నిలబడాల్సిన బాధ్యత మీ అందరి భుజస్కంధాలపై ఉందని మర్చిపోవద్దు. మీ అందరికీ నేను చెప్పేది ఒక్కటే. మిగతా 2 లో

## ట్రంప్ మాట బేఖాతరు.. లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు

### దక్షిణ లెబనాన్‌లోని హెజ్బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు



- వైమానిక దాడుల్లో దాదాపు 16 మంది మృతి
- ఇటీవలే అమెరికా-ఇరాన్ మధ్య ఒప్పందం
- ఒప్పందం ప్రకారం లెబనాన్‌పైనా సైనిక చర్యలు ఆపాలి
- అమెరికా హెచ్చరికలను బేఖాతరు చేసిన నెతన్యాహు
- తాజా ఘర్షణలతో శాంతి ప్రయత్నాలకు గండిపడే అవకాశం

## గాంధీ సరోవర్‌కు గ్రీన్ సిగ్నల్..

# రేవంత్ ధన్యవాదాలు



- రక్షణ మంత్రిత్వ శాఖ సహకారానికి తెలంగాణ ప్రభుత్వం తరుపున ధన్యవాదాలు
- మూసీ పునరుజ్జీవనలో గాంధీ సరోవర్ ప్రాజెక్టు కీలక మైలురాయిగా భావిస్తున్నాం
- మూసీ పరివాహక ప్రాంతాన్ని సాంస్కృతిక ప్రజా వారసత్వ ఆస్తిగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యం
- హైదరాబాద్‌లోని బాపూఘాట్ (ఈసీ, మూసీ నదుల సంగమ ప్రాంతం) వద్ద 'గాంధీ సరోవర్' ప్రాజెక్టును నిర్మిస్తున్నారు



## సంస్కరణల అమలులో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ముందంజలో ఉంది

### “ఈ రోజు బెంగాల్ ఏది ఆలోచిస్తుందో, రేపు భారత్ అదే ఆలోచిస్తుంది

- బలమైన రాష్ట్రాలే బలమైన దేశాన్ని నిర్మిస్తాయి.. మాకు ఇగోలు లేవు
- కోల్‌కతాలో ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సదస్సులో లోకేశ్ కీలక ప్రసంగం
- రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని పెట్టుబడిదారులకు ఆహ్వానం

అమరావతి: బలమైన రాష్ట్రాలే బలమైన దేశాన్ని నిర్మించగలవని, రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీతోనే దేశాభివృద్ధి సాధ్యమని

## రాష్ట్రాన్ని పారిశ్రామిక, తయారీ

# హబ్‌గా మార్చడమే లక్ష్యం

### ఏపీ పారిశ్రామికాభివృద్ధికి సహకరించండి..

పారిశ్రామికవేత్తలకు మంత్రి లోకేశ్ పిలుపు


- కోల్‌కతాలో ప్రముఖ పారిశ్రామికవేత్తలతో మంత్రి నారా లోకేశ్ భేటీ
- ఏపీలో పెట్టుబడులకు ఉన్న సానుకూల అంశాలను వివరించిన లోకేశ్
- ఏపీ ప్రభుత్వ చురుకైన విధానాలను అభినందించిన పారిశ్రామికవేత్తలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామిక, తయారీ రంగ కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, ఇందుకు పారిశ్రామికవేత్తలు సహకరించాలని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ఆయన కోల్‌కతాలో పర్యటించారు. మిగతా 2 లో

## భారత్, ఫ్రాన్స్‌ను ఫుట్‌బాల్ కలుపుతోంది

- భారత్-ఫ్రాన్స్ ఫుట్ బాల్ కనెక్షన్... ప్రధాని మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు



- పారిస్‌లో 'బొంజౌర్ మోదీ' కార్యక్రమంలో ప్రవాస భారతీయులతో భేటీ

# 30న మధిరలో రైతు సమ్మేళనం సభ..రైతుభరోసా విడుదల

మొదటి పేజి తరువాయి

ఈ నెల 30వ తేదీన ఖమ్మం జిల్లా మధిరలో పెద్దఎత్తున రైతుల సమ్మేళనం నిర్వహించాలని తీర్మానించింది. రైతుల సమ్మేళనం సందర్భంగా అదే వేదికగా రైతు భరోసా నిధులను విడుదల చేసి రైతుల ఖాతాలో జమ చేసే ప్రక్రియను ప్రారంభిస్తారు. సన్న ధాన్యానికి సంబంధించి ఏడు రకాల సన్నాలకు బోనస్ చెల్లించాలని నిర్ణయించారు. మార్కెట్‌లో ఉన్న డిమాండ్, ప్రజల వినియోగం, అధిక దిగుబడి వంటి అనేక అంశాలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం బీపీటీ -5204, ఆర్ఎన్ఆర్ -15048, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, కేఎన్ఎం-1638, డబ్ల్యూజీఎల్-44, కేఎన్ఎం-7715.. ఏడు రకాల సన్నాలకు బోనస్ వర్తిస్తుంది. రాష్ట్రంలో రైతులు ఈ ఏడాది దేశంలోనే రికార్డు స్థాయిలో అత్యధిక ధాన్యం పండించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సీజన్‌లో ప్రభుత్వం రికార్డు స్థాయిలో ఇప్పటికే దాదాపు 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసింది. సమావేశం అనంతరం మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, తుమ్మల నాగేశ్వర రావు గారు, ధనసరి అనసూయ సీతక్క గార్లు మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. మిగతా రాష్ట్రాలతో పోలిస్తే కేంద్ర ప్రభుత్వం తెలంగాణ నుంచి తక్కువ ధాన్యాన్ని సేకరించటంపై మంత్రుల సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. రాష్ట్రంలో పండించిన మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. కేంద్రం నిర్ణయించిన విధి విధానాల ప్రకారం రాష్ట్రంలో పంట ఉత్పత్తులను కొనుగోలు చేయటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. భవిష్యత్తులో కూడా రైతులకు ఇబ్బంది లేకుండా పంట ఉత్పత్తుల కొనుగోలుకు కేంద్రం నిర్దేశించిన కోటాను అనుసరించాలని సమావేశం భావించినట్టు మంత్రులు తెలిపారు. వానాకాలం సీజన్ కు రాష్ట్రానికి కేటాయించిన ఎరువుల కోటాను వెంటనే విడుదల చేయాలని సమావేశం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. రైతులు ఇబ్బంది పడకుండా ఎరువుల కోటాను విడుదల చేయాలని ఇప్పటికే పలుమార్లు కేంద్రానికి లేఖలు రాశారు. వెంటనే ఎరువుల కోటాను విడుదల చేయాలని కోరుతూ త్వరలో ఢిల్లీకి వెళ్లి మరోసారి కేంద్రాన్ని విజ్ఞప్తి చేయాలని నిర్ణయించారు.

తెలంగాణలోని రామగుండం ఫర్టిలైజర్ కార్పొరేషన్ కంపెనీలో ఉత్పత్తి అవుతున్న యూరియాలో అత్యధిక కోటా రాష్ట్రానికే కేటాయించాలని సమావేశం డిమాండ్ చేసింది. ఇక్కడి నుంచి మధ్యప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు పంపించకుండా తెలంగాణ యూరియాను కేటాయిస్తే రవాణా ఖర్చులు కూడా తగ్గుతాయని సమావేశం అభిప్రాయపడింది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి కొత్తగా కేంద్రం తెచ్చిన వీబీజీ రామ్ జీ పథకాన్ని కాకుండా పాత ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని సమావేశం తీర్మానించినట్టు మంత్రులు పేర్కొన్నారు. కొత్త చట్టం అమలుతో కూలీలపైనా, రాష్ట్ర ప్రభుత్వంపై పడే ప్రభావాన్ని సమగ్రంగా అధ్యయనం చేయడానికి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, తుమ్మల నాగేశ్వరరావు గారు, సీతక్క గారు, వివేక్ వెంకటస్వామి గారి ఆధ్వర్యంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశారు.

మెట్రో ఫేజ్ -2 విస్తరణకు అవసరమైన అనుమతులు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. ఐఆర్ఎఫ్‌సీ నుంచి ఒప్పందం ప్రకారం రావలసిన రుణాన్ని వెంటనే మంజూరు చేయించాలని సమావేశం కోరింది. హైదరాబాద్ ట్రాఫిక్, ప్రయాణికుల అవసరాల దృష్ట్యా మెట్రో ఫేజ్ - 2 విస్తరణ అత్యంత కీలకం. అందుకే మన రాష్ట్రం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలందరూ కూడా మెట్రో విస్తరణకు సహకరించాలని కోరుతున్నాం. ఈ నెల 21న జాతీయ స్థాయిలో జరిగే నీట్ పరీక్షకు రాష్ట్రంలో దాదాపు 208 పరీక్ష కేంద్రాల్లో 2 లక్షల 95 వేల మంది విద్యార్థులు హాజరవుతున్న నేపథ్యంలో పరీక్షకు హాజరయ్యే విద్యార్థులందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని సమావేశం నిర్ణయించినట్టు మంత్రులు తెలిపారు.

# పేదల పక్షాన నిలబడండి.. జగన్ 2.0లో మీకే అధిక ప్రాధాన్యం

మీ అందరికీ నేను చెప్పేది ఒక్కటే. రేపు వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ 2.0లో కార్యకర్తలను బాగా చూసుకుంటాను. గత పాలనలో మన కార్యకర్తలను అంత బాగా చూసి ఉండకపోవచ్చు. మనం రాగానే కోవిడ్ రావడంతో, రెండేళ్లు పరిపాలన మీదే ఎక్కువ దృష్టి పెట్టాల్సి వచ్చింది. కానీ, ఈసారి అలా ఉండదు. ప్రతి సంక్షేమ కార్యక్రమం కూడా మీ ఆధ్వర్యంలోనే, మీ చేతుల మీదుగానే అందిస్తాం. మీ అందరికీ నా విజ్ఞప్తి ఒక్కటే. మీరు పేదలకు అండగా, తోడుగా ఉండండి. అది మాత్రమే మిమ్మల్ని కోరుతున్నాను. మిగతా అన్ని విషయాల్లో మీకు తోడుగా నేనుంటాను' అని వైఎస్ జగన్ భరోసా ఇచ్చారు. పోలవరం ముంపు ప్రాంతాల్లో పరిహారం చెల్లింపుల్లో వివక్ష కొనసాగుతోందని సమావేశంలో కార్యకర్తలు ప్రస్తావించగా, దీనిపై పార్టీ తరఫున పోరాడుతామని వైఎస్ జగన్ స్పష్టం చేశారు. నిర్వాసితులు తమ పార్టీలో చేరితేనే పరిహారం ఇస్తామని చెబుతున్నారని జగన్ దృష్టికి తీసుకొచ్చారు. వీటన్నింటిపై పోరాటం కొనసాగిస్తామని, అయినా న్యాయం జరగకపోతే, మనం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేద్దామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో రంపచోడవరం నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంఛార్జ్ నాగులాపల్లి ధనలక్ష్మితో పాటు, పార్టీకి చెందిన స్థానిక మాజీ సర్పంచ్‌లు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ‘ ‘ఈ రోజు రాష్ట్రంలో ఉన్న పరిస్థితి నాకన్నా మీకే బాగా తెలుసు. చూస్తుండగానే రెండేళ్లు గడిచాయి. ఈ రెండేళ్ల పాలన ప్రతి ఇంట్లో చర్చనీయాంశంగా మారింది. ఇంతకు ముందు జగన్‌ను చూశాం.. ఆయన ఐదేళ్ల పాలన చూశామని, ఆ పాలనకు, ఇప్పుడు చంద్రబాబు రెండేళ్ల పాలనకు మధ్య తేడా ఏమిటనేది ప్రతి ఇంట్లో చర్చించుకుంటున్నారు. మన ఐదేళ్ల పాలనలో గతంలో ఎప్పుడూ చూడని, ఎప్పుడూ జరగని విధంగా పాలన అందించామని గర్వంగా చెబుతున్నా. ‘ మనం రాక ముందు వరకు మేనిఫెస్టో అంటే ఏ మాత్రం విలువ ఉండేది కాదు. ప్రజలకు ఎన్నెన్నో చేస్తామని ఎన్నికల్లో మాట చెప్పి, ఆ తర్వాత దాన్ని చెత్తబుట్టలో వేసేవారు. అదే మనం వచ్చాక, తొలిసారిగా మేనిఫెస్టోను ఒక భగవద్గీత, ఖురాన్, బైబిల్‌లా భావించి, 99 శాతం అమలు చేసిన పార్టీ ఒక్క మన వైఎస్సార్‌సీపీ మాత్రమే. బడ్జెట్ సమావేశాలకు ముందే పథకాలు, తేదీలు ప్రకటించి, క్రమం తప్పకుండా అమలు చేసింది కేవలం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మాత్రమే. గతంలో ఎప్పుడూ కనీవినీ ఎరుగని విధంగా పరిపాలనలో మార్పులు కూడా చేశాం. ‘ మనం రాకముందు స్కూళ్లు ఎలా ఉండేవి? మనం వచ్చిన తర్వాత ఎలా మారాయి?.. అనేది నాకన్నా మీరు బాగా చెప్పగలుగుతారు. మనం రాక ముందు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ అమలు ఎలా ఉండేది? మనం వచ్చాక ఆరోగ్యశ్రీని ఎంత బాగా అమలు చేశాం.. అనేది మీరే బాగా చెప్పగలరు. మనం రాక ముందు వ్యవసాయం ఎలా ఉండేది? రైతులు ఎన్ని ఇబ్బందులు పడ్డారు.. మనం వచ్చిన తర్వాత రైతన్న ఎలా బాగుపడ్డాడు.. వ్యవసాయంలో ఎలాంటి మార్పులు వచ్చాయన్నది మీరే బాగా చెప్పగలరు. మనం రాక ముందు గ్రామాల్లో ఏ పథకం అందక, పరిపాలన అందక, దేనికైనా ఎవరెవరికో డబ్బు ఇవ్వాల్సిన పరిస్థితి. అదే మన వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక, పాలన ఎలా మారింది? గ్రామ స్థాయిలో ప్రభుత్వ సేవలు ఎలా అందాయి? అన్నీ చేసి చూపించాం. ‘ సచివాలయాల వ్యవస్థ.. ప్రతి 50 ఇళ్లకు ఒక వలంటీర్. ఇంటి గడప వద్దే ప్రభుత్వ పథకాలు అందాయి. ఇన్ని గొప్ప మార్పులు తీసుకురాగలిగాం. విద్య, వ్యవసాయం, వైద్య రంగంలో పెను మార్పులు తీసుకొచ్చాం. దిశ యాప్‌తో మహిళలకు రక్షణ కల్పించాం. వారికి తోడుగా నిలబడ్డాం. ప్రతి గ్రామంలో ఒక మహిళా కానిస్టేబుల్‌ను సచివాలయంలో ఉంచాం. ‘వచ్చే రెండేళ్లు పార్టీకి ఎంతో కీలకమైన సమయం.. పార్టీలో ప్రతి ఒక్కరూ నిత్యం ప్రజలతో మమేకం కావాలి.. మీరు ప్రజల కోసం నిలబడండి.. వారి కోసం కష్టపడండి.. మీ అందరి బాధ్యత నాది. నేను స్వయంగా చూసుకుంటాను.. జగన్ 2.0లో పార్టీ కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యం ఉంటుంది.. అన్ని కార్యక్రమాలు వారి చేతుల మీదుగానే కొనసాగిస్తాం’ అని పునరుద్ఘాటించారు. నియోజకవర్గాల వారీగా పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమవుతోన్న వైఎస్ జగన్.. ఆ దిశలో భాగంగా గురువారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో రంపచోడవరం నియోజకవర్గంలో పార్టీకి చెందిన స్థానిక సంస్థల మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ముఖ్య కార్యకర్తలతో భేటీ అయ్యారు. కార్యకర్తలు, నాయకులను ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా పలకరిస్తూ ఆప్యాయంగా మాట్లాడారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు, జరుగుతున్న పరిణామాలను వివరిస్తూ.. పార్టీని మరింతగా బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.

## మేకెదాటు డ్యామ్ కు వ్యతిరేకంగా తమిళనాడు అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం

జరుపుతున్న ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఈ ఉదయం తమిళనాడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి విజయ్ ఒక కీలక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ తీర్మానానికి అధికార పక్షంతో పాటు కాంగ్రెస్, వీసీకే, ఇతర రాజకీయ పక్షాలు పూర్తి మద్దతు ప్రకటించడంతో అసెంబ్లీ దీనిని ఏకగ్రీవంగా ఆమోదించింది. అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టిన సందర్భంగా విజయ్ మాట్లాడుతూ... కర్ణాటక ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న మేకెదాటు ప్రాజెక్ట్ చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ కావేరి నదీ జలాల వివాదాల ట్రైబ్యునల్ ఇచ్చిన తుది అవార్డుతో పాటు, ఈ విషయమై గతంలో దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను పూర్తిగా ఉల్లంఘిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ డ్యామ్ నిర్మాణం గనుక చేపడితే దిగువన ఉన్న తమిళనాడులోని కావేరి డెల్టా పరివాహక ప్రాంత రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని, వారి జీవనాధారం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి, కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఎలాంటి పర్యావరణ, సాంకేతిక అనుమతులు మంజూరు చేయకూడదని తీర్మానం ద్వారా డిమాండ్ చేశారు. ఈ అసెంబ్లీ తీర్మానానికి ముందే, గత నెలలో విజయ్ ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. మేకెదాటు వద్ద డ్యామ్ నిర్మాణాన్ని తక్షణమే అడ్డుకోవాలని కోరుతూ ఆయనకు ఒక సమగ్ర వినతి పత్రాన్ని సమర్పించారు. కావేరి నదీ జలాల నిర్వాహక మండలిలో సభ్యులుగా ఉన్న ఇతర బేసిన్ రాష్ట్రాల (తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి) రాతపూర్వక అనుమతి, ఆమోదం లేకుండా కర్ణాటక ఏకపక్షంగా మేకెదాటు ప్రాజెక్టును చేపట్టడానికి వీల్లేదని విజయ్ ప్రధానికి వివరించారు. ఈ విషయమై కర్ణాటకకు ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దని కేంద్ర జలశక్తి శాఖకు, కేంద్ర నీటి వనరుల శాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని ఆయన ప్రధాని మోదీని అభ్యర్థించారు. తమిళనాడు సెంటిమెంట్‌తో ముడిపడి ఉన్న ఈ సున్నితమైన అంశంపై అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేయడంతో ఇప్పుడు బంతి కేంద్ర ప్రభుత్వం పరిధిలోకి వెళ్లింది.

## రాష్ట్రాన్ని పారిశ్రామిక, తయారీ
# హబ్‌గా మార్చడమే లక్ష్యం



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామిక, తయారీ రంగ కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, ఇందుకు పారిశ్రామికవేత్తలు సహకరించాలని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ఆయన కోల్‌కతాలో పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలతో సమావేశమై రాష్ట్రంలో ఉన్న అవకాశాలను వివరించారు. కోల్‌కతాలో వీసా స్టీల్ వైస్ చైర్మన్ విశాల్ అగర్వాల్, ఇమామీ గ్రూప్ డైరక్టర్ ఆదిత్య అగర్వాల్, శ్రీ సిమెంట్స్ వైస్ చైర్మన్ ప్రశాంత్ బంగూర్‌లతో లోకేశ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక సంస్కరణలు దేశాభివృద్ధికి దోహదపడుతున్నాయని ప్రశంసించారు. దీనికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా పారిశ్రామికాభివృద్ధి, ఉపాధి కల్పన కోసం వ్యూహాత్మక విధానాలను అమలు చేస్తున్నామని తెలిపారు. తూర్పు తీరంలో ఆంధ్రప్రదేశ్ కీలక ఆర్థిక భాగస్వామిగా ఎదుగుతోందని లోకేశ్ పేర్కొన్నారు. రాష్ట్రానికి ఉన్న విస్తారమైన తీరప్రాంతం, ప్రపంచ స్థాయి ఓడరేవులు, మెరుగైన లాజిస్టిక్స్, పరిశ్రమలకు అవసరమైన భూమి, నిరంతర విద్యుత్ లభ్యత వంటి అంశాలు పెట్టుబడులకు అత్యంత అనుకూలంగా ఉన్నాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఇన్వెస్టర్-ఫ్రెండ్లీ పాలసీలు పరిశ్రమల స్థాపనను సులభతరం చేస్తున్నాయని తెలిపారు. దేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక పెట్టుబడులలో ఒకటైన ‘ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్’ ప్లాంట్ పనులు అనకాపల్లి వద్ద ఇప్పటికే ప్రారంభమయ్యాయని, దీంతో రాష్ట్రం ఉక్కు పరిశ్రమకు ప్రధాన కేంద్రంగా మారుతోందని ఉదహరించారు. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలు జాతీయ ఆర్థిక ధోరణులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రభుత్వ-పరిశ్రమల సహకారం వంటి అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. పెట్టుబడులను ఆకర్షించడంలో, పారిశ్రామిక వృద్ధిని ప్రోత్సహించడంలో ఏపీ ప్రభుత్వం అనుసరిస్తున్న చురుకైన విధానాన్ని వారు అభినందించారు. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్న లోకేశ్ విజ్ఞప్తికి వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది.

# వచ్చే ఎన్నికల్లోనూ నిన్ను వెంటాడి మరీ ఓడిస్తాం”

మొదటి పేజి తరువాయి



అధినేత్రి కల్వకుంట్ల కవిత అత్యంత ఘాటు వ్యాఖ్యలు చేశారు. “కార్మికులకు, మాకు మధ్య రావాలని చూస్తే ఖబడ్దార్. గతంలో చేసిన తప్పులకే నిన్ను వెంటబడి ఓడించాం. మళ్లీ అదే పునరావృతమైతే వచ్చే ఎన్నికల్లోనూ నిన్ను వెంటాడి మరీ ఓడిస్తాం” అంటూ మంత్రి శ్రీధర్ బాబుకు ఆమె మాస్ వార్నింగ్ ఇచ్చారు. బాయిబాట కార్యక్రమంలో భాగంగా కల్వకుంట్ల కవిత అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టు అండర్‌గ్రౌండ్ మైన్‌లోకి దిగి కార్మికులతో ముఖాముఖి మాట్లాడారు. నల్లబొగ్గు బావుల్లో కార్మికులు పడుతున్న కష్టాలను, ప్రాణసంకట పరిస్థితులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒక కార్మికుడు తను అనుభవిస్తున్న ఇబ్బందులను వివరిస్తుండగా కవిత తీవ్ర చలనానికి లోనై మైన్ లోపలే కంటతడి పెట్టారు. కార్మికులకు తాము ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని, హక్కుల సాధన కోసం పోరాడుతామని భరోసానిచ్చారు. అనంతరం బొగ్గు గని వద్ద నిర్వహించిన భారీ గేట్ మీటింగ్‌లో కవిత మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంపై, సింగరేణి యాజమాన్యంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉత్తర తెలంగాణకు ఆర్థిక వెన్నెముకగా నిలిచిన సింగరేణి సంస్థకు ప్రస్తుత ప్రభుత్వమే పెద్ద విద్రోహిగా మారిందని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి దాదాపు రూ. 50 వేల కోట్ల బకాయిలు పెట్టడం వల్లే సంస్థ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిందని ఆరోపించారు. అధికారులకు ప్రొడక్షన్ టార్గెట్లు పెంచడంపై ఉన్న శ్రద్ధ... కార్మికులకు కనీస సౌకర్యాలు, ఆధునిక పనిముట్లు కల్పించడంపై లేదని మండిపడ్డారు. “అండర్‌గ్రౌండ్ మైనింగ్‌లో మెషినరీని అప్‌గ్రేడ్ చేయడం లేదు. మ్యాన్ చైర్ మీద 45 నిమిషాల పాటు ప్రయాణించడం వల్ల కార్మికులు తీవ్రమైన వెన్నునొప్పితో బాధపడుతున్నారు. సింగరేణిలో ఇప్పటికీ బ్రిటిష్ కాలం నాటి దోపిడీ వ్యవస్థ నడుస్తోంది. జేఎంఇటీ లో ఉన్న వారికి తొమ్మిదేళ్లు గడుస్తున్నా ప్రమోషన్లు ఇవ్వకుండా అధికారులు వేధిస్తున్నారు” అని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను సింగరేణి కార్మికులను కలవకుండా ఉండేందుకు గత నాలుగు రోజులుగా పోలీసులు ఆంక్షలు పెడుతూ అడ్డుకుంటున్నారని కవిత ఆరోపించారు. అసలు సింగరేణి పరిధిలోకి పోలీసులకు అనుమతే లేదని, గేట్ మీటింగ్‌కు వస్తే కార్మికుల జీతాలు కట్ చేస్తామని యాజమాన్యం బెదిరించడం దుర్మార్గమన్నారు. ఒక్క కార్మికుడి జీతం కట్ చేసినా తాను ఇక్కడే గని ముందే ధర్నాకు కూర్చుంటానని హెచ్చరించారు. రాబోయే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో హెచ్ఎంఎస్ (సమీా) ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

# సంస్కరణల అమలులో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ముందంజలో ఉంది

మొదటి పేజి తరువాయి

ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్ అనే మూడు ప్రధాన సూత్రాలను ప్రత్యేకతలుగా చేసుకుని ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగుతోందని, ఈ అభివృద్ధి ప్రయాణంలో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కోల్‌కతాలోని ఐటీసీ సోనార్ హోటల్‌లో ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసీసీ) నిర్వహించిన ప్లీనరీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ‘ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలు’ అనే అంశంపై జరిగిన ఈ సదస్సులో లోకేశ్ తన ప్రసంగంతో పెట్టుబడిదారులను ఆకట్టుకున్నారు.

బెంగాల్ స్ఫూర్తి.. రాష్ట్రాల మధ్య పోటీ అవసరం

ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, “ఈ రోజు బెంగాల్ ఏది ఆలోచిస్తుందో, రేపు భారత్ అదే ఆలోచిస్తుందని చిన్నప్పటి నుంచి వింటూ పెరిగాను. భారతదేశ మేధో, సాంస్కృతిక, ఆర్థిక ప్రయాణానికి కోల్‌కతాయే రాజధానిగా నేను భావిస్తాను. బలమైన బెంగాల్ అంటే బలమైన భారతదేశం అని నేను గట్టిగా నమ్ముతున్నాను” అని అన్నారు. అంతకుముందు రోజు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రితో సమావేశమైన విషయాన్ని గుర్తుచేసుకుంటూ, అభివృద్ధి పట్ల ఆమె అంకితభావం తనకు స్ఫూర్తినిచ్చిందన్నారు. రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉంటేనే దేశం పురోగమిస్తుందని, అదే సమయంలో రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుని తమ బలాలను పెంచుకోవాలని అభిప్రాయపడ్డారు. భూమి అనేది భారతీయులకు భావోద్వేగంతో కూడిన అంశమైనప్పటికీ, అమరావతిలో ల్యాండ్ పూలింగ్ ద్వారా రైతులను ఎలా ఒప్పించగలిగామో పశ్చిమబెంగాల్ సీఎంకు వివరించినట్లు తెలిపారు.

ఏపీ పెట్టుబడుల గమ్యస్థానం.. మూడు ‘ఎస్’ ల మంత్రం

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం స్థిరత్వంతో ముందుకు సాగుతోందని, ఆయన అమలు చేస్తున్న సంస్కరణలను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందు వరుసలో ఉందని లోకేశ్ స్పష్టం చేశారు. దేశానికి వస్తున్న మొత్తం పెట్టుబడులలో 25 శాతం ఏపీకే వస్తున్నాయని గుర్తుచేశారు. పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ విజయానికి మూడు ‘ఎస్’లే (ఎస్) కారణమని వివరించారు. మొదటిది ‘స్పీడ్’ (వేగం) అని, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దశను దాటి ‘స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’ అమలు చేస్తున్నామని తెలిపారు. 13 నెలల్లోనే గూగుల్ వంటి అతిపెద్ద విదేశీ పెట్టుబడిని సాధించడం, ఒకే జూమ్ కాల్‌తో ఆర్సెలార్ మిట్టల్ ప్రాజెక్టును ఖరారు చేయడం, పుట్టపర్తిలో 37 రోజుల్లో 600 ఎకరాలు సేకరించి శంకుస్థాపన చేయడం తమ వేగానికి నిదర్శనమన్నారు. రెండోది ‘స్టెబిలిటీ’ (స్థిరత్వం) అని, విధానాల్లో స్థిరత్వాన్ని కొనసాగిస్తూ పారిశ్రామికవేత్తలకు భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. మూడోది ‘సర్వీస్’ (సేవ) అని, ప్రభుత్వాలను నియంత్రణ సంస్థలుగా కాకుండా సేవలందించే భాగస్వాములుగా తాము భావిస్తామన్నారు. “కస్టమర్ ఈజ్ గాడ్ అనే మార్వాడీల స్ఫూర్తితో మీకు సేవ చేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. మీరు మా కస్టమర్లు” అని పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి అన్నారు.

మాకు ఎలాంటి ఇగోలు లేవు

2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నామని లోకేశ్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న ట్రాక్ రికార్డు, ఆయన దార్శనికతతో ఇది సాధ్యమవుతుందన్నారు. జులైలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించనున్నామని, మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్ నిర్మిస్తామని ప్రకటించారు. ఏపీలో యువశక్తితో కూడిన కొత్త కేబినెట్ ఉందని, తామంతా ఎలాంటి ఇగోలు లేకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం కసితో పనిచేస్తున్నామని అన్నారు. “నేను మీకు కేవలం ఒక వాట్సాప్ దూరంలోనే ఉన్నాను. మీ ప్రాజెక్టును మా ప్రాజెక్టుగా భావించి పూర్తిచేస్తాం. మనమంతా కలిసి పనిచేసి, బలమైన రాష్ట్రాల ద్వారా బలమైన భారతదేశాన్ని నిర్మిద్దాం” అని లోకేశ్ తన ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ఐసీసీ ప్రెసిడెంట్ బ్రిజ్ భూషణ్ అగర్వాల్, ఉపాధ్యక్షుడు కేశవ్ భజంక, ఇతర ప్రముఖ పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# పాకిస్థాన్‌లో బాలల బతుకు ఛిద్రం.. ప్రమాదకర పనుల్లో 66 లక్షల మంది చిన్నారులు

ఢిల్లీ: పాకిస్థాన్‌లో బాల కార్మిక వ్యవస్థ అత్యంత ప్రమాదకర స్థాయిలో ఉన్నట్లు తాజా నివేదిక ఒకటి వెల్లడించింది. దేశవ్యాప్తంగా ఏకంగా 86 లక్షల మంది చిన్నారులు బాల కార్మికులుగా మగ్గుతుండగా, వారిలో 66 లక్షల మంది ఆరోగ్యం, భద్రత, భవిష్యత్తుకు ముప్పు కలిగించే ప్రమాదకర పనుల్లో ఉన్నారని తేలింది. పాకిస్థాన్ జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌సీహెచ్ఆర్), ఐక్యరాజ్యసమితి చిన్నారుల నిధి (యునిసెఫ్) సంయుక్తంగా ఈ సర్వేను నిర్వహించి నివేదికను విడుదల చేశాయి. ‘పాకిస్థాన్: చైల్డ్ లేబర్ సర్వేస్, ఎవిడెన్స్ ఫర్ యాక్షన్’ పేరుతో విడుదలైన ఈ నివేదిక, దాదాపు 30 ఏళ్లలో ఆ దేశంలో బాల కార్మిక వ్యవస్థపై వెలువడిన తొలి సమగ్రమైన, జాతీయస్థాయి నివేదిక కావడం గమనార్హం. స్థానిక మీడియా సంస్థ ‘డాన్’ కథనం ప్రకారం.. దేశంలోని అన్ని ప్రాంతాల్లోనూ ప్రమాదకర బాల కార్మిక వ్యవస్థ విస్తరించి ఉందని ఎన్‌సీహెచ్ఆర్ చైర్‌పర్సన్ రబియా జవేరి ఆఘా తెలిపారు. నివేదిక ప్రకారం పంజాబ్ ప్రావిన్స్‌లో అత్యధికంగా 60 లక్షల మందికి పైగా చిన్నారులు బాల కార్మికులుగా ఉండగా.. సింధ్‌లో 16 లక్షలు, ఖైబర్ పఖ్తుంఖ్వాలో 7.45 లక్షలు, బలూచిస్థాన్‌లో 2 లక్షలకు పైగా చిన్నారులు వెట్టిచాకిరిలో మగ్గుతున్నారు. చిన్నారులు బాల కార్మికులుగా మారడానికి పేదరికమే ప్రధాన కారణమని ఈ సర్వే స్పష్టం చేసింది. ముఖ్యంగా నిరుపేద కుటుంబాలు, తల్లిదండ్రులు నిరక్షరాస్యులుగా ఉన్నచోట ఈ సమస్య తీవ్రంగా ఉందని పేర్కొంది. బాలికలతో పోలిస్తే బాలురే ఎక్కువ సంఖ్యలో, ముఖ్యంగా ప్రమాదకరమైన పనుల్లోకి వెళుతున్నారని తేలింది. ఈ వ్యవస్థ చిన్నారుల శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పనిలో ఉన్న పిల్లలు బడికి దూరమవడమే కాకుండా, ఎక్కువ గంటలు పనిచేయడం, తరచూ గాయాల బారిన పడటం, అనారోగ్యంతో బాధపడటం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. వివిధ ప్రావిన్సుల్లో పనిచేస్తున్న చిన్నారుల్లో 32 శాతం నుంచి 58 శాతం వరకు పని సంబంధిత గాయాలు లేదా అనారోగ్యాలతో బాధపడుతున్నట్లు తేలింది. అంతేగాక పనిలో ఉన్న పెద్ద పిల్లల్లో మూడింట ఒక వంతు మంది డిప్రెషన్ లక్షణాలతో బాధపడుతున్నారని నివేదిక హెచ్చరించింది. మరోవైపు బాల కార్మిక నిర్మూలన చట్టాలు ఉన్నప్పటికీ, వాటి అమలు తీరు సంతృప్తికరంగా లేదని సామాజిక కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత వారం ‘సొసైటీ ఫర్ ది ప్రొటెక్షన్ ఆఫ్ ది రైట్స్ ఆఫ్ ది చైల్డ్’ (ఎస్‌పీఏఆర్‌సీ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆసియా ఆరిఫ్ మాట్లాడుతూ.. ఒక్క ఇస్లామాబాద్‌లోనే ప్రతి నాలుగో ఇంట్లో ఒక బాల కార్మికుడు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరఫరా చైన్‌లు, హోటళ్లు, ఆటోమొబైల్ వర్క్‌షాప్‌లు, ఇటుక బట్టీల వంటి పరిశ్రమల్లో ఈ సమస్య తీవ్రంగా ఉందని ఆమె గుర్తుచేశారు. చట్టాలను కఠినంగా అమలు చేయడం, సామాజిక భద్రత కల్పించడం, నాణ్యమైన విద్యను అందించడం ద్వారానే ఈ సమస్యను పరిష్కరించగలమని సూచించారు. పాకిస్థాన్‌లో ప్రస్తుతం 2.62 కోట్ల మంది చిన్నారులు బడికి దూరంగా ఉన్నారని ఆ దేశ విద్యా మంత్రిత్వ శాఖ ఇటీవల వెల్లడించిన నేపథ్యంలో బాల కార్మిక సమస్య ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

# భారత్, ఫ్రాన్స్‌ను ఫుట్‌బాల్ కలుపుతోంది

ఢిల్లీ: భారత్, ఫ్రాన్స్ దేశాల మధ్య ఫుట్‌బాల్ క్రీడ ఒక కీలకమైన సాంస్కృతిక వారధిగా నిలుస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు. పారిస్‌లో నిర్వహించిన ‘బొంజౌర్ మోదీ’ కార్యక్రమంలో భాగంగా ప్రవాస భారతీయులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఇరు దేశాల ప్రజలను ఈ క్రీడ ఎంతగానో అనుసంధానిస్తోందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. “భారత్, ఫ్రాన్స్‌లను కలిపే మరో ప్రధానాంశం ఫుట్‌బాల్. ప్రస్తుతం ఫుట్‌బాల్ ఫీవర్ తారాస్థాయికి చేరింది” అని మోదీ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం జరుగుతున్న 2026 ఫిఫా ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న ఫ్రాన్స్ జాతీయ జట్టుకు ఆయన ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. జీ7 సదస్సులో పాల్గొనడంతో పాటు ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే లక్ష్యంతో మోదీ ఫ్రాన్స్‌లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో సాంకేతికత, నూతన ఆవిష్కరణలపై ఆయన ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌తో సమావేశమైన ప్రధాని, పలు కీలక అంశాలపై చర్చలు జరిపారు. అలాగే, ‘వివాటెక్ 2026’ వంటి ప్రతిష్ఠాత్మక సాంకేతిక సదస్సులోనూ ఆయన పాల్గొన్నారు. రక్షణ, సాంకేతికత, సంస్కృతి వంటి కీలక రంగాల్లో భారత్, ఫ్రాన్స్ దేశాల మధ్య ఇప్పటికే బలమైన వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది. ఈ నేపథ్యంలో, క్రీడల ద్వారా కూడా ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలను మరింత సుదృఢం చేయాలనే ఉద్దేశంతో ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది.

# మనకు ఎప్పటికీ ఆయనే స్ఫూర్తి రాహుల్ బర్త్‌డే సందర్భంగా రేవంత్ విషెస్

హైదరాబాద్: కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినం. ఏఐసీసీ పిలుపు మేరకు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున బర్త్‌డే వేడుకలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రాహుల్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీకి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. “మనకు ఎప్పటికీ స్ఫూర్తిదాయక నాయకుడైన రాహుల్ గాంధీ గారికి నా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. భారతదేశంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడటం, సామాజిక న్యాయం అందించడం, ప్రజా సంక్షేమం పట్ల ఆయన చూపిస్తున్న అచంచలమైన నిబద్ధత కోట్లాది మందికి నిరంతరం కొండంత స్ఫూర్తినిస్తోంది. ఆయన దేశానికి, దేశ ప్రజలకు ఇలాగే తన నిరంతర సేవలను కొనసాగించాలి. రాహుల్ గాంధీ గారు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో, సంతోషంతో, మరింత శక్తితో వర్ధిల్లాలని నేను మనస్ఫూర్తిగా దేవుడిని కోరుకుంటున్నాను” అంటూ సీఎం రేవంత్ రెడ్డి తన ట్వీట్ లో పేర్కొన్నారు. రాహుల్ గాంధీ బర్త్‌డే సందర్భంగా తెలంగాణవ్యాప్తంగా ఉన్న గాంధీ భవన్ సహా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో కాంగ్రెస్ నాయకులు కేకులు కట్ చేసి స్వీట్లు పంచుతున్నారు. పలు ప్రాంతాల్లో పేదలకు అన్నదానాలు, ఆసుపత్రుల్లో పండ్ల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

# అమెరికానే ఒప్పందం కోసం ఆత్రుత చూపింది

ఢిల్లీ: అమెరికా-ఇరాన్ మధ్య ఇటీవల కుదిరిన అవగాహన ఒప్పందంపై ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఒప్పందం కోసం అమెరికానే ఎక్కువగా ప్రయత్నించిందని, అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర ఒత్తిళ్లు, వివిధ రకాల దౌత్య ప్రయత్నాలు ఉపయోగించి ఒప్పందాన్ని సాధించారని పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా చేసిన ప్రకటనలో ఖమేనీ “అమెరికా అధ్యక్షుడు నిరాశతో అన్ని రకాల ప్రభావాలను ఉపయోగించి ఈ ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు ప్రయత్నించారు. ఇరాన్ అధికారులు నిజాయతీగా చర్చలు జరిపారు. అయితే ఈ ఒప్పందంపై నాకు సూత్రప్రాయంగా భిన్న అభిప్రాయం ఉంది” అని తెలిపారు. అయినప్పటికీ ఇరాన్ ప్రజల హక్కులు, దేశ ప్రయోజనాలు, ‘రెసిస్టెన్స్ ఫ్రంట్’ ప్రయోజనాలు కాపాడతామన్న హామీతో ఒప్పందానికి అనుమతి ఇచ్చినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో ఒప్పందానికి మించి అమెరికా అదనపు డిమాండ్లు చేయాలని ప్రయత్నిస్తే వాటిని ఇరాన్ అంగీకరించబోదని ఖమేనీ స్పష్టం చేశారు. దేశ ప్రజలు ఓర్పుతో ఉండాలని, ఒప్పందంలో పేర్కొన్న షరతులు అమలవుతాయో లేదో గమనించాలని ఆయన సూచించారు. ఈ ఒప్పందంపై సంతకాలు ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ ఆతిథ్యంలో వెసాయ్ ప్యాలెస్‌లో జరిగిన ప్రత్యేక విందు సందర్భంగా జరిగాయి. జీ7 సదస్సు ముగిసిన అనంతరం ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. మేక్రాన్ ఈ ఒప్పందాన్ని స్వాగతిస్తూ ఇది పశ్చిమాసియాలో శాశ్వత శాంతికి మార్గం సుగమం చేస్తుందని, అలాగే ప్రపంచ ఇంధన సరఫరాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని తిరిగి పూర్తిస్థాయిలో తెరవడానికి సాయపడుతుందని పేర్కొన్నారు.

# ట్రంప్ మాట బేఖాతరు.. లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు

ఢిల్లీ: ఇరాన్-అమెరికా మధ్య తాజాగా కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన గంటల్లోనే మళ్లీ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. లెబనాన్ దక్షిణ ప్రాంతాలపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో కనీసం 16 మంది మరణించినట్లు అక్కడి ప్రభుత్వ వార్తా సంస్థ వెల్లడించింది. దీంతో పశ్చిమాసియాలో పరిస్థితి మళ్లీ ఆందోళనకరంగా మారింది. దక్షిణ లెబనాన్‌లోని పలు ప్రాంతాలపై గురువారం రాత్రి నుంచి దాడులు కొనసాగుతున్నట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. మరోవైపు హెజ్బొల్లా కూడా ఆ ప్రాంతంలో తీవ్ర ఘర్షణ జరుగుతోందని తెలిపింది. ఈ పరిణామం ఇరాన్-అమెరికా మధ్య కుదిరిన తాజా ఒప్పందానికి సవాల్‌గా మారింది. ఆ ఒప్పందం ప్రకారం లెబనాన్‌తో సహా అన్ని ప్రాంతాల్లో సైనిక చర్యలు వెంటనే నిలిపివేయాలి. అలాగే లెబనాన్ సార్వభౌమాధికారాన్ని గౌరవించాల్సి ఉంటుంది. అయితే ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మాత్రం వెనక్కి తగ్గేది లేదనే సంకేతాలు ఇచ్చారు. హెజ్బొల్లా నుంచి ముప్పు పూర్తిగా తొలగే వరకు లెబనాన్‌లో సైనిక చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. మరోవైపు ఇరాన్-అమెరికా ప్రతినిధుల మధ్య స్విట్జర్లాండ్‌లో జరగాల్సిన తదుపరి చర్చలు కూడా వాయిదా పడ్డాయి. శాశ్వత శాంతి ఒప్పందంపై చర్చించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ. వాన్స్.. స్విట్జర్లాండ్ పర్యటనను వాయిదా వేసుకున్నారు. అధికారికంగా సాంకేతిక కారణాలే కారణమని వైట్‌హౌస్ తెలిపింది. కానీ, లెబనాన్‌లో ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతుండటంతో ఇరాన్ తన ప్రతినిధి బృందాన్ని పంపడంలో జాప్యం చేస్తోందన్న వార్తలు వెలువడ్డాయి. ఇటీవలే అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ అవగాహనా ఒప్పందంపై సంతకాలు చేశారు. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గుతాయన్న ఆశలు వ్యక్తమయ్యాయి. కానీ లెబనాన్‌లో తాజా దాడులతో ఆ ఆశలపై నీళ్లు చల్లినట్లైంది. ఒప్పందం తర్వాత మాట్లాడిన వాన్స్.. ఇజ్రాయెల్‌కు పరోక్ష హెచ్చరిక కూడా చేశారు. ప్రస్తుతం ప్రపంచంలో ఇజ్రాయెల్ పట్ల అత్యంత సానుకూలంగా వ్యవహరిస్తున్న నాయకుడు ట్రంప్ మాత్రమేనని వ్యాఖ్యానించారు.

# గాంధీ సరోవర్‌కు గ్రీన్ సిగ్నల్.. రేవంత్ ధన్యవాదాలు

హైదరాబాద్: గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినందుకు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు, సీఎం రేవంత్ రెడ్డి (శుక్రవారం) కృతజ్ఞతలు తెలిపారు. రక్షణ మంత్రిత్వ శాఖ సహకారానికి తెలంగాణ ప్రభుత్వం తరుపున ధన్యవాదాలని పేర్కొన్నారు. మూసీ పునరుజ్జీవనలో గాంధీ సరోవర్ ప్రాజెక్టు కీలక మైలురాయిగా భావిస్తున్నామని... మూసీ పరివాహక ప్రాంతాన్ని సాంస్కృతిక ప్రజా వారసత్వ ఆస్తిగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తేల్చిచెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా హైదరాబాద్‌లోని బాపూఘాట్ (ఈసీ, మూసీ నదుల సంగమ ప్రాంతం) వద్ద ‘గాంధీ సరోవర్’ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా బాపూఘాట్ వద్ద సుమారు 150 మీటర్ల ఎత్తులో మహాత్మా గాంధీ భారీ విగ్రహం, మ్యూజియం, లండన్ ఐ తరహా రాట్నం, సైక్లింగ్ ట్రాక్‌లు, బోటింగ్ సదుపాయంతో పాటు పలు పర్యాటక ఆకర్షణలు అభివృద్ధి చేస్తున్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన డిజైనింగ్, డీపీఆర్ ఇదివరకే సిద్ధమయ్యాయి. తాజాగా పనుల నిర్వహణకు రక్షణ శాఖఅనుమతులు మంజూరు చేసింది. గోల్కొండ ఆర్టిలరీ సెంటర్ పరిధిలోని 83.818 ఎకరాల రక్షణ శాఖ భూమిలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ భూమికి ఈ కీలకమైన క్లియరెన్స్ లభించడంతో బాపూఘాట్ వద్ద ప్రాజెక్టు నిర్మాణ పనులు మరింత వేగవంతం కానున్నాయి.

## ఈ రెండున్నరేళ్ల కాలంలోనే 66,038 రైతు కుటుంబాలకు 3301.90 కోట్ల రైతుబీమా చెల్లింపు



లోకల్ గైడ్' ఖమ్మం- ఎల్ఐసీకి చెల్లించాల్సిన మొత్తం ప్రీమియం - ను చెల్లించాం: మంత్రి- పథకాలను నిలిపివేసిన చరిత్ర గత ప్రభుత్వానిది.. పునరుద్ధరిస్తున్న ఘనత మాదిరైతు మరణించిన సందర్భంలో వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే రైతు బీమా పథకాన్ని ప్రభుత్వం అత్యంత బాధ్యతతో అమలు చేస్తోందన్నారు. ఎల్ఐసీకి చెల్లించాల్సిన మొత్తం వార్షిక ప్రీమియాన్ని ప్రభుత్వం ఇప్పటికే చెల్లించిందన్నారు. రైతు బీమా పథకాన్ని నిలిపివేసినట్లు ప్రచారం పూర్తిగా అసత్యమని మంత్రి తుమ్మల అన్నారు. రైతు సంక్షేమం విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతులకు ఉపయోగపడే ఏ ఒక్క పథకాన్ని నిలిపివేసిన దాఖలాలు లేవని, పథకాలను నిలిపివేసి రైతులను ఇబ్బందులకు గురిచేసిన చరిత్ర గత ప్రభుత్వానిదే అని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం రైతులకు ఉపయోగపడే వ్యవసాయ యాంత్రీకరణ, సాయిల్ హెల్త్ టెస్ట్, సబ్సిడీపై విత్తనాలు వంటి పథకాలను నిలిపివేయడమే కాకుండా స్టేట్ వాటాను విడుదల చేయకుండా కేంద్ర ప్రాయోజిత పథకాలను సైతం రైతులకు దూరం చేసిందని విమర్శించారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఎలాంటి బేషజాలకు పోకుండా అమలు చేయడమే కాకుండా.. గత ప్రభుత్వం ఆపేసిన పథకాలను పునరుద్ధరిస్తూ రైతులకు అండగా నిలుస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదే అని పేర్కొన్నారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 66,038 మంది రైతుల కుటుంబాలు రైతు బీమా పథకం ద్వారా లబ్ధి పొందాయని మంత్రి తెలిపారు. ఆయా కుటుంబాల నామినీల ఖాతాల్లో మొత్తం రూ. 3301.90 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు. 2023 డిసెంబర్ నుంచి ఆ ఏడాది ముగిసే వరకు 20,090 కుటుంబాలకు రూ.1,004.50 కోట్లు, 2024 సంవత్సరంలో 25,861 కుటుంబాలకు రూ.1,293.05 కోట్లు బీమా సాయంగా అందించినట్లు వివరించారు.2025-26 సంవత్సరానికి రాష్ట్రంలో 42.16 లక్షల మంది రైతులు రైతు బీమా పథకంలో నమోదు చేసుకున్నారని, వీరందరికీ వర్తించేలా ఎల్ఐసీకి చెల్లించాల్సిన మొత్తం వార్షిక ప్రీమియం రూ.1,359.56 కోట్లను ప్రభుత్వం పూర్తిగా చెల్లించిందన్నారు. దీంతో 20,087 కుటుంబాలకు రూ.1004.35 కోట్లు బీమా సహాయంగా అంది, మరణించిన రైతు కుంటుబాలకు ఆర్థిక చేయూత అందించడం జరిగిందని అన్నారు. రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నాలు మానుకోవాలని మంత్రి హితవు పలికారు. రైతు మరణంతో దుఃఖంలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి వారిని ఆర్థికంగా నిలదొక్క కొనే విధంగా రైతు బీమా పథకాన్ని ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

## కూసుమంచి లో ఘనంగా కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలు



లోకల్ గైడ్' కూసుమంచి కూసుమంచి:ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ రాహుల్ గాంధీ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, ఆయన దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం కలిగి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు...ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి, జిల్లా నాయకుడు జొన్నలగడ్డ రవికుమార్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మట్టే గురవయ్య,లోక్యతండ సర్పంచ్ వడిత్య వెంకటేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, చాట్ల పరశురాం, రాంకుమార్, వీరారెడ్డి, మల్లేష్ రావు, యువజన నాయకుల ్రాదీ శ్రీనివాస్, మహమ్మద్ రఫీ, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది...

## 'దేశ భవితకు దిక్సూచి రాహుల్ గాంధీ'

### - భావి భారత ప్రధానిగా చూడడమే ప్రజల ఆకాంక్ష

### - మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ భవితకు దిక్సూచి అని, ఆయనను భావి భారత ప్రధానిగా చూడడమే యావత్ దేశ ప్రజల ఆకాంక్ష అని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ 56వ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. తుంబూరు దయాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ సమగ్రత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ త్వరలోనే ప్రధాని పీఠాన్ని అధిరోహించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాపక్షపాతి అయిన ఆయన నాయకత్వంలో దేశం మరింత ప్రగతి పథంలో పయనిస్తుందని ఆకాంక్షించారు. ?ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, ఏదులాపురం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు తోట వీరభద్రం, పార్టీ ముఖ్య నాయకులు మద్ది వీరారెడ్డి, వెంకట్‌కృష్ణ, ఉమ్మినేని కృష్ణ, షేక్ ఇమామ్, రంజిత్ నాయక్, రవి, పీఎస్ఆర్ సోషల్ మీడియా వారియర్స్ ఆరెంపుల బద్రిసాయి, బొడ్డు హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



సత్తుపల్లి, జూన్ 19:లోకల్ గైడ్ :లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలను సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు పాల్గొని కేక్ కట్ చేసి శ్రీ రాహుల్ గాంధీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, దేశ ప్రజల హక్కుల కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం శ్రీ రాహుల్ గాంధీ గారు నిరంతరం పోరాడుతున్న నాయకుడని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన చేస్తున్న కృషి అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు.

## కర్నాటక లో అక్రమంగా నిర్మిస్తున్న కురిడి లిఫ్ట్ వలన తెలంగాణ లో ఉన్న ఎడరే

### గత 400 రోజుల నుండి నిర్మాణం చేస్తున్న నాకు తెలియదు అని చీఫ్ ఇంజనీర్ రహీముద్దీన్ అనడం సిగ్గు చేటుబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్. రామచంద్రారెడ్డి



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 19 (లోకల్ గైడ్) ఎగువన 100 మీటర్ల దూరం లో కర్నాటక ప్రభుత్వం కురిడి లిఫ్ట్ ను గత 400 రోజులనుండి 2 ఎవీజ లు అక్రమం గా తరలిచేవిధంగా ఎలాంటి అనుమతి లేకుండా ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు. తీర మన ఛీఫ్ ఇంజనీర్ రహీముద్దీన్ అడిగితే నాకు తెలియదు సమాచారం లేదు అని చెప్పడం సిగ్గు చేటు =ఖా పైన మరియూ క్రింద ఏమి జరుగుతుందో తెలుసుకోవాల్సిన బాధ్యత లేదా అదేవిధంగా ప్రక్కన ఉన్న కర్ణాటక ప్రభుత్వం ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా కురిడి లిఫ్ట్ పూర్తి చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం లో ఉన్న కాంగ్రెస్ నాయకులు మరియు ముఖ్యంగా నాగర్కర్నూల్ ఎంపీ మల్లు రవిగారి అనుమతి ఉన్న తుమ్మిళ్ల లిఫ్ట్ సంబంధించిన మల్లమ్మ కుంట వద్దు అని సంబంధిత అధికారులకు లెటర్ ఇవ్వడం శోచనీయం ఇప్పటికే కర్ణాటక లో ఉన్న =ఖా రైతులకు 5000 వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలి కానీ 20000 ఎకరాలకు అక్రమంగా సాగు చేస్తున్నరు మరియు ఈ కిరిడి లిఫ్ట్ ద్వారా అదనంగా మరో 2 ఎవీజ లు వారికి అక్రమంగా తీసుకునేందుకు ప్రయత్నం మన తెలంగాణ =ఖా రైతులకు 87500 ఎకరాలకు నీళ్ల పారాలి కానీ 20000 ఎకరాలు కూడా పారడం లేదని ఆరోపించారు వెంటనే కురుడి లిఫ్ట్ రద్దు చేయాలని మరియు మల్లమ్మ కుంట రిజర్వాయర్ పూర్తి చేయాలని లేని పక్షంలో రైతుల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బీజేపీ అయిజ పట్టణ ఒ మండల అధ్యక్షులు తెలుగు నరసింహ, గోపాలకృష్ణ, లక్ష్మణ్ గౌడ్,భీమన్న, నేత్ర తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం -- ప్రజాస్వామ్యానికి ఆయుధమా? లేక కొందరి చేతుల్లో వ్యాపార సాధనమా?



లోకల్ గైడ్':ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు భారత ప్రభుత్వం 2005లో తీసుకువచ్చిన సమాచార హక్కు చట్టం (రైట్ టూ ఇన్ఫర్మేషన్ యాక్ట్ దేశ చరిత్రలో ఒక మైలురాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, నిర్లక్ష్యం, అధికార దుర్వినియోగాన్ని వెలుగులోకి తీసుకురావడానికి ఈ చట్టం సామాన్య పౌరుడికి రాజ్యాంగబద్ధమైన అస్త్రంగా మారింది.ఒకప్పుడు ప్రభుత్వ కార్యాలయాల గడప తొక్కినా సమాచారం దొరకని పరిస్థితి ఉండేది. కానీ ఆర్టీఐ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత అటెండర్ నుండి కలెక్టర్ వరకు, గ్రామ పంచాయతీ నుండి సచివాలయం వరకు ప్రజా సమాచారాన్ని అడిగే హక్కు ప్రతి పౌరుడికి లభించింది. ఫలితంగా వేలాది అవినీతి వ్యవహారాలు వెలుగులోకి వచ్చాయి. ప్రజాధనం దుర్వినియోగం, నకిలీ బిల్లులు, అక్రమ నియామకాలు, భూ కబ్జాలు, సంక్షేమ పథకాలలో జరిగిన అవకతవకలు ప్రజలకు తెలిసే అవకాశం ఏర్పడింది.అయితే, కాలక్రమేణా ఈ చట్టం అసలు లక్ష్యాన్ని దెబ్బతీసే విధంగా కొన్ని పరిణామాలు చోటు చేసుకుంటున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల ప్రయోజనాల కోసం ఉద్దేశించిన ఈ చట్టం కొందరి చేతుల్లో వ్యక్తిగత ప్రయోజనాలు, రాజకీయ కక్షసాధింపులు, ఒత్తిళ్ల సాధనంగా మారుతోందనే ఆరోపణలు పెరుగుతున్నాయి.కొన్ని సంఘాలు, కొందరు ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే వ్యక్తులు, విద్యార్థి సంఘాల నాయకులుగా చలామణి అవుతున్న కొందరు వ్యక్తులు ఆర్టీఐ చట్టాన్ని ప్రజా ప్రయోజనాల కోసం కాకుండా వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రభుత్వ శాఖల్లో జరుగుతున్న లోపాలు, అక్రమాలపై సమాచారం సేకరించడం వరకు సరైనదే అయినప్పటికీ, ఆ సమాచారాన్ని పొందిన తర్వాత తప్పు చేసిన అధికారులతో రాజీ పడటం, పరస్పర ప్రయోజనాల కోసం కుమ్మక్కవడం వంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని పౌర సమాజ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సమాచారం సేకరించిన తర్వాత దానిని ప్రజల ముందుకు తీసుకురాకుండా, సంబంధిత అధికారులతో చీకటి ఒప్పందాలు కుదుర్చుకుని మౌనంగా ఉండిపోవడం వల్ల అవినీతి నిర్మూలన లక్ష్యం దెబ్బతింటోంది. చట్టాన్ని ఉపయోగించి అవినీతిని బయటపెట్టాల్సిన వారు, అదే అవినీతిలో భాగస్వాములవుతున్న పరిస్థితులు సమాజంలో ప్రమాదకర సంకేతాలుగా కనిపిస్తున్నాయి.రాజకీయ రంగంలో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోందని విశ్లేషకులు చెబుతున్నారు. అధికార పార్టీ చేసిన అక్రమాలపై ప్రతిపక్షాలు, ప్రతిపక్షాలు చేసిన అవినీతిపై అధికార పార్టీలు ఆర్టీఐ సమాచారాన్ని ఆయుధంగా ఉపయోగిస్తున్నప్పటికీ, చివరకు ప్రజా ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే ప్రధానంగా మారుతున్నాయని విమర్శలు ఉన్నాయి. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ప్రజల ముందు పోరాటం చేస్తున్నట్లు కనిపించినా, తెరవెనుక చీకటి ఒప్పందాలు కుదుర్చుకుని వ్యవహారాలను మసకబార్చే ఘటనలు కూడా వెలుగులోకి వస్తున్నాయి.ఇలాంటి పరిస్థితులను చూస్తే "అందరూ శాకాహారులే... రొయ్యల ముల్లు యాడబాయే ?" అనే సామెత గుర్తుకు వస్తుంది. అవినీతి వ్యతిరేక పోరాటం పేరిట ప్రారంభమైన అనేక అంశాలు చివరకు వ్యక్తిగత ప్రయోజనాల వద్దే ముగిసిపోతున్నాయనే భావన ప్రజల్లో పెరుగుతోంది.అయితే దీనర్థం ఆర్టీఐ చట్టం విఫలమైందని కాదు. దేశంలో ఇప్పటికీ వేలాది మంది నిజాయితీ గల పౌరులు, సామాజిక కార్యకర్తలు, జర్నలిస్టులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు ఈ చట్టాన్ని సమాజ ప్రయోజనాల కోసం సమర్థవంతంగా ఉపయోగిస్తున్నారు. వారి కృషి వల్లనే అనేక అవినీతి కేసులు వెలుగులోకి వచ్చి ప్రభుత్వాలకు, అధికారులకు జవాబుదారీతనం పెరిగింది.అందుకే ప్రస్తుతం అవసరమైంది చట్టాన్ని బలహీనపరచడం కాదు; చట్టంలోని లొసుగులను సరిదిద్దడం. ఆర్టీఐ ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా చర్యలు తీసుకునే విధానాన్ని మరింత పటిష్టం చేయాలి. సమాచారాన్ని పొందిన తర్వాత దుర్వినియోగం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశాలను పరిశీలించాలి. అలాగే సమాచారాన్ని ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించే వారిని ప్రోత్సహించాలి.సమాచార హక్కు చట్టం కేవలం ఒక చట్టం కాదు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు రక్షణ కవచం. ప్రజల పన్నుల డబ్బుతో నడిచే ప్రభుత్వ వ్యవస్థపై ప్రజలకున్న పర్యవేక్షణ హక్కుకు ఇది ప్రతీక. ఈ ఆయుధం బలహీనపడితే ప్రజాస్వామ్యానికి నష్టం జరుగుతుంది.కాబట్టి నిజమైన సమాజ శ్రేయస్సు కోరే పౌర సమాజం, సామాజిక సంఘాలు, విద్యార్థి నాయకులు, ఉద్యోగ సంఘాలు, జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు అందరూ ఈ చట్టాన్ని గౌరవించాల్సిన బాధ్యత ఉంది. వ్యక్తిగత లాభాల కోసం కాకుండా ప్రజా ప్రయోజనాల కోసం ఆర్టీఐని వినియోగించాలి. రాజ్యాంగం సామాన్యుడికి అందించిన ఈ శక్తివంతమైన ఆయుధాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత.సమాచార హక్కు చట్టం బలంగా ఉంటేనే ప్రజాస్వామ్యం బలంగా ఉంటుంది. ఆర్టీఐని కాపాడటం అంటే ప్రజల హక్కులను, ప్రజాధనాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటమే. వ్యాసకర్త : దేవులపల్లి భూపతి, ఎం.ఏ, ఎం.ఫిల్, డి.ఎడ్, ( జర్నలిస్ట్),వాగ్గేయకారుడు సెల్ : 9642228313

## టీఎస్ జేయు లక్ష్మణచాంద మండల కార్యవర్గానికి సన్మానం




నిర్మల్ : నిర్మల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్లో టీఎస్ జేయు లక్ష్మణచందా మండలం కార్యవర్గానికి శుక్రవారం రోజు టిఎస్ జేయు జిల్లా కార్యవర్గం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా టిఎస్ఎయు రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాస్ మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డుల మంజూరుకి కృషి చేస్తామన్నారు. అలాగే టిఎస్ జేయు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే 5 లక్షల రూపాయల ప్రమాద బీమా, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ప్రైవేట్ ఆస్పత్రులలో 2 లక్షల రూపాయల వరకు వైద్య ఖర్చులను టిఎస్ జేయు భరిస్తుందని తెలిపారు. అంతేకాకుండా జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాల మంజూరికి పోరాడుత మనీ పేర్కొన్నారు. టిఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షులు నారగోని పురుషోత్తం ఆదేశాల మేరకు త్వరలో విద్యార్థులకు, యువకులకు, జిల్లా ప్రజలకు మత్తు పదార్థాలైన గంజాయి నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలకు కార్యచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సిరిగే రమేష్ శర్మ , ఉపాధ్యక్షులు గోగుర్ల సురేష్, ప్రధాన కార్యదర్శి రాహుల్ గౌడ్, కోశాధికారి మందుల భీమేష్, టిఎస్ జేయు లక్ష్మణచాంద మండల అధ్యక్షులు రమేష్, ఉపాధ్యక్షులు మహేందర్, ప్రధాన కార్యదర్శి ఈర్ల ముత్యం, తదితరులు పాల్గొన్నారు.

## రైతులను పూర్తిగా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం:

### మాజీ మంత్రి జోగు రామన్న



అదిలాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) ఆదిలాబాద్ రైతాంగ సమస్యలపై మరోసారి ఆదిలాబాద్ ఆదిలాబాద్ జిల్లా రైతులను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ,హరీష్ రావులు జిల్లా పర్యటనకు రారున్నారని మాజీ మంత్రి జోగు రామన్న పేర్కొన్నారు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు చేస్తున్న మోసాలను రైతన్నకి వివరిస్తూ రైతులు అధైర్య పడకుండా బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా రైతుల పక్షాన ఉంటుందని భరోసా కల్పించడం జరుగుతుందని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు... ప్రతి పంటను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రైతుల పండించిన పంటలను కొనుగోలు చేయబోమని చెప్పడం ద్వారా రైతులను పూర్తిగా మోసం చేస్తోందని. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ప్రభుత్వ తీరును ప్రశ్నించారు.ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ, 2021లో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రూ.10 వేల కోట్లు ఇస్తే రైతు సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పిన రేవంత్ రెడ్డి, నేడు అదే రైతులను ఆదుకోలేకపోవడం విచారకరమన్నారు. ఒకవైపు రైతులు ఆరు కాలాలు పంటలు పండించాలని చెప్తూ మరోవైపు పంటలను కొనుగోలు చేయబోమని చెప్పడం రైతుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుందని పేర్కొన్నారు.యూరియా కొనుగోళ్లలో యాప్ విధానాన్ని ఎత్తివేయాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున పలుమార్లు ఆందోళనలు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని, ప్రస్తుతం కూడా రైతులకు యూరియా అందుబాటులో ఉండేలా ఏఈఓ క్లస్టర్ల వారీగా రైతు వేదికల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను మాటలతో మోసం చేస్తున్నాయని ఆరోపించిన ఆయన, కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర పేరుతో ఎరువుల ధరలను పెంచుతుండగా, రాష్ట్ర ప్రభుత్వం పంట కొనుగోళ్ల విషయంలో చేతులెత్తేసిందని విమర్శించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే స్పందించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాల్సిందిపోయి, కమిషన్లు వచ్చే ప్రాజెక్టులపైనే దృష్టి సారిస్తున్నారని ఆరోపించారు. ఎయిర్పోర్ట్ ఏర్పాటుకు ఆదిలాబాద్‌ను దేశంలో సెంటర్ ప్లస్ ప్రాంతంగా గతం లోనే గుర్తించారని పేర్కొన్న జోగు రామన్న, రైతాంగ సమస్యలపై దృష్టి సారించాల్సిన ఎమ్మెల్యే కేవలం ఎయిర్‌పోర్ట్, ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో హడావిడి చేయడం మానుకోవాలని సూచించారు. ప్రతి పంట కొనుగోలుకు చట్టబద్ధత కల్పిస్తామని ఇచ్చిన హామీని బీజేపీ ఎమ్మెల్యే మర్చిపోయారని విమర్శించారు.ప్రతి పంటకు బోనస్ ఇస్తామని చెప్పి చివరకు సన్న ధాన్యానికే పరిమితం కావడం ప్రభుత్వం మాట తప్పినట్లేనన్నారు. రైతాంగ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి వెళ్లిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రశ్నించడంలో పూర్తిగా విఫలమవుతున్నారని,వర్షాకాల రైతుబంధును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు కనీసం రైతుబంధు కూడా అందించకపోవడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు.జొన్న పంట కొనుగోలు చేసిన రైతులకు ఇప్పటికీ చెల్లింపులు జరగకపోవడాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని, రైతుల సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ యాసం నర్సింగ్ రావు, గంద్రత్ రమేష్, సేవ్వా జగదీష్, పరమేశ్వర్, కుమ్రా రాజు, బటు సతీష్, సూర్యకాంత్, అనిల్ అశోక్, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 19 (లోకల్ గైడ్):కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలను నిర్మల్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు నివాసంలో ఆ పార్టీ శ్రేణులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గాజుల రవికుమార్, కొట్టే శేఖర్, టిపిసిసి మైనారిటీ నాయకులు అజార్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. దేశ ప్రజల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు మరింత బలంగా, అభివృద్ధి దిశగా సాగాలంటే రాహుల్ గాంధీ వంటి నాయకత్వం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమం లో , జిల్లా కార్యదర్శి జిశాన్ అలీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అయ్యన్న గారి పోశెట్టి, దేవరకోట ఆలయ చైర్మన్ ఆమెడా శ్రీనివాస్, మామడ మండల పార్టీ అధ్యక్షులు భుజంగా శ్రీనివాస్ రెడ్డి, పోత రెడ్డి, రఫిక్, మొయినుద్దీన్, అంబాజీ, ఆరే చిరంజీవి, సందీప్ గంగాధర్, నర్సారెడ్డి, సామావికాస్,

## కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



అదిలాబాద్ జిల్లా జూన్ 19 (లోకల్ గైడ్)ఆదిలాబాద్ : ఏఐసీసీ అగ్రనాయకులు లోకసభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి రాహుల్ చేస్తున్నసేవలను కొనియాడారు.కంది శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ఆయన క్యాంపు ఆఫీస్ లో సంబరంగా రాహుల్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ద్వేషాన్ని అంతం చేసి, ప్రజలను ఏకం చేయడానికి కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేసిన భారత్ జోడో యాత్ర ఒక భారీ ప్రజా ఉద్యమంగా అభివర్ణించారు. ప్రజాసంక్షేమాన్ని కాంక్షించే రాహుల్ గాంధీని ప్రధానమంత్రి గా చేసేవరకు కాంగ్రెస్ శ్రేణులమంతా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు, ఎస్టీ సెల్ చైర్మన్ సిడ్మకే ఆనంద్ రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇజ్జగిరి సంజయ్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ఖిజార్ పాషా, కౌన్సిలర్లు అన్నపూర్ణ, జిషాన్,మేహబూబ్ నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి, శాంతన్ రావు, సుధాకర్ గౌడ్, రామ్ కుమార్, గుడిపెల్లి నగేష్, దీపక్ రావు, గౌతమ్ రెడ్డి,సింగిరెడ్డి రాంరెడ్డి,,రఫిక్, కేతిరెడ్డి సురేందర్ రెడ్డి,దాసరి ఆశన్న, పుండ్రు నరేష్ రెడ్డి, రాంరెడ్డి, మౌసిన్, అతిక్, నర్సిములు, అశోక్, సుకెందర్ రెడ్డి, సాహెబ్ రావు ,జుబేదా, షబానా, జమున బాయి,రమ తదితరులు పాల్గొన్నారు.

## ఉట్నూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలు :-

### రాహుల్ గాంధీ గారికి నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డిసిసి అధ్యక్షులు :-

### కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్:-

అదిలాబాద్ జిల్లా జూన్ 19 (లోకల్ గైడ్)లిఉట్నూర్ : ఉట్నూర్ మండల కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు,లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారి 56వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నిర్మల్ డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు.కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్మల్ డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న పరిణామాల పట్ల పార్లమెంట్ లో అహర్నిశలు ఆయన కొట్లాడుతున్న తీరు మనం రోజు మీడియాలో,పత్రికల్లో చూస్తున్నాం అని,ఆయన పుట్టినరోజు సందర్భంగా రాహుల్ గాంధీ గారికి భగవంతుడు మనో ధైర్యాన్ని కల్పించాలని ఇంకా దేశ రక్షణకు,ప్రజల సమస్యల పై ఆయనకు అండగా మనం నిలవాలన్నారు,ఆయనకి నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన,ఖానాపూర్ నియోజకవర్గం నాయకులు,ప్రజల తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఆదిలాబాద్ జిల్లా నాయకులు,ఉట్నూర్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దవూర మండలం రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ .



లోకల్ గైడ్. నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.నల్గొండ జిల్లా పెద్దవూర మండలం రామన్నగూడెం స్టేజ్ సమీపంలో గురువారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ పరిశీలించారు. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే ఎస్పీ సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద పరిస్థితులను పరిశీలించారు. ప్రమాదానికి దారితీసిన కారణాలు, ప్రమాదంలో చిక్కుకున్న వాహనాల స్థితిగతులు, రహదారి పరిస్థితులు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఘటనకు సంబంధించిన అన్ని వివరాలను సేకరించి, ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ ప్రమాదంలో పల్నాడు జిల్లా ముప్పాల మండలం కాకర్లపాలెం గ్రామానికి చెందిన కాకర్ల థామస్య (51), ప్రకాష్ రావు (35), అలాగే వరంగల్ ప్రాంతానికి చెందిన ఎస్-ఎల్బీసీ సైట్ ఇంజినీర్ సాయికుమార్ (20) మృతి చెందినట్లు తెలిపారు.



ప్రమాదంలో గాయపడిన వారిని వెంటనే నాగార్జునసాగర్ ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్న విషయాన్ని ఎస్పీ తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.అతివేగం,సీట్ బెల్ట్ లేకుండా ప్రయాణం, మద్యం సేవిచడం వంటి నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగా ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు.ముఖ్యంగా జాతీయ, రాష్ట్ర రహదారులపై ప్రయాణించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, వేగ పరిమితులను పాటించడంతో పాటు ఓవర్‌టేకింగ్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తులో వెల్లడయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## ఖమ్మం జిల్లాలో, మైనింగ్ తవ్వకాలు”



లోకల్ గైడ్' ఖమ్మం'అక్రమమా"సక్రమమా"గిరిజనేతరులకు అనుమతులా?అనుమతికి మించి క్యూబిక్ మీటర్ల లోతు మట్టి తవ్వకాలా?ఆ మూడు శాఖలకు ముడుపులు ఇచ్చారా?పర్యావరణ విధ్వంసం కాదా?పంట నష్టపోతున్న రైతులు కలక్టర్ కు మోర పెట్టనున్నారా? ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని కరుణగిరి గ్రామ శివారులో జరుగుతున్న మైనింగ్ తవ్వకాలు అక్రమమా సక్రమమా అనేది ప్రస్తుతం నియోజకవర్గ ప్రజలలో చర్చనీయాంశంగా మారింది. ఏజెన్సీ ప్రాంతం అయినప్పటికీ గిరిజనేతర్లకు అనుమతులు ఎవరు ఎలా ఇచ్చారు ఆ డీల్ వెనుక నోట్ల కట్టలు దాగి ఉన్నాయా అనే గుస గుసలు వినవస్తున్నాయి.ఇచ్చిన అనుమతులకు మించి లోతులో క్యూబిక్ మీటర్ల లోతు తవ్వుతున్నట్లు విశ్వసనీయ సమాచారం తెలుస్తోంది.ఇంత జరుగుతున్న పట్టించుకోవాల్సినరెవిన్యూ,ఫారెస్టు,రిజర్వ్ ఫారెస్ట్,మైనింగ్ శాఖ అధికారులు కనుచూపు మేరలో లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది.దీని వెనుక ముచ్చటగా మూడు శాఖలాధికారులు ముడుపులు తీసుకుని ఉన్నారా లేక కొందరి బడా బకాసురులు ఒత్తిడికి కిమ్మనకుండా ఉంటున్నారా అనేది సందేహంగా ఉంది.ఎన్ని క్యూబిక్ మీటర్లు తవ్వడానికి ఎవరు పేరుమీద అనుమతులు ఇచ్చారు' ఎవరు ఇచ్చారు లేక గుట్ట గుటకాయస్వాహ నా అనే ప్రశ్న ప్రజలలో లేక పోలేదు.మరో వైపు చూస్తే ఈ క్రషర్ గ్రానైట్ తవ్వకాల వల్ల చుట్టుపక్కల గ్రామాలలో దుమ్ము,ధూళి తో వాయు కాలుష్యం ఏర్పడి ప్రజలకు శ్వాస కోశ సంబంధిత వ్యాధులు వస్తున్న దుస్థితి అగుపిస్తుంది. రైతులు సాగు చేస్తున్న వరి,పొగాకు,పత్తి, మిరప మరియు మామిడి తోటలు ధ్వంసం అయి పూసిన పూత రాలి పోతున్న దుస్థితి,కొంత భాగం కాత లేక రైతుల ఆందోళన చెందుతున్నారు.ఈ విషయమై జిల్లా కలక్టర్ కు తమ మోర చెప్పుకోవడానికి , విశ్వసనీయ సమాచారం తెలుస్తోంది అక్రమ తవ్వకాలు క్రషర్ మైనింగ్ వల్ల చుట్టుపక్కల గ్రామాలు 100 నుంచి 150 ఎకరాల భూసారం దెబ్బతిని జల వనరులు సైతం అడుగంటటం జరుగుతుంది. రైతుల పంటలు దిగుబడులేక అప్పుల ఊబిలోకి నెట్టబడుతున్నారు. ప్రజలకు,రైతులకు న్యాయం చేయాల్సిన అధికారులు,పాలకులు ఇప్పటికైనా స్పందించాలని ప్రజా సంఘాలు ఘోషిస్తున్నాయి.ఇకపోతే సంబంధిత రెవెన్యూ, ఫారెస్ట్,రిజ్వర్ ఫారెస్ట్, గ్రామపంచాయతీ కార్యదర్శులు రైతులు పక్షమా' అక్రమ మైనింగ్ పక్షమా తెలుసుకోవాల్సి ఉంది.మొత్తంగా చూస్తే ఇదంతా పర్యావరణ విధ్వంసం కాదా.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, వసతుల కల్పనే లక్ష్యం

**దిలవార్‌పూర్ కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం -- మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశం**



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 19 (లోకల్ గైడ్)ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక సదుపాయాలను మెరుగ్గా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.శుక్రవారం దిలవార్‌పూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో విద్యార్థులకు అందుతున్న వసతులు, సౌకర్యాలను పరిశీలించి, పాఠశాల హాజరు పట్టికను తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు, సిబ్బంది సంఖ్యకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. పలు సబ్జెక్టులపై ప్రశ్నలు అడిగి వారి విద్యా నైపుణ్యాలను పరీక్షించారు. పుస్తక జ్ఞానంతో పాటు సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని, ప్రతి విషయాన్ని శ్రద్ధగా నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.వసతి గృహంలోని స్టోర్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్, నిల్వ ఉంచిన కూరగాయలు, వంట సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. సరుకులు వచ్చిన వెంటనే వాటి నాణ్యతను పరిశీలించి, నాణ్యమైన సరుకులను మాత్రమే వినియోగించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారమే ప్రతిరోజూ రుచికరమైన, పోషకాహార భోజనాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు.తనిఖీలో భాగంగా విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం రుచి, నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, మండల ప్రత్యేక అధికారి (డిఆర్ఓ) రాథోడ్ రమేష్, తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్, అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో జిల్లా ప్రజలు ఓటరు నమోదు చేసుకోవాలి..

-- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి..

వనపర్తి లోకల్ గైడ్ జూన్ 19:(అంబటిస్వామి ప్రతినిధి).జూన్, 25 నుంచి ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియలో వనపర్తి జిల్లాలోని ఓటర్లు అందరూ భాగస్వాములై తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 25 నుండి జూలై , 24 వరకు కొనసాగనున్న ఎస్.ఐ.ఆర్. కార్యక్రమంలో ప్రజలు పాల్గొని బి.ఎల్. ఒ లు తమ ఇంటికి వచ్చినప్పుడు తప్పులు లేకుండా సరైన సమాచారం ఇచ్చి ఫారం పూరించుకునే విధంగా సహకారం అందించాలన్నారు. నెల రోజుల పాటు జరగనున్న ఓటరు నమోదు కార్యక్రమం అనంతరం జులై 31వ తేదీన డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల చేయడం జరుగుతుందని, డ్రాఫ్ట్ రోల్ లో ఏమైనా తప్పులు ఉన్నా, ఎవరిదైనా పేర్లు జాబితాలో నమోదు కాకుండా పోయిన జులై 31 నుండి ఆగస్టు 30 వ తేదీ వరకు ఫిర్యాదులు స్వీకరించడం జరుగుతుందని, వచ్చిన ఫిర్యాదులను తేది 31-7-2026 నుండి 28-9-2026 వరకు నోటీసులు జారీ చేసి పరిష్కారం అనంతరం అక్టోబర్ ఒకటవ తేదీన తుది జాబితా విడుదల చేయనున్నట్లు షెడ్యూల్ విడుదల చేశారు.

**ప్రతి పోలింగ్ కేంద్రానికి బి.ఎల్. ఒ లు, సూపర్ వై జర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ ...**



జిల్లాలో ఎస్.ఐ.ఆర్ లో పాల్గొననున్న బూత్ లెవల్ ఆఫీసర్ల పేర్లు, సూపర్ వై జర్ల పేర్లు, వారి మొబైల్ నెంబర్లను పోలింగ్ కేంద్రం వారిగా జిల్లాలోని 316 పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఓటర్లు తమ బి ఎల్. ఒ, సూపర్ వై జర్ల వివరాలు తెలుసుకొని తమ కుటుంబ సభ్యుల ఓటర్ల పేర్లను జాగ్రత్తగా నమోదు చేయించుకోవాలని సూచించారు. ఒక ఓటరుకు ఒకే చోట పేరు నమోదు చేయించుకోవాలని, ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఇతర పోలింగ్ కేంద్రంలో లేదా నియోజక వర్గంలో నమోదు చేయించుకుంటే ఎన్నికల నిబంధనల ప్రకారం శిక్షలు ఉంటాయని తెలియజేశారు. జిల్లాలోని బి.ఎల్.ఓ ల జాబితా పోలింగ్ కేంద్రం వారిగా జత చేయడంలేదని ఆయన తెలిపారు .

## లస్కర్‌గూడ గ్రామంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

మండల అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్, గ్రామ అధ్యక్షులు సుర్వి సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో



ఇబ్రహీంపట్నం: అబ్దుల్ పూర్ మెట్ జూన్ 19( లోకల్ గైడ్ ) అబ్దుల్ పూర్ మెట్ మండల్ లస్కర్‌గూడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో భారత ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అబ్దుల్ పూర్ మెట్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్ హాజరై, రాహుల్ గాంధీ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవ,సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ చేస్తున్న కృషి యువతకు ఆదర్శమని రాబోయే రోజుల్లో భారతదేశానికి కాబోయే యువ ప్రధానమంత్రి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అల్లి అయిలయ్య యాదవ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండె నరసింహ , మునుకుంట్ల శ్రీధర్ గౌడ్ , గుండె సంజీవ , యువజన కాంగ్రెస్ నాయకులు నితిన్ గౌడ్ , సాయి యాదవ్ కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా మేధావుల సదస్సు ను విజయవంతం చేయండి

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి**

నారాయణపేట జూన్ 19( లోకల్ గైడ్ ):నారాయణ పేట జిల్లా కేంద్రంలో ఈ నెల 21 ఆదివారం మధ్యాన్నం నారాయణపేట లోనీ ఎస్ ఆర్ గార్డెన్ లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా స్థాయి మేధావుల సదస్సు నిర్వహిస్తున్నట్లు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి కోరారు.శుక్రవారం మక్తల్ లో ముఖ్య నాయ కుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సదస్సుకు ఈ నెల 21 న ముఖ్య అతితులుగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావ్, పార్లమెంట్ సభ్యురాలు జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణమ్మ హాజరు కాబోతున్నారని జిల్లా ఉపాధ్యక్షులు కర్నె స్వామి,ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డిలు తెలిపారు. ఈ సదస్సు కు జిల్లా లోని మేధావులు కవులు కళాకా రులతో పాటు బీజేపీ జిల్లా మండల పదాది కారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు శక్తి కేంద్రం ఇంచార్జి లు, బూత్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హాజరై విజయవంతం చేయాలనీ కోరారు.కార్యక్రమం లో కిసానమోర్చా జిల్లా అధ్యక్షు లు దేవరింటి నర్సింహారె డ్డి,జిల్లా నాయకులు కావాలి వెంకటేష్,మక్తల్ రూరల్ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, మాగనూర్ అధ్యక్షులు పరేవుల జయానంద్ రెడ్డి, క్రిష్ణ మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప,, ప్రధాన కార్యదర్శి డి రాఘువేంద్ర,పెగడబండ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం



నారాయణపేట జూన్ 19:( లోకల్ గైడ్ )మక్తల్ మండలం మందిపల్లి గ్రామంలో శుక్రవారం 2 వ అంగన్వాడీ సెంటర్ లో సర్పంచ్ రాఘవ రెడ్డి, ఉప్ప సర్పంచ్ ఆధ్వర్యంలో పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. అలాగే పిల్లలకు దుస్తుల పంపిణీ చేశారు.సెలవు రోజులలో మిగిలిన బియ్యా న్ని పిల్లల కుటుంబాలకు కు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రైతులకు అమోదయోగ్యమైన పరిహారం అందించేందుకు కృషి..

-- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి..




వనపర్తి లోకల్ గైడ్ జూన్ 19:( అంబటి స్వామి ప్రతినిధి). జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణలో భాగంగా భూములు కోల్పోయే రైతులకు ఆమోదయోగ్యమైన పరిహారం అందించి న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లో ని సమావేశ మందిరంలో గోపాల్ దిన్నె రిజర్వాయర్ లింకు కెనాల్ నిర్మాణంలో భాగంగా తూముకుంట, సంగినేనిపల్లి గ్రామాల పరిధిలో భూసేకరణ అంశంపై సంబంధిత గ్రామ రైతులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి చర్చల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి లింకు కెనాల్ పరిధిలోని 90 ఎకరాల భూముల రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు భూ సేకరణ అంశానికి సంబంధించి తమ అభిప్రాయాలను అధికారుల ముందు వెల్లడించారు. లింక్ కెనాల్ నిర్మాణం కోసం వీపనగండ్ల మండల పరిధిలోని తూముకుంట, సంగినేనిపల్లి గ్రామాల పరిధిలో సేకరించనున్న 90 ఎకరాలకు సంబంధించి తమ గ్రామాలకి చెందిన చిన్న, సన్నకారు రైతులే ఉన్నారని గ్రామస్తులు తెలిపారు. తామంతా కేవలం వ్యవసాయం పైనే ఆధారపడి జీవిస్తున్నామని, భూములు కోల్పోతే తమకు ఉపాధి కోల్పోయి రోడ్డున పడతామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమకు ఎకరానికి ప్రభుత్వం నిర్దేశించిన విధంగా రూ.11.50 లక్షలు కాకుండా, పెద్ద మొత్తంలో నష్టపరిహారం ఇవ్వాలని విన్నవించారు. ప్రభుత్వం న్యాయపరమైన పరిహారం అందించి తమను ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా ముందు సింగోటం వైపు నుండి భూసేకరణ ప్రారంభించి తమ వద్ద చేయాలని రైతులు అధికారులను కోరారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గోపాల్ దిన్నె రిజర్వాయర్ లింక్ కెనాల్ భూ సేకరణలో భాగంగా భూములు కోల్పోనున్న రైతుల అభిప్రాయ సేకరణ కోసమే ఈ జిల్లాస్థాయి చర్చల కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆయా ప్రాంతాల్లో మార్కెట్ రేట్ల కు అనుగుణంగా ధరను నిర్ణయిస్తుందని చెప్పారు. గతంలో వల్లభాపూర్, బొల్లారం గ్రామాల్లో చేసిన భూసేకరణ మాదిరిగానే ఇక్కడ కూడా చేస్తామని తెలిపారు. రైతులకు న్యాయం చేసేందుకే ప్రభుత్వం తరఫున తాము ఎప్పుడు ప్రయత్నిస్తామని తెలిపారు. కాబట్టి రైతులు వాస్తవ పరిస్థితులను ఆధారంగా చేసుకుని తమ విన్నపాన్ని తెలియజేయాలని సూచించారు. తాము రైతుల విన్నపాన్ని ప్రభుత్వానికి నివేదించి న్యాయం చేసే దిశగా అడుగులు వేస్తామని తెలియజేశారు. భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం ఎంత ఇవ్వవచ్చు అనేది త్వరలోనే నిర్ణయించడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే గ్రామానికి అధికారులు వచ్చి పరిహారం గురించి చెప్పడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిరుపతయ్య, నీటిపారుదల శాఖ అధికారులు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇతర రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మేధావులు ప్రముఖ వ్యక్తులు ప్రధానికి అండగా నిలవాలి

### నాగురావు నామాజీ



నారాయణపేట జూన్ 19 :లోకల్ గైడ్ :ప్రధాని నరేంద్ర మోదీ ప్రభు త్వ సుపరిపాలన మరింత ముందుకు సాగేందుకు భార త్ విశ్వగురుగా నిలిచేందుకు మేధావులు అండగా నిలవా లని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత, రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు సంపర్క్ అభియాన్ రాష్ట్ర సభ్యుడు నాగురావు నామాజీ కోరారు.ప్రధాని నరేంద్రమోడీ 12 యెండ్ల సుపరిపాలన పుర్తి చెసుకున్న సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపుమెరకు శుక్రవా రం నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలో ప్రము ఖ వ్యక్తులతో మమేకమైయ్యే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ టీచర్ రామ్ రెడ్డి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి ప్రధాని నరేంద్ర మోదీ వికాసిత్ భారత్ గురించి, కేంద్రప్రభుత్వం సాధించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. అన్ని రాష్ట్రాలు సమాన మనీ, అన్ని మతాలు సమా నమని సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనే నినాదంతో దేశా న్ని ముందు కుతీసుకెళు తున్నారని అన్నారు. దేశ హితం కోసం దేశాన్ని విశ్వ గురుగా నిలబెట్టేందుకు ప్రధాని మోదీకి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని, అలాగే ఈ నెల 21సాయంత్రం 4 గంటలకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు నారాయణపేట జిల్లా కేంద్రంకు వస్తున్నారని తెలిపారు.ఈమేధావుల సదస్సులో ప్రముఖ వ్యక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు జె మదన్, బీజేపీ మండల జనరల్ సెక్రటరీ టీ సాయిలు,డి కె భారత్ ,మండల ఉపద్య క్షులు జిల్లా రాజ మోర్చా అధ్యక్షుడు కృష్ణ జిల్లా మీడియా కన్వీనర్ కిరణ్ థగే మాజీ మండల అధ్యక్షుడు వెంకటప్పాజీ, చందు గౌడ్, బీజేపీ యువ నాయకులు కాశినాథ్, ప్రశాంత్ ,రఘు ఉమేష్ పాల్గొన్నారు.

## శ్వాసకోశ లేదా గుండె వైఫల్యంతో బాధపడుతున్న వారికి యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ లో అత్యాధునిక పద్ధతిలో వైద్య సదుపాయం

### ఇప్పటివరకు ఎక్స్ ట్రా కార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజనేషన్ (ఎక్మో ) ఈసీమో ద్వారా కొన్ని వందల కేసులు పరిష్కారం




ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ క్రిటికల్ కేర్ సీనియర్ డాక్టర్ వై.సూర్య ప్రకాష్ ఎంబిబిఎస్ డి ఎన్ బి , ఐడీసీసీమ్ , ఫ్కీక్స్ మాట్లాడుతూ సాధారణ చికిత్సలు సరిపోని పరిస్థితులలో ప్రాణాలను కాపాడటంలో అధునాతన క్రిటికల్ కేర్ విధానాలలో ఎక్మో (ఈసీమో ) ఒకటి . శ్వాసకోశ లేదా గుండె వైఫల్యంతో బాధపడుతున్న పేషేంట్లకు ఎక్స్ట్రాకార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజనేషన్ (ఈసీమో ) లాంటి సాంకేతికతలు ప్రాణాలను నిలబెట్టే పరిష్కారాలుగా మారాయి అని కృత్రిమ గుండె , ఊపిరితిత్తుల లాగా పనిచేస్తూ ఎక్మో (ఈసీమో ) శరీరంలోని ముఖ్యమైన అవయవాల పనితీరుకు మద్దతు ఇస్తుంది , తద్వారా పేషేంట్ శరీరం కోలుకోవడానికి తగిన సమయం లభిస్తుంది . అలాగే , పారాక్వాట్ విషప్రభావం , డ్రగ్ ఓవర్డోస్ వంటి తీవ్రమైన విషప్రభావాల కేసులను నిర్వహించడంలో ప్రత్యేక డయాలసిస్ మరియు ఎక్మో థెరపీలు ఎంతో ఉపయోగపడుతున్నాయి అని అన్నారు . ఒకప్పుడు ఇలాంటి పరిస్థితుల్లో ప్రాణాపాయం ఎక్కువగా ఉండేది . గత దశాబ్ద కాలంలో క్రిటికల్ కేర్ వైద్యరంగంలో సాధించిన అద్భుతమైన ప్రగతి ఈ అత్యాధునిక విధానాలు . ఇవి ప్రాణాంతక పరిస్థితుల నుంచి బయటపడేలా పనిచేస్తున్నాయని తెలిపారు . యశోద ఆసుపత్రి అధునాతన క్రిటికల్ కేర్ మౌలిక సదుపాయాలు , మల్టీడిసిప్లినరీ నిపుణులు , ఎవిడెన్స్ – బేస్డ్ ట్రీట్మెంట్ ప్రోటోకాల్స్లో లో ప్రత్యేక శ్రద్ధ పెడుతూనే ఉంది . ఐసీయూ అవేర్నెస్ వంటి కార్యక్రమాల ద్వారా ఆధునిక ఇంటెన్సివ్ కేర్ ప్రాణాలను ఎలా కాపాడుతుంది మరియు రోగులు కోలుకోవడంలో ఇది పోషించే కీలక పాత్ర గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ సమావేశం ఏర్పాటు చేసామని అన్నారు . ఈ కార్యక్రమంలో వీతీ. శ్రీధర్ రావు , పరమేశ్ , నాగార్జున , బాలకృష్ణ పాల్గొన్నారు .

## ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యుల ప్రత్యేక చొరవతోనే ధాన్యం కొనుగోళ్లు విజయవంతం

### కృతజ్ఞతలు తెలిపిన సహకార సంఘాల కార్య దర్శులు




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 19 (లోకల్ గైడ్ తెలంగాణ)పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా, అత్యంత విజయవంతంగా ముగియడం వెనుక పెద్దపల్లి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ నిరంతర పర్యవేక్షణ, ప్రత్యేక చొరవ ఎంతో ప్రశంసనీయమని సహకార సంఘాల కార్యదర్శులు కొనియాడారు. ఈ సందర్భంగా, కొనుగోలు కేంద్రాల విజయవంతమైన ముగింపును పురస్కరించుకుని ఎమ్మెల్యే రిని మర్యాదపూర్వకంగా కలిసి, వారు అందించిన అపారమైన సహకారానికి హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ధాన్యపు కొనుగోళ్ల ప్రారంభం నుండి ముగింపు వరకు రైతులకు ఎక్కడా, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎమ్మెల్యే క్షేత్రస్థాయి యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ, ఎప్పటికప్పుడు దిశా నిర్దేశం చేశారని వారు పేర్కొన్నారు. లారీల కొరత రాకుండా చూడడంలో, మిల్లులకు ధాన్యం సజావుగా చేరేలా చేయడంలో రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడడంలో ఎమ్మెల్యే చూపిన ప్రత్యేక శ్రద్ధ వల్లే ఈ యాసంగిసీజన్లో కొనుగోళ్లు ఇంత వేగంగా, పారదర్శకంగా ముగిశాయని స్పష్టం చేశారు.

### కార్యదర్శులు, సెంటర్ ఇంచార్జ్‌లకు ప్రత్యేక అభినందనలు:

ఎమ్మెల్యే మార్గదర్శకత్వంలో, క్షేత్రస్థాయిలో ఎండలను సైతం లెక్కచేయకుండా రాత్రింబవళ్లు శ్రమించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పి ఏ సిస్ ) కార్యదర్శులను, కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్‌లను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ట్యాబ్ ఎంట్రీలను ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ, కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన ప్రతి ఒక్కరి సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.రైతు శ్రేయస్సే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తూ, కొనుగోలు కేంద్రాల విజయవంతానికి పూర్తి అండగా నిలిచిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులుకి నియోజకవర్గ రైతాంగం సహకార సంఘాల తరపున మరొక్కసారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## హజ్ యాత్రను విజయవంతం చేసుకున్న డాక్టర్ ఎం .ఏ. ఖాన్ కు ఘనంగా సత్కారం.



లోకల్ గైడ్ . నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.హజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని సౌదీ అరేబియా రాజ్యంలోని పవిత్ర నగరాలు మక్కా, మదీనా నుండి సురక్షితంగా నల్లగొండకు చేరుకున్న డాక్టర్. ఎ.ఎ. ఖాన్‌ను శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం (ఏఐపీఎస్ఓ) జిల్లా అధ్యక్షుడు కట్ట వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జిల్లా యాదయ్యలు పట్టణంలోని ఖాన్ నిసార్ హాస్పిటల్‌లో డాక్టర్ ఖాన్‌ను కలిసి, ఆయన హజ్ తీర్థయాత్రను విజయవంతంగా పూర్తి చేసినందుకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అనంతరం శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హజ్ యాత్ర ఇస్లాం మతంలో అత్యంత పవిత్రమైన ఆధ్యాత్మిక యాత్ర అని, డా. ఖాన్ సురక్షితంగా యాత్రను పూర్తి చేసి స్వదేశానికి చేరుకోవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఆయనకు మంచి ఆరోగ్యం, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.

# పెద్దపల్లి తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రెస్ మీట్



(లోకల్ గైడ్ తెలంగాణ)భట్టి, శ్రీధర్ బాబు, ప్రేమ్ సాగర్ రావు బందిపోట్లుసింగరేణి ప్రాంత వనరులు, ప్రజలను దోచుకుంటున్నారు కాంగ్రెస్ పాలనలో కార్మికులు, కర్షకులకు తీవ్ర ఇబ్బందులుకల్లాల్లో వరి కుప్పల మీదనే గుండె ఆగి రైతుల ప్రాణాలు పోతున్నయిరైతు భరోసా, యూరియా ఇవ్వడానికి ప్రభుత్వం ఫెయిల్కాంగ్రెస్ కు కచ్చితంగా రైతుల ఉసురు తగులుతుందికోల్ బెల్ట్ ప్రాంత లీడర్లు ప్రజల సమస్యలు పక్కన పెట్టి ఇసుక, మట్టి, బూడిద దందా చేస్తున్నరుఈ ప్రభుత్వంతో తీరుతో ప్రజలు విసిగిపోయారురాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా మేమే ఎదగబోతున్నాంతెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత గత నాలుగు రోజులుగా బాయిబాట కార్యక్రమంలో భాగంగా చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల,ఆసిఫాబాద్, కాగజ్ నగర్, రామగుండం, మంథని లోని బొగ్గుబాయిలను సందర్శించాం. రేపు భూపాలపల్లిలో ఉన్న బొగ్గ బాయిని సందర్శిస్తాం.నాలుగు రోజుల పాటు మేము అటు బొగ్గగని కార్మికులు, ఇటు ప్రజల దగ్గరకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నాం. మంచిర్యాల, ఆసిఫాబాద్, పెద్దపల్లి జిల్లాలో మా మొత్తం టూర్ సాగింది. ఇక్కడ జిల్లా స్థాయిలో శ్రీధర్ బాబు, ప్రేమ్ సాగర్ రావు దోపిడికి పాల్పడుతున్నారు. రాష్ట్ర స్థాయిలో వీరికి భట్టి విక్రమార్క గారు తోడయ్యారు. ఈ ముగ్గురు బందిపోటు దొంగలు ప్రజల సమస్యలను వదిలి అక్రమ సంపాదన మీద పడ్డారు. ఈ కాంగ్రెస్ పార్టీకి మనం ఓటు వేస్తే వాళ్ల ఫ్యామిలీ మనల్ని బోనస్ గా పాలిస్తోంది. శ్రీధర్ బాబు విషయంలో ఆయన తమ్ముడు శ్రీను బాబు పెత్తనం చేలాయిస్తున్నాడు. భట్టి విక్రమార్క గారు వాళ్ల కుటుంబ సభ్యులు అధికారులను, కాంట్రాక్టర్లను బెదిరిస్తూ లంచం అడుగుతున్నారు. బై వన్ గెట్ వన్ అన్నట్లుగా ఈ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మన పరిస్థితి తయారైంది. ప్రజలను పట్టించుకోకుండా ఇసుక, మట్టి, బూడిద దందా చేస్తున్నారు. ఈ మూడు జిల్లాల్లో రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికీ కూడా వడ్లు తీసుకుంటలేరని రైతులు బాధపడుతున్నారు. మేము వస్తుంటే సంతోష్ అనే యువరైతు తమ వడ్లను సొంతంగా లారీ వేసుకొని మిల్లుకు తీసుకెళ్లాడు. అక్కడ మిల్లర్లు వడ్లు కొనకపోవటంతో ఆత్మహత్యాయత్నం చేశాడు. కల్లాల వద్దనే రైతులు మందు తాగి ఆత్మహత్య చేసుకుంటున్నారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో వీళ్లు డిజిటర్ కేబినెట్ మీటింగ్ పెట్టుకున్నారు. ఒకరితో ఒకరికి పడకపోవటంతో డిజిటల్ కేబినెట్ మీటింగ్ అని పెట్టుకున్నారు. పైగా కేబినెట్ మీటింగ్ లో ఏడు రకాల వడ్లకే బోనస్ ఇస్తామని చెబుతున్నారు. ఎన్నికలకు ముందు మాత్రం దొడ్డు, సన్న అన్ని రకాల వడ్లకు బోనస్ ఇస్తామని చెప్పారు. ఇప్పుడు మాత్ర ఏడు రకాల వడ్లకు మాత్రమే అని అంటున్నారు. యాసంగికి రెండు ఎకరాలకే రైతు భరోసా వేశారు. వానాకాలం పంట రైతు భరోసా జులై 30 నాడు వేస్తారంట. అసలు మీ పాలసీ రెండు ఎకరాలకే ఇస్తారా? అనేది చెప్పాలి?ఇక యూరియ యాప్ అని పెట్టి రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారు. మే లో రావాల్సిన యూరియ రాకపోతే వచ్చే నెల ఢిల్లీకి పోతామని మంత్రి సీతక్క చెబుతున్నారు. అంటే రైతుల మీద ఈ ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో అర్థమవుతోంది.నిజంగా ప్రేమ ఉంటే మే లో రావాల్సిన యూరియ కోసం జనవరిలోనే ఢిల్లీకి వెళ్లాలి. మీరు ఇప్పుడు ఢిల్లీకి వెళ్లి ఎప్పుడు యూరియ తీసుకొస్తారు? యూరియ యాప్ ను రద్దు చేయాలని నేను పెద్దపల్లి వేదికగా డిమాండ్ చేస్తున్నా. రైతులను మీరు పెడుతున్న ఇబ్బందులకు కచ్చితంగా వాళ్ల ఉసురు మీకు తగులుతుంది. డిపెండెంట్ ఉద్యోగాలు, రైతు భరోసాను పబ్లిక్ మీటింగ్ ల కోసం వాడుకుంటున్నారు. 2 వేల మందికి సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉంటే ఇప్పటికీ పబ్లిక్ మీటింగ్ పెడుతూ 5 వందల ఉద్యోగాలు మాత్రమే ఇస్తున్నారు. అవసరమైనప్పుడు పబ్లిక్ మీటింగ్ పెట్టి రైతు భరోసా వేస్తామని చెబుతున్నారు. ఈ ప్రభుత్వంలో కార్మికులు, కర్షకులు, ఆడబిడ్డలు అందరూ కూడా ఇబ్బంది పడుతున్నారు. అందుకే మేము ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం. పెద్దపల్లి లో పత్తిపాక రిజర్వాయర్ కడతామని చెప్పారు. కానీ ఇప్పటికీ పట్టించుకోవటం లేదు. ఇక్కడి ఎమ్మెల్యే దీని కోసం కనీసం ముఖ్యమంత్రిని అడగటం లేదు. ఆయన ఇటుక బట్టీల బిజినెస్ లో బిజీగా ఉన్నారు. ఓపెన్ కాస్ట్ కారణంగా ఎస్సారెస్పీ నుంచి వచ్చే కాలువ పాడైంది. 30 నెలలు గడుస్తున్న సరే మంత్రి శ్రీధర్ బాబు దాన్ని పట్టించుకోవటం లేదు. వెంటనే దాన్ని రిపేర్ చేయించాలని నేను శ్రీధర్ బాబు గారిని డిమాండ్ చేస్తున్నా. అధికారంలోకి రాగానే ముక్తేశ్వరం కడతామని చెప్పారు. ఆ దిశగా ప్రయత్నం చేయాలి. మంథని, ముత్తారం లింకేజీ పనులను వేగవంతం చేయాలి. భూపాలపల్లి వద్ద బ్యాక్ వాటర్ తో నష్టపోయే రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి. రామగుండంలో పొల్యుష్యన్ ఢిల్లీలో కన్నా భయంకరంగా ఉంది. ఈ ప్రాంతంలో గోదావరి నీళ్లు తాగితే క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని అంటున్నారు. ఈ సమస్యలపై మంత్రిగారు వెంటనే దృష్టి సారించాలని డిమాండ్ చేస్తున్నా. ఈ ప్రాంతంలో ఎన్టీపీసీ సహా కేంద్ర సంస్థలు ఉన్నాయి. కార్మికుల కోసం ఈఎస్ఐ హాస్పిటల్ కోసం స్థానిక ఎంపీ కృషి చేయాలి. మొన్నటి మున్సిపల్ ఎన్నికల్లో మేము పార్టీ పెట్టకముందే సింహం గుర్తు మీద పోటీ చేశాం. ఇక్కడి ప్రజలు మమ్మల్ని ఆదరించి అధికారం పక్షం తర్వాత అన్ని ఎక్కువ సీట్లు ఇచ్చారు. పార్టీ ఆలోచన చేయకముందే మమ్మల్ని దీవించారు. ఫ్యూచర్ లో కూడా ఇక్కడ ఆదరణ ఉంటుందని భావిస్తున్నాం. మాకు ఈ ప్రాంత సింగరేణి కార్మికులు, కర్షకులతో చక్కని అనుబంధం ఉంది. ఉద్యమ సమయంలో ముత్తారం దగ్గర తెలంగాణ తల్లి విగ్రహం పెట్టేందుకు ప్రయత్నిస్తే శ్రీధర్ బాబు గారు అడ్డుకున్నారు. ఆ తర్వాత ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు. ఇప్పుడు మళ్లీ మమ్మల్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. మేము బొగ్గ గని కార్మికుల వద్దకు వెళ్లేందుకు ప్రయత్నిస్తే మా మీటింగ్ కు వచ్చే వారికి జీతం కట్ చేస్తామని చెబుతున్నారు. ఈ ముఖ్యమంత్రి నేను హిట్లర్ ను అని చెప్పుకుంటే ఇక్కడ ఉన్న మంత్రి హిట్లర్ కన్నా దారుణంగా ప్రవర్తిస్తున్నాడు. అవినీతి తప్ప వాళ్లు ప్రజలకు ఒక్క మంచి పనిచేయటం లేదు. అందుకే ప్రజలు ప్రత్యామ్నాయం కోసం వేచి చూస్తున్నారు. ఆ ప్రత్యామ్నాయం మేమే కాబోతున్నాం. కాంగ్రెస్ పార్టీ ఏడాది లో రెండు లక్షల ఉద్యోగాలు వేస్తామని చెప్పింది. కానీ ఇప్పుడు 5 వేల కానిస్టేబుల్ ఉద్యోగాలను మాత్రమే వేసింది. రాష్ట్రంలో దాదాపు 15 లక్షల మంది యువత ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్నారు. మీరు వేసే 5 వేల ఉద్యోగాలు హైదరాబాద్ కు కూడా సరిపోవు. కనీసం 20 వేల ఉద్యోగాల నోటిఫికేషన్ వేయాలి. బీఆర్ఎస్ హయాంలో ఏ విధంగా ఉద్యోగాలు ఇవ్వలేదో ఇప్పుడు అదే చేస్తున్నారు. మేము బాయిబాట పట్టగానే బీజేపీ వాళ్లు కూడా అందరూ బాయిబాట పట్టారంట. ప్రతిపక్షాలంటే ప్రశ్నించేందుకు, కార్మికుల బాధలు తెలుసుకునేందుకు వారి వద్దకు వెళ్తాయి. కానీ పనిచేయాల్సిన వాళ్లు కూడా ఆందోళన చేయటమంటే కార్మికులను కన్ ఫ్యూజ్ చేయటమే.మేము అవినీతి లేని పరిపాలన చేయమని కోరుతున్నాం. సింగరేణికి ఎక్కువ బ్లాక్ లు కేటాయించాలని, డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

# నిర్ణీత గడువు లోపు అభివృద్ధి పనులు పూర్తి చేయాలి.. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

### జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణ పనులు త్వరితగతిన జరగాలి

### అత్యాధునిక వసతులతో పోనేకల్ లో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం

### ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి లో చేపట్టిన జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్, పొన్నేకల్ లోని యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్






ఖమ్మం, జూన్ – 18:లోకల్ గైడ్ :ఖమ్మం రూరల్ మండల పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతంగా, నియమిత గడువు లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.శుక్రవారం పాలేరు నియోజకవర్గం పరిధిలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి లో 108 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాయ్స్, గర్ల్స్ హాస్టల్ భవనాలు, ప్రధాన భవనం, అకాడమిక్ బ్లాక్ నిర్మాణాల పనుల పురోగతిని పరిశీలించారు. కార్మికులను పెంచి అనుసంధానంగా పనులు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అనంతరం పొన్నేకల్ లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ ప్రాంతాలను తిరుగుతూ, పనుల నాణ్యతను, భవనాల నమునా మ్యాప్ లను పర్యవేక్షించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల వద్ద లింక్, అంతర్గత రోడ్డు, ప్రణాళిక ప్రకారం 4 జూనియర్, 9 సీనియర్ హాస్టల్ బ్లాకులు, వెయిటింగ్ హాల్, అకాడమిక్ బ్లాక్ భవనాల నిర్మాణంకు కార్మికులకు అత్యధికంగా పెంచి, పనులను త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగం అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నదని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఉన్నత విద్య, మెరుగైన ఉపాధి కోర్సులను అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని అన్నారు.జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణం పూర్తయితే స్థానిక యువతకు సాంకేతిక విద్య అందుబాటులోకి వచ్చి, వారి భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని అన్నారు. అదే విధంగా యంగ్ ఇండియా స్కూల్ పూర్తి కావడంతో పరిసర ప్రాంతాల విద్యార్థులకు మంచి విద్య అవకాశాలు అందుతాయని తెలిపారు.పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఆలస్యం లేకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన వనరులు సమకూర్చుకుని, నిర్ణీత గడువులోపే పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఇంజనీరింగ్ అధికారి బుగ్గయ్య, ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు యం. వినయేందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా



అదిలాబాద్ జిల్లా జూన్ 19 (లోకల్ గైడ్)ప్రతి ఒక్కరికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. శుక్రవారం బజారత్నూర్ మండలం గులాబ్ తండాలో 'బాల వికాస ఫౌండేషన్' ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను ఆయన రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం ప్లాంట్ పనితీరును, నీటి శుద్ధి ప్రక్రియను స్వయంగా పరిశీలించిన కలెక్టర్, స్థానిక ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటి సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజలు కలుషిత నీరు త్రాగడం ద్వారా అనారోగ్యం బారిన పడుతున్నారని, ఆర్వో ప్లాంట్ ద్వారా లభించే శుద్ధి చేసిన నీటిని వినియోగించుకోవడం వల్ల డయేరియా, టైఫాయిడ్ వంటి నీటి ద్వారా సంక్రమించే వ్యాధులను పూర్తిగా అరికట్టవచ్చని, తద్వారా ప్రజల ఆరోగ్యం మెరుగవుతుందని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ప్లాంట్ల ఏర్పాటు ఎంత ముఖ్యమో, వాటి నిరంతర నిర్వహణ అంతే ముఖ్యమని అధికారులకు సూచించారు.ప్లాంట్‌లో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా నిరంతరాయంగా ప్రజలకు నీరు అందేలా స్థానిక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ప్రజలందరూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గ్రామాల్లో పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం, విద్యార్థుల భద్రతకు, పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఇందులో భాగంగానే బజారత్నూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన కాంపౌండ్ గోడను ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బాల వికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరిరెడ్డి సింగారెడ్డి, శ్రీలక్ష్మి రెడ్డి, ఎంపీడీఓ మహేందర్ రెడ్డి, సర్పంచ్ రాథోడ్ లక్ష్మి భాయి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణపై సీఈఓ వీడియో కాన్ఫరెన్స్: పాల్గొన్న కలెక్టర్ రాజర్షి షా



అదిలాబాద్ జిల్లా జూన్ 19 (లోకల్ గైడ్)సార్ -2026 ఓటర్ల జాబితా సవరణ అత్యంత పకడ్బందీగా నిర్వాహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులకు ' సార్ -2026' ఓటర్ల జాబితా సవరణపై ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశ నిర్దేశం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ విసి హాల్ నుండి కలెక్టర్ రాజర్షి షా పాల్గొని జిల్లా నివేదికను వివరిస్తూ, జిల్లాలో ఓటర్ల నమోదు, సవరణ ప్రక్రియకు సంబంధించి బీఎల్ఓ, బీఎల్ఏల శిక్షణ, కిట్ల పంపిణీ ఇప్పటికే పూర్తయిందని వివరించారు. ఎన్యుమరేషన్ ఫారాలను ఇప్పటికే అందించామని, ఈ నెల 23 నాటికి అవి అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఓటర్లలో అవగాహన కోసం జిల్లా, మండల కేంద్రాల్లో హోర్డింగుల ద్వారా విస్తృత ప్రచారం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. క్షేత్రస్థాయి పరిశీలన కోసం ఏఈఆర్ఓలు, ఈఆర్ఓలు, డిప్యూటీ డీఈఓలతో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఇంకా మ్యాపింగ్ కాని ఓటర్లను గుర్తించి, మార్పులు-చేర్పులు చేపట్టాలని బీఎల్ఓలను ఆదేశించినట్లు చెప్పారు. ఫారాల సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తామని, ఈ ప్రక్రియలో సహాయం కోసం ఎలాంటి రాజకీయ అనుబంధం లేని స్థానిక వాలంటీర్లను మాత్రమే ఎంపిక చేశామని ఆయన స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రా, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు నలంద ప్రియ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పల్లపాటి మల్లమ్మ మృతికి బీఆర్ఎస్ నాయకుల ఘన నీవాళ్లు



ఖమ్మం జిల్లా కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 19 : మండలం గిద్దవారిగూడెం గ్రామానికి చెందిన పల్లపాటి మల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు బానోత్ మనీషా లక్ష్మి మదన్‌లాల్ ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి , వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పల్లపాటి మల్లమ్మ మృతి గ్రామానికి తీరని లోటని పేర్కొంటూ , ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని దేవుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు , బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొని మల్లమ్మకు నివాళులర్పించారు.

## అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు బెంచీల వితరణ: ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అదిలాబాద్ జిల్లా జూన్ 19 (లోకల్ గైడ్)శుక్రవారం పట్టణంలోని బాలాజీనగర్ లోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు బాలవికాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా అందజేసిన బెంచీల వితరణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షిషా ముఖ్య అతిథిగా హాజరై తరగతి గదులను రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు.పాఠశాలలోని సుమారు 120 మంది విద్యార్థులకు సరిపడా బెంచీలను స్టోన్ హై స్కూల్ మేనేజ్మెంట్ ఆర్థిక సహకారంతో (ఫండింగ్) బాలవికాస్ సంస్థ ఈ బడికి గిఫ్ట్‌గా అందజేసింది. పేద విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి మాధవి, బాలవికాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి. లక్ష్మి రెడ్డి గారు, సంస్థ డైరెక్టర్ సైదిరెడ్డి, వివిధ సెక్టార్ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి మండలంలో మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ విస్తృత పర్యటన

### నేనున్నా ఆధైర్య పడకండి - పలు కుటుంబాలకు పరామర్శ



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 19 : మండలంలో వైరా మాజీ శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ గారు శుక్రవారం విస్తృతంగా పర్యటించారు . భాగ్యనగర్ తండా గ్రామానికి చెందిన మండల నాయకులు భూక్య రాంకిషోర్ గారి అన్న భూక్య కిషన్ 11వ వార్డు మెంబర్ కుమారుడుకి ఇటీవల కారు ప్రమాదంలో గాయాలవ్వడంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అంతకు ముందు మండల కేంద్రంలోని తాటి బెల్లం టి స్టాల్ ను సందర్శించి ప్రోప్రేటర్ హట్కర్ శ్రీను అభినందించారు. అనంతరం ఆల్య తండా గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు దారవత్ రాంజీ గారి తండ్రి హరిసింగ్ గురువారం మరణించడంతో వారి కుటుంబ సభ్యులు పరామర్శించి , ప్రగాఢ సానుభూతి తెలిపారు. గుట్టకింద గుంపు మాజీ ఉపసర్పంచ్ గౌస్ పాషా ఉషా తండ్రి షేక్ సైదా అనారోగ్యంతో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ , మాజీ జడ్పీటీసీ ఉన్నం వీరేందర్ , మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు , మండల నాయకులు అజ్మీర వీరన్న , వాంకుడొత్ నరేష్ , ఏన్కూరు మండల మాజీ అధ్యక్షుడు బాణోత్ సురేష్ , నాయకులు గుగులోత్ హారు , బాణోత్ కోటి , వాంకుడొత్ కరణ్ సింగ్ , వాంకుడొత్ సతీష్ , గుగులోత్ సురేష్ , జాల సాంబ , 8వ వార్డు సభ్యులు గుగులోత్ నాగేశ్వరరావు , దస్తగిరి , మన్సూర్ , ఖలీల్ , సర్వర్ , స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణంలో దాతల సహకారం మరువలేనిది. కోరని బాల్ రాజ్, యాదయ్య.



లోకల్ గైడ్, రాజేంద్ర నగర్ :బుద్వేల్ లోని ఈదమ్మ, పోచమ్మ దేవాలయ నిర్మాణం లో దాతల సహకారం మరువలేనిదని అలయ నిర్మాణ కర్తలు కోరని బాల్ రాజ్, ఈ. యాదయ్యలు అన్నారు. ఎంతో చరిత్రాత్మకమైన ఈ దేవాలయం పునర్నిర్మాణం చేస్తున్నామని, ఇందుకు గాను నిధులను సమాకుర్చుటలో దాతల సహకారం ఎంతో అవసరముందన్నారు. ఇప్పటి వరకు ఆలయ కమిటీ సభ్యులు, స్థానికుల సమిష్టి కృషితో ఆలయ నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ ఆలయం పూర్తి స్థాయిలో నిర్మాణం కావాలంటే మరిన్ని నిధులు అవసరమున్నాయన్నారు. ఇప్పటికే భక్తులు నిత్య పూజలు చేస్తున్నారని తెలిపారు. ఈ ఆలయ నిర్మాణం కోసం గగన్ పహాడ్ కు చెందిన లలిత్ వర్రీ సుమారు రూ. 5 లక్షల విలువైన ఇసుక ప్రధానం చేశారు. ఈ సందర్భంగా లలిత్ వర్రీ కి ఆలయ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాగేందర్ రెడ్డి, రూపేష్ రెడ్డి, కోరని కుమార్, పి. వెంకటేష్, గుంటి శోభ, కే. చైతన్య కుమార్, ఎం హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



నారాయణపేట జూన్ 19 లోకల్ గైడ్, :మక్తల్ పట్టణంలో శుక్రవారం కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వ హించారు.రాష్ట్ర క్రీడా,పాడి పరిశ్రమాభివృద్ధి,పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. మక్తల్ లోని మంత్రి క్యాంపు కార్యాలయం లో కాంగ్రెస్ నాయకులు, అభి మానుల మధ్య కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో కులాలు మతాల పేరుతో విడగొడుతున్న తరుణంలో రాహుల్ గాంధీ కన్యాకు మారి నుండి కాశ్మీర్ దాకా 4200 కిలోమీటర్ లు నడిచి భారత్ జోడోయాత్ర ద్వారా దేశ వ్యాప్తంగా ప్రజల ఐక్యత కు కృషి చేశారన్నారు. మనమేంతో మనకంత అనే నినాదంతో జిత్నే అబాది హే ఉత్నే ఇసెదరి మిల్నా చాహి యే అని దేశవ్యాప్తంగా బల హీన వర్గాల ప్రజలకు న్యాయం జరగాలనే ఉద్దేశ్యం తో రాష్ట్రం లో కుల గణన చేశామని తెలిపారు. చట్ట సభల్లో ఇంకా అడుగుపెట్టని వెనకబడిన జాతులు ఉన్నాయని, వారి వెనకబాటు తనం పోగొట్టి వారిని అన్నీ రంగాల్లో ఉన్నత స్థాయి కి తెచ్చే విధంగా రాహుల్ గాంధీ కృషి చేస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా వారికి ఆ భగవంతుడు అన్ని రకాలుగా శక్తిని ఇవ్వాలని మంత్రి వాకిటి శ్రీహరి ఆకాంక్షించారు.ఈ కార్య క్రమంలో మక్తల్ నియోజ కవర్గ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్యక ర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



లోకల్ గైడ్' ఖమ్మం ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు పోరాడుతున్న గొప్ప నేత అని కొనియాడిన ఎంపీ రఘురాం రెడ్డి పార్టీ శ్రేణుల నడుమ కేక్ కటింగ్ ఖమ్మలి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకలను శుక్రవారం ఖమ్మం లోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరై.. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల నడుమ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు, సామాజిక న్యాయం అందించేందుకు రాహుల్ గాంధీ నిబద్ధతతో ముందుకు సాగుతున్నారని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రధానిగా చూడాలనేది ప్రజల ఆకాంక్ష అని, భవిష్యత్తులో ఇది సాకారం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు దీపక్ చౌదరి, సీనియర్ నాయకులు మిక్కిలినేని నరేంద్ర, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ప్రతిభా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, నాయకులు కిరణ్ నాయక్, మేడా వెంకట్రావ్, క్రాంతి, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు ఓటు హక్కును కాపాడుకోవడం మనందరి బాధ్యత మంత్రి శ్రీహరి




నారాయణపేట జూన్ 19 లోకల్ గైడ్,:ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు అని దానిని కాపాడుకోవడం అందరి బాధ్యత అని రాష్ట్ర పాడి పరిశ్రమ, యువజన క్రీడలు, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గం లోని 7 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బూత్ లెవెల్ ఏజెంట్లతో ఓటరు సవరణ ప్రక్రియ పై అవగాహన శిక్షణా శిబిరం నిర్వహించారు. మక్తల్ కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో నిర్వహించిన ఈ సమావేశం లో మంత్రి వాకిటి శ్రీహరి, నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు రాజేంద్ర ప్రసాద్ లు బి ఎల్ ఏ లకు ఓటరు సవరణ ప్రక్రియపై దిశా నిర్దేశం చేశా రు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూజూన్ 25 నుంచి జూలై 24 వరకు నిర్వహించనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించా రు. బూత్ లెవల్ ఆఫీసర్లు అందించే ఓటరు ఎన్యూమ రేషన్ ఫారాలను అర్హులైన ప్రతి ఓటరుకు చేరేలా బూత్ లెవల్ ఏజెంట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ సవరణ ప్రక్రియలో నియోజ కవర్గంలో అర్హులైన ప్రతీ వ్యక్తి ఓటు హక్కును కాపాడేం దుకు మనమందరం అప్ర మత్తంగా ఉండాల్సిన అవ సరం ఉందన్నారు. మక్తల్ లో 80 వేల ఓట్లను చో?రీ చేయ డానికి ప్రయత్నాలు జరుగు తున్నాయన్నారు. పశ్చిమ బెంగాల్ లో సర్ పేరుతో లక్షలాది ఓట్లను తొలగించి టీఎంసీ ని అధికారంలోకి రానీయకుండా బిజెపి అడ్డు కున్నదని మంత్రి విమర్శిం చారు. మన రాష్ట్రంలో కూడా లక్షలాది ఓట్లను తొల గించడానికి బిజెపి కుట్రలు చేస్తోందని మంత్రి దుయ్యబ ట్టారు. తెలంగాణ లో అలా జరగకుండా ఉండాలంటే మనందరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నియోజకవర్గం లోని 7 మండలాల్లో ప్రతి బూత్ స్థాయిలో ప్రత్యేక బృందా లను ఏర్పాటు చేసి ఓటరు ఎన్యూమరేషన్ ఫారాలు అందని వారికి అవి చేరాలని స్పష్టం చేశారు . ఓటరు ఎన్యూమరేషన్ ఫారం సమర్పించకపోతే జూలై 30న విడుదలయ్యే ముసా యిదా ఓటరు జాబితాలో పేరు తొలగిపోయే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు.తమ తమ గ్రామాల్లో ఓటరు జాబితాలో పేర్లు లేని వారిని గుర్తించి నమోదు చేయించా లని బూత్ లెవల్ ఏజెంట్ల కు పిలుపునిచ్చారు.ఓటరు సవరణ ప్రక్రియ ఈనెల 25న ప్రారంభమై వచ్చేనెల 24 వరకు జరుగు తుందని తెలిపారు. తర్వాత వచ్చే నెల 31న ముసాయి దా ప్రచురణ జరుగుతుంద న్నారు. ఓటరు సవరణ ప్రక్రియలో అభ్యంతరాలు ఏమైనా ఉంటే జులై 31 నుండి ఆగస్టు 30 వరకు స్వీకరిస్తారని అంతలోపే మన ఓటు హక్కును కాపా డుకోవడానికి వీలవుతుందని మంత్రి సూచించారు. ఓటరు జాబితాలోని తప్పులను గుర్తించి సకాలంలో ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకె ళ్లాలని సూచించారు. ఒకవేళ ఊరు విడిచి వేరే ప్రాంతానికి వెళ్లినా ఓటరు జాబితా నుంచి తొలగి పోకుండా చర్యలు తీసు కోవాలని బి ఎల్ ఏ లకు సూచించారు.ఈ సందర్భంగా సమావేశానికి వచ్చిన వారి తో ఓటు హక్కు పై మంత్రి వాకిటి శ్రీహరి గారు ప్రతిజ్ఞ చేయించారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



లోకల్ గైడ్' తిరుమల పాలెం ':వైద్యులు, సిబ్బంది సమయపాలనతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలినూతన ఆసుపత్రి అందుబాటుతో గ్రామీణ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుతాయితిరుమలాయపాలెం 100 పడకల ఏరియా హాస్పిటల్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలితిరుమలాయపాలెం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసి, నూతనంగా నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ఖమ్మం'తిరుమలాయపాలెం, ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రతి రోగికి సత్వర మెరుగైన సేవలు అందేలా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.పాలేరు నియోజకవర్గంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, ఓపి రూమ్, ల్యాబ్, కాన్పుల అపరేషన్ ధియేటర్, ప్రసుతి వార్డు, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, రోగులకు అందుతున్న సేవలు, మందుల నిల్వలు, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు. ఔషధ నిల్వల గదిని పరిశీలించి అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోగులకు అత్యవసర మందుల నిల్వలు, చికిత్స విధానంలో ఏలాంటి ఆలస్యం లేకుండా వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచి, రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అన్నారు. తిరుమలాయపాలెం ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెంచడానికి చర్యలు తీసుకోవాలని, ఆశా కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ గర్భిణీ మహిళలను ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న వసతులను వినియోగించుకుంటూ ప్రసవాల సంఖ్య పెంచాలని ఆ దిశగా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం తిరుమలాయపాలెం మండలం కేంద్రంలో నూతనంగా 26 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణాలకు ఉపయోగించే కాంక్రీట్, సిమెంట్, ఐరన్ ల నాణ్యత ను పర్యవేక్షించారు. హాస్పిటల్ లో గుర్తించిన ప్రాధాన్యత పనులు త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని, జిల్లా యంత్రాంగం పనుల పూర్తిలో సహకారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వం వైద్య రంగ అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నదని తెలిపారు. మండల, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని అన్నారు.పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఆలస్యం లేకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన వనరులు సమకూర్చుకుని, నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. పెండింగ్ ఉన్న ఆస్పత్రి భవన నిర్మాణ పనులు, పూర్తి చేసి, కావలసిన వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలు ఏర్పంచుకొని ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్, మెడికల్ సూపరింటెండెంట్ డా. కృప ఉష‌శ్రీ, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వరరావు, తిరుమలాయపాలెం మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కల్లూరు పోలీస్ స్టేషన్ ఖమ్మం...



లోకల్ గైడ్': కల్లూరు విత్తన, ఎరువుల దుకాణాల్లో వ్యవసాయ, పోలీసుల తనిఖీలునకిలీ విత్తనాలు అరికట్టేందుకు పోలీసు, వ్యవసాయ శాఖ అధికారులు ఉమ్మడిగా కల్లూరు మండలంలోని విత్తన, ఎరువులు దుకాణాలలో ఎస్సై హరిత, వ్యవసాయ శాఖ ఏవో రూప ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ ఏవో ఆధ్వర్యంలో కల్లూరు లోని ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ షాపులను సందర్శించి, విక్రయాల రికార్డులు, స్టాక్ వివరాలు, లైసెన్సులు, బిల్లుల నిర్వహణ, నిల్వల పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు.రైతులకు విక్రయిస్తున్న విత్తనాలు, ఎరువులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని ఆరా తీశారు. అలాగే ప్యాకెట్లపై ఉన్న వివరాలు, తయారీ తేదీలు, గడువు తేదీలు, కంపెనీ గుర్తింపు తదితర అంశాలను పరిశీలించారు.రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. బిల్లు లేకుండా కొనుగోలు చేసిన వస్తువుల విషయంలో భవిష్యత్తులో సమస్యలు తలెత్తితే చర్యలు తీసుకోవడం కష్టమవుతుందని తెలిపారు. అలాగే అనుమానాస్పదంగా కనిపించే విత్తనాలు లేదా ఎరువుల గురించి వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

# కూసుమంచి పోలీస్ స్టేషన్ ఖమ్మం...



లోకల్ గైడ్' కూసుమంచి:విత్తన, ఎరువుల దుకాణాల్లో వ్యవసాయ, పోలీసుల తనిఖీలురైతులను మోసం చేసే నకిలీ విత్తన మాఫియాపై చర్యలు తీసుకునేందుకు శుక్రవారం పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు ఉమ్మడిగా కూసుమంచి లోని పలు విత్తన, ఎరువులు దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు కూసుమంచి సిఐ సంజీవ్, వ్యవసాయ శాఖ ఏవో వాణి , ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ షాపులను సందర్శించి, విక్రయాల రికార్డులు, స్టాక్ వివరాలు, లైసెన్సులు, బిల్లుల నిర్వహణ, నిల్వల పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు.రైతులకు విక్రయిస్తున్న విత్తనాలు, ఎరువులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని తనిఖీ చేశారు. అలాగే ప్యాకెట్లపై ఉన్న వివరాలు, తయారీ తేదీలు, గడువు తేదీలు, కంపెనీ గుర్తింపు తదితర అంశాలను పరిశీలించారు.రైతులను మోసం చేసే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదన్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు లేదా నాసిరకం పురుగుమందులు విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే సంబంధిత దుకాణాల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే కేసులు నమోదు చేసి, పీడీ యాక్ట్ కింద కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.

# చిన్నసురారం గ్రామంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.

### కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కటింగ్.

### పాల్గొన్న మాజీ జెడ్పిటిసిలు గుమ్మల మోహన్ రెడ్డి,వంగూరి లక్ష్మయ్య.



లోకల్ గైడ్. నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ నిరంతరం పోరాటం చేస్తున్నారని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసిలు గుమ్మల మోహన్ రెడ్డి, వంగూరి లక్ష్మయ్య అన్నారు .శుక్రవారం నల్గొండ మండలంలోని చిన్నసురారం గ్రామంలో లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నల్గొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కె.వి.ఆర్. సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నల్గొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ గుమ్మల మోహన్ రెడ్డి ,నల్గొండ మాజీ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య ముఖ్య అతిథులుగా హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత, రైతులు, పేద ప్రజల సంక్షేమం కోసం పోరాడుతున్నారని పేర్కొన్నారు .ప్రధానమంత్రి పదవిని సైతం త్యాగం చేసి దేశంలో పేద ప్రజల సంక్షేమం, వారి హక్కుల కోసం పాటు పడుతున్న మహోన్నత వ్యక్తి, స్ఫూర్తిదాయక నాయకుడని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారగోని రేణుక భద్రయ్య , జిల్లా విజిలెన్స్ ఒ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు సంకు ధనలక్ష్మి, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గాలి నాగరాజు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మార్త రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద పాల్గొన్నారు.

# ఎల్ నీనో ప్రభావం వలన రైతులందరూ ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి. మధిర ఏ డి ఏ వాణిశ్రీ



మధిర :లోకల్ గైడ్ : మధిర మండలంలోని మడుపల్లి గ్రామంలో ఈ సంవత్సరం ఎల్ నీనో ప్రభావం పై సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది . ఈ సందర్భంగా ఏడీఏ వాణిశ్రీ మాట్లాడుతూ రైతులు ఈ సంవత్సరం వరి సాగు చేసే అంత నీరు అందుబాటులో ఉండకపోవచ్చు అందుకని వరికి బదులు అపరాలు సాగు చేసుకోవాలని ఒకవేళ వరి సాగు చేసే రైతుల ఉన్నట్లయితే వరి లో కూడా స్వల్పకాలిక రకాలు వేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం సిఫార్సు చేసిన ఏడు రకాలు వేసుకోవడం వలన బోనస్ వచ్చి ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశం ఉందని చెప్పారు. పత్తి మరియు పెసర అంతర పంటలుగా వేసుకోవాలని చెప్పారు భూమిలో పదును వచ్చిన తర్వాత మాత్రమే పత్తి విత్తనాలు వేసుకోవాలని సూచించారు విత్తనాలు కూడా ప్రభుత్వం ఆథరైజ్డ్ డీలర్లు దగ్గర మాత్రమే కొనాలని సూచించారు. అపరాల సాగు చేయడం వలన భూసారం పెరుగుతుందని చెప్పారు. ఏఓ సాయి దీక్షిత్ మాట్లాడుతూ నానో యూరియా వలన కలిగే ఉపయోగాలు ఆయిల్ పామ్ ఉన్న సబ్సిడీ ప్రస్తుతం ఉన్న ధర పచ్చిరొట్ట వేసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలు గురించి వివరించారు. ఈ సమావేశంలో మధిర ఏఈఓ జిష్ణు మరియు మడుపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

### వైద్యులు, సిబ్బంది సమయపాలనతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

### నూతన ఆసుపత్రి అందుబాటుతో గ్రామీణ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుతాయి

### తిరుమలాయపాలెం 100 పడకల ఏరియా హాస్పిటల్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి



ఖమ్మం/ తిరుమలాయపాలెం :లోకల్ గైడ్ :ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రతి రోగికి సత్వర మెరుగైన సేవలు అందేలా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.పాలేరు నియోజకవర్గంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, ఓపి రూమ్, ల్యాబ్, కాన్పుల అపరేషన్ థియేటర్, ప్రసుతి వార్డు, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, రోగులకు అందుతున్న సేవలు, మందుల నిల్వలు, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు. ఔషధ నిల్వల గదిని పరిశీలించి అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రోగులకు అత్యవసర మందుల నిల్వలు, చికిత్స విధానంలో ఏలాంటి ఆలస్యం లేకుండా వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచి, రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అన్నారు. తిరుమలాయపాలెం ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెంచడానికి చర్యలు తీసుకోవాలని, ఆశా కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ గర్భిణీ మహిళలను ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న వసతులను వినియోగించుకుంటూ ప్రసవాల సంఖ్య పెంచాలని ఆ దిశగా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం తిరుమలాయపాలెం మండలం కేంద్రంలో నూతనంగా 26 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణాలకు ఉపయోగించే కాంక్రీట్, సిమెంట్, ఐరన్ ల నాణ్యత ను పర్యవేక్షించారు. హాస్పిటల్ లో గుర్తించిన ప్రాధాన్యత పనులు త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని, జిల్లా యంత్రాంగం పనుల పూర్తిలో సహకారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వం వైద్య రంగ అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నదని తెలిపారు. మండల, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని అన్నారు. పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఆలస్యం లేకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన వనరులు సమకూర్చుకుని, నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. పెండింగ్ ఉన్న ఆస్పత్రి భవన నిర్మాణ పనులు, పూర్తి చేసి, కావలసిన వైద్య పరికరాలు, మౌళిక సదుపాయాలు ఏర్పంచుకొని ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్, మెడికల్ సూపరింటెండెంట్ డా. కృప ఉషశ్రీ, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వరరావు, తిరుమలాయపాలెం మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.


# ఎన్నికల్లో ఆశాలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి 18000 ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలి

### యం.డి సలీమ్.



లోకల్ గైడ్ . నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా 18000 ఫిక్స్డ్ వేతనం మరియు ఇతర హామీలను అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం డి సలీం డిమాండ్ చేశారు.శుక్రవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం సిఐటియు జిల్లా కార్యాలయములో మహేశ్వరి అధ్యక్షతన జరిగినది,ఈ సమావేశానికి సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు లకపాక రాజు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెంజర్ల సైదులు లు హాజరై మాట్లాడుతు ఆశా వర్కర్లకు పారితోషికాలు పెండింగ్ లో ఉండడం వలన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని దీనితో అప్పులు చేసి ఈఎంఐలు కట్టలేక ఆశాలు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఏ నెలకు ఆ నెల ప్రతి నెల ఒకటవ తేదీ లోపు పారితోషకాలు వచ్చే విధంగా చూడాలని డిమాండ్ చేశారు.ఆశాలు గత 20 సంవత్సరాలుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారని వీరంతా మహిళలు. బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే అత్యధికలుగా ఉన్నారని అన్నారు.. వీరికి ఎలాంటి చట్టబద్ధం సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కనీసం గ్యారంటీ ఫిక్స్డ్ వేతనం కూడా ఇప్పటివరకు ప్రభుత్వం నిర్ణయించలేదు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం 2023 సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 9 వరకు 15 రోజులు రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేశారు ఆ సందర్భంగా గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చింది. అనంతరం వచ్చిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు దాటింది ఈ కాలంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చింది అయినా నేటికి వేతనాలు పెంచలేదు. 50 లక్షల ఇన్సూరెన్స్ 50 వేలు మట్టి ఖర్చులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇతర హామీలు ఇచ్చిన ఇంకా అమలు చేయడం లేదు, పిఆర్సి .ఏరియర్స్ లెప్రసీ. ఎలక్షన్ డ్యూటీ డబ్బులు సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్నాయి కావున ప్రభుత్వం పరిశీలించి ఈ డిమాండ్స్ ని తక్షణమే పరిష్కరించాలన్నారు. కానీ ఎడల రాబోయే పోరాటాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు .ఈ సమావేశంలో ఆశా వర్కర్స్ జిల్లాఅధ్యక్షురాలు మహేశ్వరి. కవిత. నాయకులు సైదమ్మ, . పార్వతమ్మ, రాధిక . మణెమ్మ. స్వర్ణ ఇందిరా అనిత. సరిత. తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణంలో దాతల సహకారం మరువలేనిది. కోరని బాల్ రాజ్, యాదయ్య.



లోకల్ గైడ్, రాజేంద్ర నగర్ : బుద్వేల్ లోని ఈదమ్మ, పోచమ్మ దేవాలయ నిర్మాణం లో దాతల సహకారం మరువలేనిదని అలయ నిర్మాణ కర్తలు కోరని బాల్ రాజ్, కోరని యాదయ్యలు అన్నారు. ఎంతో చరిత్రాత్మకమైన ఈ దేవాలయం పునర్నిర్మాణం చేస్తున్నామని, ఇందుకు గాను నిధులను సమాకుర్చుటలో దాతల సహకారం ఎంతో అవసరముందన్నారు. ఇప్పటి వరకు ఆలయ కమిటీ సభ్యులు, స్థానికుల సమిష్టి కృషితో ఆలయ నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ ఆలయం పూర్తి స్థాయిలో నిర్మాణం కావాలంటే మరిన్ని నిధులు అవసరమున్నాయన్నారు. ఇప్పటికే భక్తులు నిత్య పూజలు చేస్తున్నారని తెలిపారు. ఈ ఆలయ నిర్మాణం కోసం గగన్ పహాడ్ కు చెందిన లలిత్ వర్రీ సుమారు రూ. 5 లక్షల విలువైన ఇసుక ప్రధానం చేశారు. ఈ సందర్భంగా లలిత్ వర్రీ కి ఆలయ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాగేందర్ రెడ్డి, రూపేష్ రెడ్డి, కోరని కుమార్, పి. వెంకటేష్, గుంటి శోభ, కే. చైతన్య కుమార్, ఎం హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలిగా మారిన కలెక్టర్ పాఠశాలను సందర్శించి సమస్యలపై ఆరా



నారాయణపేట జూన్ 19(లోకల్ గైడ్ తెలంగాణ):నారాయణ పేట జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఉపాధ్యా యురాలిగా మారి విద్యార్థు లకు పాఠాలు బోధించారు. లెక్కలు సులభంగా ఎలా చేయాలో బోర్డు పై చేసి చూపించారు. ఉట్కూర్ మండలంలోని తిప్రస్ పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లైబ్రరీనీ, మధ్యాహ్న భోజనానికి వినియోగించే నిత్యవసర సరుకులను పరిశీలించారు. మెనూ పాటించక పోవడంపై వంట ఏజెన్సీ నిర్వాహకులపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలోని 2, 4 వ తరగతి గదుల్లోకి వెళ్ళి బోర్డుపై లెక్కలు చేసి చూపించారు. ఉట్కూర్ మండల కేంద్రంలోని పాఠశాలల సందర్శనఉట్కూర్ మండల కేంద్రంలోని శ్రీరామ్ నగర్ వీధిలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రియాంక సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, మెనూ పాటించాలని ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. ఆయా పాఠశాలల్లో బడి బాట కార్యక్రమం ద్వారా ఎన్ రోల్ మెంట్ ఎంత జరిగిందని హెచ్ ఎం లను అడిగి తెలుసుకున్నారు. శ్రీరామ్ నగర్ పాఠశాలలో బియ్యం పరిశీలించిన కలెక్టర్ బియ్యంలో పురుగులు ఉన్నాయని, బియ్యం బస్తాలను తిరిగి పంపించి, వేరే బియ్యం బస్తాలను తెప్పించుకోవాలని ఆ పాఠశాల హెచ్ ఎం ను ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయురాలు చెబుతున్న ఇంగ్లీష్ పాఠం బోధన తీరును పరిశీలించారు. అర్థం కానీ విషయాలను మళ్ళీ టీచర్ ను అడిగి చెప్పించుకోవాలని విద్యార్థినులకు సూచించారు. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అందరూ 550 మార్కులకు పైగా సాధించాలన్నారు. మధ్యాహ్న భోజన నాణ్యత ను పరిశీలించారు. చివరగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి కంప్యూటర్ గదిని పరిశీలించారు. పదో తరగతి గదిలో హిందీ పాఠం బోధన విధానాన్ని చూసి, హిందీలో విద్యార్థులకు ప్రశ్నలు అడిగి సమాధానం రాబట్టారు. పాఠశాలలో మరుగు దొడ్ల ను చూశారు. అందుబాటులో ఉన్న మరుగుదొడ్ల ను వినియోగంలోకి తేవాలన్నారు. పాఠశాల ఆవరణలో ఖాళీగా ఉన్న స్థలంలో మరికొన్ని మరుగు దొడ్లు, అదనపు గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయించాలని



ఎంపీడీవో కు సూచించారు. పక్కనే ఉన్న ఉర్దూ మీడియం తరగతిని పరిశీలించారు. ఉర్దూ మీడియం కొనసాగుతున్న తరగతి గదులు శిథిలావస్థకు చేరాయని గ్రామ సర్పంచి రేణుకా భరత్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, అదనపు గదుల నిర్మాణానికి ప్రతిపాదించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊట్కూర్ తహసిల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీవో కిషోర్ కుమార్, ఎంపీవో బాలాజీ, ఉప సర్పంచి, ఆయా పాఠశాలల హెచ్ ఎం లు పాల్గొన్నారు.

# అసంపూర్తి రోడ్ల పనులను వెంటనే పూర్తి చేయాలి. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పబ్బు వీరస్వామి.



లోకల్ గైడ్.నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. నల్లగొండ పట్టణంలో నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న రోడ్ల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పబ్బు వీరస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నల్లగొండలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ పట్టణ సమితి సమావేశంలో వీరస్వామి మాట్లాడారు పట్టణంలోని పలు కాలనీలు, ప్రధాన రహదారులు అసంపూర్తిగా ఉన్న రోడ్లు, మురుగు కాలువల పనుల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా వర్షాకాలంలో పరిస్థితి మరింత దయనీయంగా మారుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.శుభాష్ విగ్రహం నుంచి గొల్లగూడెం వరకు చేపట్టిన రహదారి విస్తరణ, నిర్మాణ పనులు రెండు సంవత్సరాలుగా కొనసాగుతూనే ఉండటం ప్రజలను తీవ్ర అసౌకర్యానికి గురిచేస్తోందన్నారు. సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పనులను వేగవంతం చేయాలని కోరారు.భారత ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ముఖ్యంగా మైనారిటీలు, బడుగు బలహీన వర్గాల ఓటర్లు తమ పేర్లు జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతి అర్హుడికి ఓటు హక్కు ఉండేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు.అలాగే గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని నరస్వామి డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల పంపిణీ, డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పన వంటి సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేయాలని కోరారు. పట్టణ అభివృద్ధికి అవసరమైన రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. సిపిఐ నాయకులు ముండ్ల ముత్యాలు అధ్యక్షతన వహించిన సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కర్ర సైదిరెడ్డి సహాయ కార్యదర్శి వీ లెనిన్ నాయకులు దోటి అక్కలయ్య మిట్టపల్లి నందం , శివరాత్రి వీరయ్య వెంకటేష్, అంజయ్య కౌంసల్య జె విజయ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### తహశీల్దార్ ద్వారా ప్రభుత్వానికి వినతి పత్రం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 19 (లోకల్ గైడ్ తెలంగాణ)తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం పిలుపుమేరకు స్వర్ణకారుల సమస్యల పరిష్కారం కొరుతూ సుల్తానాబాద్ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం అందించడం జరిగింది. స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, జి.వో.272 సవరణ చేసి దొంగ బంగారం రికవరి కేసుల నుండి కాపాడలని, 50 సంవత్సరాలు దాటిన స్వర్ణకారులకు రూపాయలు 5వేలు పెన్షన్ ఇవ్వాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ స్వర్ణకార సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పోలాస సత్యనారాయణ కందుకూరి ప్రకాశ్ రావు(పెద్దన్న)లతో పాటు కోశాధికారి కనపర్తి భాస్కర చారి వర్కింగ్ ప్రెసిడెంట్ కాసర్ల రాజమౌళి , కందుకూరిఈశ్వర చారి, చిలుముల వెంకటస్వామి, పొలాస ప్రదీప్ కుమార్, తిప్పర్తి తిరుపతి, మియాపురం సదానందం, ఎర్రోజు వేణు రావుల రాజు, పెందోటపృద్వీ, కట్ట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఖమ్మం...




లోకల్ గైడ్ ' ఖమ్మం:శబ్ద కాలుష్యం సృష్టించే బుల్లెట్ సైలెన్సర్లను రోడ్డు రోలర్ కింద వేసి ధ్వంసం: ట్రాఫిక్ ఇన్స్పెక్టర్నిబంధనలకు విరుద్ధంగా మార్పులు చేసి విపరీతమైన శబ్ద కాలుష్యం సృష్టించే బుల్లెట్ సైలెన్సర్లను పోలీస్ హెడ్ క్వాటర్స్ లో రోడ్డుపై పరిచి రోడ్డు రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేయడం జరిగిందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. బైక్‌ల విషయంలో స్టైల్ కోసం కొంత మంది యువకులు,ఆకతాయిలు తమ బైకులకు శబ్దం ఎక్కువగా వచ్చే సైలెన్సర్లను అమర్చుకుంటూ... ఆ సైలెన్సర్ల అర్థాన్నే మార్చేస్తున్నారని అన్నారు. ఇంకొంత మందైతే.. ఆ సైటెన్సర్లకు రంధ్రాలు చేసి మరీ సౌండ్ వచ్చేలా చేస్తున్నారని, అది ధాం.. ధాం.. అంటూ పెద్దగా సౌండ్ చేసుకుంటూ పోతే వారికి అదో రకమైన పైశాచిక ఆనందం మన్నారు. సైలెంట్‌గా పోయేవాళ్లు.. ఆ సైలెన్సర్ల నుంచి వచ్చే శబ్దాలు విని భయపడుతున్నారని అన్నారు. వయసు పైబడిన వారు, గుండె జబ్బులు ఉన్నవారికైతే గుండె ఆగినంత పనౌతుందని అనేక ఫిర్యాదు వచ్చాయని, ఈ నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో నగరంలో సైలెన్సర్లపై కొరడా ఝుళిపించామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా బైక్‌లకు పెద్దగా శబ్దం వచ్చేలా అమర్చిన సైలెన్సర్లను గుర్తించామన్నారు. అధికంగా శబ్దం చేస్తున్న 1650 బైకులను గుర్తించి వాటి సైలెన్సర్లను తీయించి, రోడ్డుపై ఇలా పేర్పించి.. రోడ్డు రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేయించామన్నారు. యువత ఎక్కువగా తమ బుల్లెట్ వాహనాలకు అధిక మోతాదులో శబ్దం వచ్చే సైలెన్సర్లను వాడుతున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పిల్లలకు కౌన్సెలింగ్ ఇవ్వాలని తల్లిదండ్రులకు సూచించారు. ఇకపై వాహనాలకు అధిక శబ్దం చేసే హారన్లపైనా దృష్టి సారిస్తామని ఆయన చెప్పరు.

## సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఖమ్మం...



లోకల్ గైడ్ ' ఖమ్మం:సైబర్ నేరస్తుడిని అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులుఆన్లైన్ లో నకిలీ పత్రాలు మరియు నకిలీ పేరుతో విద్యార్థులకు ట్రైనింగ్స్ ఇస్తామని నమ్మించి, 10 లక్షల రూపాయలు మోసం చేసిన కేసులో ఒకరిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు హైదరాబాద్ లో అరెస్టు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునిల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే... ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ విద్య సంస్థ కి వాట్సాప్ లో హైదరాబాద్ ప్రొఫెసర్ అని పరిచయం చేసుకొని,మీ కళాశాల విద్యార్థులకు ట్రైనింగ్స్ నిర్వహిస్తామని చెప్పి , నకిలీ డాక్యుమెంట్స్, నకిలీ వీ.రా.ఖ ల ను ఆన్లైన్ లో పంపించి , 10 లక్షలు రూపాయలు మోసశీ చేసిన కేసులో నిందితుడు అక్కౌంట్ హోల్డర్ అయిన ఞ.రవి కిరణ్ , వయస్సు 26సం: లు ను హైదరాబాద్ లో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు.ఇంకా కేసు దర్యాప్తు కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డిఎస్పీ ఫణిందర్, సిఐ భూక్యా రవి కుమార్, ఎస్సై లు రశీజిత్ కుమార్ , విజయకుమార్, కానిస్టేబుల్ కృష్ణ రావు ,నాగేశ్వరావు, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

## గుండ్రాత్‌పల్లిలో ఘనంగా 'అంగన్‌వాడి బడి బాట' కార్యక్రమం





కాటారం, (లోకల్ గైడ్ ప్రతినిధి): కాటారం మండల పరిధిలోని గుండ్రాత్‌పల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు "అంగన్‌వాడి బడి బాట -- మన ఊరు, మన అంగన్‌వాడి" అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు అందిస్తున్న పూర్వ ప్రాథమిక విద్య, పోషకాహారం, ఆరోగ్య సేవలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గుండ్రాత్‌పల్లి సర్పంచ్ తోటపల్లి సావిత్రి అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ అంగన్‌వాడీ కేంద్రాలు నేడు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఆటపాటలతో కూడిన వినూత్న పద్ధతుల్లో విద్యాబోధన అందిస్తున్నాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని సూచించారు.అంగన్‌వాడీ టీచర్లు వేమునూరి వెంకటాలక్ష్మి, రాజాలక్ష్మి మాట్లాడుతూ, ఎల్‌కేజీ, యూకేజీ వయస్సు పిల్లలకు తెలుగు, ఇంగ్లీష్ భాషా పరిచయాలు, రైమ్స్, కథలు, ఆటల ద్వారా బోధన అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ఉచిత పౌష్టికాహారం, వ్యాధి నిరోధక టీకాలు, నెలకు ఒకసారి బరువు, ఎత్తు పరీక్షలు వంటి ఆరోగ్య సేవలు కూడా అందిస్తున్నట్లు వివరించారు.స్థానిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు రవీందర్ మాట్లాడుతూ, అంగన్‌వాడీ దశలోనే పిల్లలకు బలమైన పునాది ఏర్పడితే ప్రాథమిక విద్యను మరింత సులభంగా అర్థం చేసుకోగలరని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన చిన్నారులు, వారి తల్లిదండ్రులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిని ఓర్వలేకే పుట్ట మధు విమర్శలు..

### మాట్లాడే అర్హత పుట్ట మధుకు లేదు

### టెండర్లు వేయకముందే అవినీతి ఆరోపణలా?

### మెడిగడ్డ ద్వారా ఎన్ని కోట్లు వెనుకేశారు?



భూపాలపల్లి :(లోకల్ గైడ్ ప్రతినిధి)దక్షిణ కాశీగా పేరుగాంచిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధిని ఓర్వలేకే బిఆర్ఎస్ నాయకుడు పుట్ట మధు తప్పుడు విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కాళేశ్వరం ఆలయం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, ఇప్పుడు జరుగుతున్న ప్రగతిని చూసి తట్టుకోలేకనే కుట్రపూరిత ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐతే ప్రకాష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అక్బర్ ఖాన్ తదితరులు మాట్లాడారు.మాట్లాడే అర్హత పుట్ట మధుకు లేదుహత్యలు, కుట్రలు, రౌడీయిజం, భూ దందాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన పుట్ట మధుకు కాళేశ్వరం గురించి మాట్లాడే అర్హత లేదని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడకుండా, కేవలం పదవుల కోసం కొట్లాడే నలుగురు నాయకులను వెంటబెట్టుకుని, పవిత్రమైన ఆలయంలో నిలబడి మూర్ఖపు మాటలు మాట్లాడటం సరికాదన్నారు. ఇలాంటి వ్యక్తికి మహాదేవపూర్ మండలంలో అడుగుపెట్టే అర్హతే లేదని వారు స్పష్టం చేశారు.

**టెండర్లు వేయకముందే 100 కోట్ల అవినీతి ఆరోపణలా?**


దేవస్థానానికి సంబంధించిన టెండర్లు ఇంకా చేపట్టకముందే 100 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపణలు చేయడం పుట్ట మధు అజ్ఞానానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. భక్తుల ఆదరణ, సహకారంతోనే ఆలయ పునర్నిర్మాణం చేపడుతుంటే, కనీస ఆలోచన లేకుండా రాజకీయాల కోసం ఆలయ ప్రతిష్టను బలిపట్టాలని చూడటం దుర్మార్గమన్నారు.

**మెడిగడ్డ ద్వారా ఎన్ని కోట్లు వెనకేశారు?**

లక్ష కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఎమ్మెల్యేగా ఉన్న పుట్ట మధు.. గోదావరి సాక్షిగా మెడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిన ఉదంతంలో తమకు ఎన్ని కోట్లు వచ్చాయో, ఎంత అవినీతికి పాల్పడ్డారో ప్రజలకు సమాధానం చెప్పాలని నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హసీనాబాను , ఎక్స్ పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, ఎక్స్ ఎంపిటిసి సుధాకర్, సీనియర్ నాయకుడు రామారావు, కాంగ్రెస్ నాయకులడు కటకం అశోక్, రామన్ రావు పాల్గొన్నారు. అలాగే మండల ప్రధాన కార్యదర్శులు తిరుపతిరెడ్డి, శంకరయ్య, శివరాజు, సంతోష్, మోత సాంబయ్య, డిసిసి ప్రధాన కార్యదర్శి కోట సమ్మయ్య, వార్డు సభ్యులు గడ్డం స్వామి, నయుముద్దీన్, మొహమ్మద్ తదితరులు పాల్గొని పుట్ట మధు వైఖరిని తీవ్రంగా ఖండించారు.

## వైద్య ప్రవేశ అర్హత పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 అమలు

### 500 మీటర్ల పరిధిలో గుమికూడరాదని పోలీస్ కమిషనర్ ఆదేశాలు



లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 19:సిద్దిపేట జిల్లాలో ఈ నెల 21న నిర్వహించనున్న వైద్య ప్రవేశ అర్హత పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల పరిసరాల్లో భారతీయ నాగరిక్ సురక్షా సంహిత-2023లోని సెక్షన్ 163ను అమలు చేస్తున్నట్లు సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ తెలిపారు.సిద్దిపేటలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, మెదక్ రోడ్డులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరీక్ష కేంద్రాల చుట్టూ 500 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడడాన్ని నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆంక్షలు జూన్ 21 ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు అమల్లో ఉంటాయి.పరీక్ష కేంద్రాల సమీపంలో కర్రలు, రాళ్లు, ఆయుధాలు లేదా ఇతర ప్రమాదకర వస్తువులు తీసుకురావడం నిషేధమని, పరీక్షలకు సంబంధించిన నిషేధిత పత్రాలు కలిగి ఉండరాదని హెచ్చరించారు. అలాగే పరీక్షల సమయంలో కేంద్రాల సమీపంలోని నకలు ప్రతుల కేంద్రాలను తప్పనిసరిగా మూసివేయాలని ఆదేశించారు.విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సైనిక సిబ్బంది, విద్యాశాఖ ప్రత్యేక తనిఖీ బృందాలు, అంత్యక్రియల ఊరేగింపులకు ఈ ఆంక్షల నుంచి మినహాయింపు ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాసేలా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## విద్యార్థుల భద్రతే లక్ష్యం- పాఠశాల బస్సులపై ప్రత్యేక తనిఖీలు



లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 19: పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సిద్దిపేట పట్టణంలోని మెరీడియన్ పాఠశాల బస్సులను ట్రాఫిక్ ఏసీపీ ఎం. సుమన్ కుమార్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సీఐ సీహెచ్. ముత్యం రాజు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల బస్సుల భద్రతా ప్రమాణాలు, సంబంధిత పత్రాలు మరియు విద్యార్థుల రవాణా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాల యాజమాన్యం, డ్రైవర్లు, సహాయక సిబ్బందికి విద్యార్థుల భద్రతకు సంబంధించిన పలు సూచనలు చేశారు.తనిఖీల్లో భాగంగా బస్సు డ్రైవర్లు పరిశుభ్రమైన యూనిఫాం ధరించి, పేరు పలకతో విధులు నిర్వహిస్తున్నారా లేదా పరిశీలించారు. అలాగే వాహనాలకు చెల్లుబాటు అయ్యే ఫిట్‌నెస్ ధ్రువీకరణ పత్రం, అనుమతి పత్రం, బీమా, కాలుష్య నియంత్రణ ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా లేదా తనిఖీ చేశారు.ప్రతి బస్సులో ప్రథమ చికిత్స పెట్టె, జీపీఎస్ పరికరం, సహాయక సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. సీటింగ్ సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించరాదని, అత్యవసర నిష్క్రమణ ద్వారం సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని ఆదేశించారు.విద్యార్థుల సురక్షిత ప్రయాణం కోసం అన్ని భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని పాఠశాల యాజమాన్యాలకు సూచించినట్లు ట్రాఫిక్ ఏసీపీ ఎం. సుమన్ కుమార్ తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం - చెరుకు శ్రీనివాస్ రెడ్డి



లోకల్ గైడ్ మిరుదొడ్డి, జూన్ 19: పేదలకు సొంతింటి కలను సాకారం చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మిరుదొడ్డి మండలం మల్లుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఐదు ఇందిరమ్మ గృహాలను ఆయన ప్రారంభించి గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.లబ్ధిదారులు కుర్ర ఎల్లయ్య, కర్రె సుజాత--నాగరాజు, ఆఫ్రిన్ బేగం--నవాజుద్దీన్, తిప్పరబోయిన మమత--సాయికుమార్, సిద్ధి రంగీల--నరేష్ కుటుంబాలు నిర్మించుకున్న నూతన గృహాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా వేలాది కుటుంబాల సొంతింటి కల నెరవేరుతోందన్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని, దుబ్బాక నియోజకవర్గంలో రెండో విడతలో మరిన్ని ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిద్ధిని భూపతి గౌడ్, మాజీ సర్పంచ్ ఎనగంటి కిష్టయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చెన్నై భూపాల్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ జహంగీర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ పూదూరి మహేష్, గ్రామ నాయకులు రత్నారెడ్డి, కనకయ్య, యాదగిరి, నాగరాజు, నవాజుద్దీన్, బాలు, బాలరాజు, రాములు, సోలిపేట ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాన్ని మించి 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

### రైతుల ఖాతాల్లో రూ.1,036 కోట్లు జమ:కలెక్టర్ కే. హైమావతి




లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 19: యాసంగి 2025-26 సీజన్‌కు సంబంధించి సిద్దిపేట జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తైందని జిల్లా కలెక్టర్ కే. హైమావతి తెలిపారు. జిల్లాకు ప్రభుత్వం నిర్దేశించిన 4.50 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని అధిగమించి 5,04,161 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం విశేషమన్నారు.జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 427 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 97,807 మంది రైతుల నుంచి రూ.1,204 కోట్ల విలువైన వరిధాన్యాన్ని సేకరించినట్లు తెలిపారు. ఇందులో ఇప్పటికే రూ.1,036 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. మిగిలిన చెల్లింపులు కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని పేర్కొన్నారు.జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ ఆధ్వర్యంలో అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టడంతో కొనుగోళ్లు ఎలాంటి ఆటంకాలు లేకుండా సాగాయని తెలిపారు. అదనపు హమాలీలు, రవాణా వాహనాలు ఏర్పాటు చేయడం, మిల్లర్లతో సమన్వయం పెంచడం ద్వారా ధాన్యం తరలింపును వేగవంతం చేసినట్లు చెప్పారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, నీడ, టార్పాలిన్లు, హమాలీలు, రవాణా సదుపాయాలు కల్పించడంతో పాటు అకాల వర్షాల సమయంలో ధాన్యం తడవకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అధికారుల నిరంతర పర్యవేక్షణతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదన్నారు.కొనుగోలు చేసిన 5,04,161 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటికే రైస్ మిల్లులు, గోదాములకు దాదాపు పూర్తిగా తరలించినట్లు కలెక్టర్ వెల్లడించారు. అదనపు గోదాములు ఏర్పాటు చేయడం వల్ల ఎక్కడా ధాన్యం నిల్వ సమస్యలు తలెత్తలేదని తెలిపారు.జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు విజయవంతంగా పూర్తికావడంలో ప్రజాప్రతినిధులు, రైతులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైస్ మిల్లర్లు, రవాణా కాంట్రాక్టర్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది అందించిన సహకారాన్ని కలెక్టర్ అభినందించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఎం.ఆర్.ఐ యంత్రం ప్రారంభానికి సిద్ధం: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### పనులను పరిశీలించిన కలెక్టర్

### ఇకపై జిల్లాలోనే అధునాతన వైద్య సేవలు

### పేర్ల నమోదుకు ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించాలి అధికారులకు ఆదేశం



భూపాలపల్లి: (లోకల్ గైడ్ ప్రతినిధి)జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఎం.ఆర్.ఐ యంత్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం నిశితంగా పరిశీలించారు. యంత్రం ఏర్పాటు పనులు ప్రస్తుతం తుదిదశకు చేరుకున్నాయని, ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లను సత్వరమే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రిలో ఎం.ఆర్.ఐ యంత్రం అందుబాటులోకి రావడం వల్ల జిల్లా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, స్థానికంగానే అధునాతన వైద్య సేవలు లభిస్తాయని తెలిపారు. ఎం.ఆర్.ఐ పరీక్షలు చేయించుకునే రోగుల వివరాలను పక్కాగా రిజిస్టర్‌లో నమోదు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.గతంలో ఎం.ఆర్.ఐ వైద్య సేవల కోసం పేద ప్రజలు ఇతర సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇకపై ఆ అవసరం లేకుండా సమయానుకూలంగా, తక్కువ ఖర్చుతోనే మెరుగైన వైద్య పరీక్షలు ఇక్కడే చేయించుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు అవసరమైన సిబ్బందిని, సాంకేతిక సదుపాయాలను సమృద్ధిగా అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, పలువురు ప్రభుత్వ వైద్యులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి... జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రభుత్వ విద్యా సంస్థలలో చేపట్టిన నిర్మాణ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండలం గంగిపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన అదనపు గదులు,మూత్రశాల నిర్మాణ పనులు,అంగన్వాడీ కేంద్రం,మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదులు,భోజనశాల నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.గంగిపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో చేపట్టిన మూత్రశాల నిర్మాణాన్ని కొందరు కూల్చి వేస్తున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వారిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని తెలిపారు.అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలు,మెనూ పరిశీలించి మూత్రశాలల పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో కొనసాగుతున్న వసతి గృహ అదనపు తరగతి గదులు,భోజనశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని,వంటశాలలో శుభ్రత నిబంధనలు పాటించాలని,విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం



అందించాలని తెలిపారు.అన్ని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు,విద్యుత్,విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు,ప్రహరీ గోడ,అదనపు గదులతో పాటు సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు, దుప్పట్లు పంపిణీ చేశారు.హాజీపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదులు,భోజనశాల పనులను పరిశీలించారు.వంటశాలలో విద్యార్థులకు ఆహారం తయారీ సమయంలో శుభ్రత నిబంధనలు పాటించాలని,అదేవిధంగా నిత్యావసర సరుకులను క్రమ పద్ధతిలో నిల్వ చేసుకోవాలని సిబ్బందికి సూచించారు.మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ పుష్పలతతో కలిసి కార్యాలయం రికార్డులు,రిజిస్టర్లు తనిఖీ చేశారు.అధికారులు,సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని,ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాలని తెలిపారు.భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి రికార్డులతో సరిచూసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.మండల వ్యవసాయ అధికారితో మాట్లాడుతు రైతులకు పంట మార్పిడి,భూసారం పెంపుదల,పంట సాగులో అవలంబించవలసిన మెలకువలపై అవగాహన కల్పించాలని తెలిపారు.అనంతరం ముల్కల్లలోని ఇసుక రీచ్ ను సందర్శించి ఇసుక తరలింపు ప్రక్రియను పరిశీలించారు.మన ఇసుక వాహనం యాప్ ద్వారా ఇసుకను బుక్ చేసుకున్న లబ్ధిదారులకు మాత్రమే ఇసుక తరలించాలని,నిబంధనలు ఉల్లంఘించినట్లైతే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఓ టి పి లేని ట్రాక్టర్ బయటకు వెళ్లకూడదని అధికారులను ఆదేశించారు.

## అడ ప్రాజెక్టును సందర్శించిన మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్ లు.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)అసిఫాబాద్ జిల్లాలోని అడ ప్రాజెక్టును బెల్లంపల్లి చైర్ పర్సన్ దావ స్వాతి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు శుక్రవారం పలువురు కౌన్సిలర్ లు,మున్సిపల్ కమిషనర్ రమేష్,సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆసిఫాబాద్ జిల్లా మిషన్ భగీరథ ఎస్ఈ,డిఈ,ఈఈ సంబంధిత అధికారులను కలిసి బెల్లంపల్లి పట్టణంలో నెలకొంటున్న నీటి ఎద్దడి సమస్యను గురించి వివరించి సమస్య పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతు బెల్లంపల్లి పట్టణానికి అడా ప్రాజెక్టు నుంచి ప్రతిరోజు నీరు సరఫరా అవ్వాల్సి ఉండగా,ప్రతి10రోజులకు ఒకసారి మాత్రమే నీటి సరఫరా చేస్తుండడంతో పట్టణ ప్రజలు నీటి ఎద్దడికి వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులకు వివరించినట్లు తెలిపారు.పట్టణంలో నీటి ఎద్దడి సమస్య పరిష్కారానికై ప్రతిరోజు 6 ఎం ఎల్ డీ నీటిని సరఫరా చేయాలని సంబంధిత అధికారులను కోరినట్లు తెలిపారు.ఈ విషయమై సానుకూలంగా స్పందించిన ఆసిఫాబాద్ మిషన్ భగీరథ అధికారులు 4నుండి 5ఎం ఎల్ డి లకు తగ్గకుండా బెల్లంపల్లి పట్టణానికి ప్రతిరోజు నీరు సరఫరా చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## రైతు డిక్లరేషన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేకపోయింది: హరీశ్ రావు



లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 19: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆరోపించారు. సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.రాహుల్ గాంధీ ప్రకటించిన రైతు డిక్లరేషన్‌లో అన్ని పంటలకు మద్దతు ధరతో పాటు బోనస్ ఇస్తామని హామీ ఇచ్చారని, ప్రస్తుతం ప్రభుత్వం ఆ హామీలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. బోనస్ వర్తించే సన్నరకాల సంఖ్యను 33 నుంచి 7కు తగ్గించడం రైతులను నష్టపరిచే నిర్ణయమన్నారు.కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేసే పంటలనే కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం రైతాంగ ప్రయోజనాలకు విరుద్ధమని పేర్కొన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కేంద్రం కొనుగోలు చేయని పంటలను కూడా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచిందన్నారు.రైతు భరోసా నిధుల పంపిణీ విషయంలో ప్రభుత్వం మాట తప్పిందని, ఐదు సీజన్లకు సంబంధించిన భారీ మొత్తాలు రైతులకు ఇంకా అందలేదని ఆరోపించారు. రైతు బీమా పథకం కూడా నెలల తరబడి నిలిచిపోయిందని, మరణించిన రైతుల కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు.యూరియా పంపిణీలో కొత్త ఆంక్షలు విధించడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వ్యవసాయ అవసరాలకు తగినంత ఎరువులు అందడం లేదని పేర్కొన్నారు. రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వెంటనే మార్చి, అన్ని పంటలను యథావిధిగా కొనుగోలు చేయడంతో పాటు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు.

## అజయ్ గౌడ్ మృతదేహం లభ్యం.





మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కోటపల్లి మండలం వెంచపల్లి గ్రామానికి చెందిన అజయ్ గౌడ్ (23)గురువారం ప్రాణహిత నదిలో స్నానానికి వెళ్లి గల్లంతయ్యాడు.పోలీసుల ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లతో గాలింపు చేపట్టగా శుక్రవారం మృతదేహం లభ్యమైంది.చెన్నూరు రూరల్ సీఐ కృష్ణ,కోటపల్లి ఎస్ఐ రాజశేఖర్ లు ఎంతో శ్రమకోర్చి యువకుడి మృతదేహాన్ని గజ ఈతగాళ్ల సహాయంతో బయటకు తీయించి బంధువులకు అప్పగించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## తుదిశ్వాస వరకు కమ్యూనిస్టు సిద్ధాంతాలకు కట్టుబడి జీవించిన నాయకుడు అన్నాడి మల్లారెడ్డి: చాడ వెంకటరెడ్డి



లోకల్ గైడ్ బెజ్జంకి, జూన్ 19: అన్నాడి మల్లారెడ్డి తన తుదిశ్వాస వరకు కమ్యూనిస్టు సిద్ధాంతాలకు కట్టుబడి ఆదర్శ ప్రాయ నాయ కుడిగా జీవించారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గాగిల్లాపూర్‌లోని అన్నాడి మల్లారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన చాడ వెంకటరెడ్డి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మల్లారెడ్డి భారత కమ్యూనిస్టు పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.ప్రభుత్వ ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొని మంచి గుర్తింపు పొందారని తెలిపారు. ఉద్యోగ విరమణ అనంతరం సీపీఐ బెజ్జంకి మండల కార్యదర్శిగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారని గుర్తు చేశారు.అలాగే తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ రైతుల సమస్యల పరిష్కారం, గిట్టుబాటు ధరల కోసం నిరంతరం పోరాటం చేశారని పేర్కొన్నారు. పార్టీ పట్ల నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణ కలిగిన నాయకుడిని కోల్పోవడం సీపీఐకి, ఆయన కుటుంబానికి తీరని లోటని చాడ వెంకటరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పోతిరెడ్డి వెంకటరెడ్డి, గూడెం లక్ష్మీ, బూడిద సదాశివ, కోమటిరెడ్డి జైపాల్ రెడ్డి, కుటుంబ సభ్యులు అన్నాడి సుధాకర్ రెడ్డి, రాంగోపాల్ రెడ్డి, సచిందర్ రెడ్డి, జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా పనిచేస్తున్న పంచాయితీ కార్యదర్శి



నారాయణపేట జూన్ 19(లోకల్ గైడ్:మాగనూరు మండల కేంద్రం లో పంచాయితీ కార్యదర్శి తిమ్మప్ప పరిశుద్ధం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆదర్శంగా పనులు చేస్తున్నారు.మండల కేంద్రం మాగనూర్ లో డ్రైనేజీ పూడిక తీత పనులను దగ్గర ఉండి పంచాయతీ కార్యదర్శి తిమ్మప్ప సిబ్బందితో చురుకుగా పనులు చేయిస్తున్నారు.గ్రామంలో ప్రతి వార్డులో పారిశుధ్య పనులు చేపట్టాలని సిబ్బందిని కోరారు.అందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు శుక్రవారం మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలంలోని వేమనపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా,వసతి,ఆహార సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన మెను ప్రకారం పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు.విద్యార్థుల ఆరోగ్యం,విద్యాభివృద్ధి విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు.అనంతరం వసతి గృహాలను పరిశీలించిన ప్రాజెక్టు అధికారి,భవనాల్లో మరమ్మత్తులు అవసరమైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థులకు సురక్షితమైన,మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో సమావేశమై విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.పఠన,రచనా సామర్థ్యాలను మెరుగుపరచడంతో పాటు పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనే నైపుణ్యాలను విద్యార్థుల్లో పెంపొందించేలా బోధన సాగించాలని సూచించారు.ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారి అభ్యాస సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు కృషి చేయాలని కోరారు.పాఠశాల భోజనశాల ఆవరణను పరిశీలించిన ఆయన పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.పాఠశాల ప్రాంగణంలో అవసరమైన ఆకు కూరగాయలను సాగు చేసి విద్యార్థులకు తాజా,పోషక విలువలతో కూడిన ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని,రక్తహీనత నివారణకు అవసరమైన పోషకాహారం,ఐరన్ మాత్రలు ఇతర ఆరోగ్య పరిరక్షణ చర్యలను క్రమం తప్పకుండా అమలు చేయాలని అధికారులకు సూచించారు.విద్యార్థులతో నేరుగా మాట్లాడిన ఆయన,వసతి గృహాలు,భోజనం,తాగునీరు,విద్యా సౌకర్యాలు తదితర అంశాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని,తాగునీటి నాణ్యత,పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు.అదేవిధంగా పాఠశాలలో నిర్వహిస్తున్న అన్ని రికార్డులు,రిజిస్టర్లు మరియు పరిపాలనా పత్రాలను ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేసి,ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ట్రైబల్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీదేవి,అసిస్టెంట్ ట్రైబల్ డెవలప్‌మెంట్ అధికారి సురేష్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ, పెద్దమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న హరీశ్ రావు





లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 19: మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు చిన్నకోడూరు మండలం ఎల్లాయిపల్లి-మధిరకొత్తపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించిన పోచమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి ఉత్సవాల్లో పాల్గొన్నారు.అనంతరం సిద్దిపేట పట్టణంలోని లింగారెడ్డిపల్లి మొదటి వార్డులో గల శ్రీ పెద్దమ్మ దేవాలయంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలకు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు హరీశ్ రావుకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, భక్తులతో ముచ్చటించిన హరీశ్ రావు వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఉత్సవాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యాన నర్సరీలను బలోపేతం చేస్తాం... ఐటిడిఏ అధికారి మంద మకరందు.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఐటీడీఏ ఉట్నూర్ పరిధిలోని ఉద్యాన నర్సరీలను బలోపేతం చేసి రైతులకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతామని ఐటిడిఏ ఉట్నూరు ప్రాజెక్టు అధికారి మంద మకరందు ఐఏఎస్ తెలిపారు.శుక్రవారం సంబంధిత ఐటిడిఏ అధికారులతో కలిసి మంచిర్యాల జిల్లా భీమారంలోని ఉద్యాన వన నర్సరీని సందర్శించి అక్కడ పెంచుతున్న వివిధ రకాల మొక్కల గురించి అడిగి తెలుసుకున్నారు.నర్సరీలో చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాలు,అవసరమైన వసతులు కల్పించాలని ప్రాజెక్ట్ అధికారిని అక్కడి అధికారులు కోరారు.అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని,రైతులకు ఉపయోగపడే అన్ని రకాల పంటలపై అవగాహన కార్యక్రమాలు,శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.వ్యవసాయ,ఉద్యాన,గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని రైతులకు అన్ని రకాలుగా ప్రభుత్వ పథకాలు అందేలా చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ ఉద్యాన అధికారి నర్సయ్య,జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి రమాదేవి,ఉద్యాన అధికారి సందీప్ కుమార్,టెక్నికల్ అసిస్టెంట్ రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తొగుటలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



లోకల్ గైడ్ తొగుట, జూన్ 19: భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను తొగుట మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిఠాయిలు పంచుకొని వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ ప్రజల హక్కులు, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్న ప్రజానాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. యువతకు ఆదర్శంగా నిలుస్తూ దేశ భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నాయకుడిగా ఆయన సేవలను ప్రశంసించారు.దేశ ప్రజల సంక్షేమం కోసం మరిన్ని సేవలు అందిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ రాహుల్ గాంధీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు బండారు రమేష్ గౌడ్, సీనియర్ నాయకుడు పంది రాజు, మండల ఉపాధ్యక్షుడు బెజ్జనమైన అనిల్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు బెజ్జనమైన ప్రవీణ్, మిద్దె సంతోష్, నాయకులు పాత్కుల వెంకటేశం, వడ్డే కిష్టయ్య, మిద్దె స్వామి, జంగపల్లి ఆంజనేయులు, మస్కూరి ఆంజనేయులు, పోతరాజు రవీందర్, స్వామి చరణ్ గౌడ్, టంకరి స్వామి, ఎర్రోళ్ల అర్జున్, కల్లెపు నరేష్, నాగులపల్లి నర్సింలు, నాగులపల్లి అనిల్, వడ్డే నర్సింలు, వడ్డే నాగరాజు, బ్యాగరి శేఖర్, కల్లెపు భాస్కర్, జంగపల్లి స్వామి, కుమార్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా డి . సైదా బాబు బాధ్యతలు స్వీకరణ.




లోకల్ గైడ్ . నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.నల్లగొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ (ఎస్.హెచ్.ఓ) ఎస్.ఐ గా డి. సైదాబాబు బాధ్యతలు స్వీకరించారు.గతంలో నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కఠిన అధికారిగా సైదాబాబు గుర్తింపు పొందారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సాధిస్తామన్నారు.చట్టాన్ని అతిక్రమిస్తే ఊరుకోం... అక్రమాలకు టూ టౌన్‌లో స్థానం లేదు...అంటూ గట్టి హెచ్చరిక జారీ చేశారు .గంజాయి విక్రయాలు, పేకాట స్థావరాలు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తాం అన్నారు .రౌడీషీటర్ల కదలికలపై 24 గంటల పర్యవేక్షణకు ఆదేశాలు జారీ చేశారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై పీడీ యాక్ట్ సహా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు .ప్రజలు నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని, ఫిర్యాదులపై తక్షణ స్పందన ఉంటుందని హామీ ఇచ్చారు .

# అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సర్వం సిద్ధం ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ హైమావతి



లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 19: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు చేపట్టిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కె. హైమావతి శుక్రవారం సిద్దిపేట క్రికెట్ స్టేడియంలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటలకు క్రికెట్ స్టేడియంలో నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో వెయ్యి మందికి పైగా పాల్గొనే అవకాశం ఉందన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే వారందరికీ సరిపడా యోగా మ్యాట్లు, తాగునీటి సదుపాయం, వేదిక, ధ్వని వ్యవస్థతో పాటు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.యోగ ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేసి, ప్రతి ఒక్కరూ యోగాభ్యాసం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనం గడపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పరిశీలనలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, ఆర్డీవో సదానందం, ఆయుష్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు...




బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ ఆదేశాల మేరకుమంచిర్యాల జిల్లా అధ్యక్షులురఘునాథ్ రెడ్డి నేతృత్వంలో బెల్లంపల్లి పట్టణ కార్యాలయంలో ఆ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ 56వ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదినశుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ దావ స్వాతి,నాయకులు చిలుముల శంకర్,మల్లారపు చిన్న రాజం,రొడ్డ శారద,దేవసాని ఆనంద్,ఆయా వార్డుల కౌన్సిలర్లు,34వార్డుల కాంగ్రెస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చింత గట్టు తాండలో బడిబాట కార్యక్రమం పాల్గొన్న సర్పంచ్ విస్లావత్ బాసు నాయక్





( లోకల్ గైడ్ షాద్ నగర్ )ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని సిద్దాపూర్ సర్పంచ్ బాసు నాయక్ అన్నారు. కొత్తూరు మండలంలోని సిద్ధాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని చింతగట్టు తాండలో సర్పంచ్ బాసు నాయక్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులతో కలిసి బడిబాట కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..గ్రామ పంచాయతీలో తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాల ఉండే విధంగా చర్యలు తీసుకొని పేద,మధ్య తరగతి తల్లిదండ్రులపై ఆర్థికభారం పడకుండా చూసేందుకు ఈ కార్యక్రమం చేపట్టిందని సర్పంచ్ బాసు నాయక్ సూచించారు. విద్యార్థులకు 21 రకాల వస్తువులతో కిట్లు అందజేయబడతాయని ఆయన తెలిపారు.అలాగే ఉదయం టిఫిన్,మధ్యాహ్నం భోజనం గుడ్లు,రాగి జావ,పాలు వంటి పోషకాహారం అందించడంతో పాటు నాణ్యమైన విద్య అందించబడుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దోబ్బల యాదయ్య, గ్రామ పంచాయతీ సెక్రెటరీ కుమార్,ప్రధానోపాధ్యాయుడు చంద్రయ్య,అంగన్వాడీ టీచర్స్ సునీత,నాయకులు వెంకట్, మహిపాల్,తదితరులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ నిర్వహించిన సీపీ రష్మీ పెరుమాళ్



లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 19: సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ శుక్రవారం వార్షిక తనిఖీలలో భాగంగా సందర్శించి పలు అంశాలను పరిశీలించారు.పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న సీపీకి అధికారులు స్వాగతం పలికారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించిన సీపీ పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. స్టేషన్‌లోని రిసెప్షన్, రైటర్ విభాగం, టెక్ టీమ్, ఎస్‌హెచ్‌వో కార్యాలయం, లాకప్ గది, వాహనాల పార్కింగ్ ప్రదేశాలు తదితర విభాగాలను పరిశీలించారు. అలాగే స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదవుతున్న నేరాలు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి వివరాలను ఎస్ఐ అరుణ్



కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్ కోర్టును ప్రారంభించడంతో పాటు 100 మొక్కలను నాటారు.సీపీ మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని, కేసుల దర్యాప్తులో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో అభియోగ పత్రాలు దాఖలు చేయాలని ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రత్యేక శ్రద్ధతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, గ్రామ పెద్దలు, యువతతో సమన్వయం పెంచుకుని శాంతిభద్రతలకు సంబంధించిన ముందస్తు సమాచారాన్ని సేకరించాలని సూచించారు. రౌడీషీటర్లు, అనుమానిత నేరస్తుల వివరాలను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ నేర నియంత్రణలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.అలాగే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ వివిధ పోలీస్ సాఫ్ట్‌వేర్ వ్యవస్థలపై పూర్తి అవగాహన పెంచుకోవాలని సిబ్బందికి సూచించారు. సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, ఉద్యోగ మిత్ర వెబ్‌సైట్‌పై గ్రామస్థులకు అవగాహన కల్పించడంతో పాటు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసీపీ నర్సింలు, తొగుట సీఐ లతీఫ్, సీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, ఎస్ఐ అరుణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆవులకు విషం ఇచ్చిన నిందితులను కఠినంగా శిక్షించాలి

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

కుమ్మరిగూడెంలో రైతు రఘునందన్ ను ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్






( లోకల్ గైడ్ షాద్ నగర్ )కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరిగూడకు రైతు రఘునందన్ కి చెందిన 08 ఆవుల మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన సంఘటనపై ఆరా తీశారు. షెడ్ లో బీహార్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు పనిచేస్తున్నారు. బుధవారం రాత్రి కొందరు మురుకుల దాన మరియు పత్తి చెక్కలో అత్యంత నిర్లక్ష్యంగా యూరియా కలిపి, అక్కడి నుండి పరారయ్యారు. శుక్రవారం ఉదయం దానలో యూరియా కలిసిన సంగతి గమనించని యజమాని రఘునందన్ ఎప్పటిలాగే ఆవులకు ఆ మేతను వేశాడు. ఆ దాన తిన్న కొద్దిసేపటికే ఆవులు తీవ్ర అస్వస్థతకు గురయ్యాయి. ఊపిరాడక ఒకదాని తర్వాత ఒకటి విలవిలలాడుతూ కిందపడిపోయాయి.ఈ ప్రమాదంలో మొత్తం 8 ఆవులు, ఒక దూడ అక్కడికక్కడే మరణించినట్లు రైతు రఘునందన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, కౌన్సిలర్స్ కోస్గి శ్రీనివాస్,చంద్రకళ రాజేందర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రవి నాయక్, వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# దాటవేతలు లేవు, ఎగవేతలు లేవు! రైతులు గడువు మరిచినా, ఆయన మరువడు!

రేపు రైతుల ఖాతాలలో 23వ విడత కిసాన్ సమ్మాన్ నిధి డబ్బుల జమ

రైతుల పక్షపాతి నరేంద్రమోడీ కు ధన్యవాదాలు

బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి.



( లోకల్ గైడ్ షాద్ నగర్ )భారత రైతుల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద 23వ విడత ఆర్థిక సహాయాన్ని జూన్ 20, 2026న రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయనుందని బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి అన్నారు. గత పది సంవత్సరాలుగా నిర్విరామంగా గడువు లోపల ఎలాంటి ఎగవేతలు, దాటవేతలు లేకుండా, రైతులు ఎదురుచూడకుండానే సకాలంలో వారి ఖాతాలలో డబ్బులు జమ చేసిన ఘనత నరేంద్ర మోడీ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి దక్కిందని పేర్కొన్నారు. 23వ విడత నిధుల విడుదలతో దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులు లబ్ధి పొందనున్నారని, రైతుల ఆదాయాన్ని పెంచడం, వ్యవసాయ వ్యయాలను తగ్గించడం మరియు వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తోంది అన్నారు.రైతు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమం రైతాంగానికి మరింత భరోసాను కల్పిస్తోందని, కొందుర్గు మండల రైతుల పక్షాన నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలిపారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్



లోకల్ గైడ్ (బెజ్జంకి), జూన్ 19: బెజ్జంకి మండలంలోని రాంసాగర్ గ్రామపంచాయతీ పరిధిలోని బెజ్జంకి ఎక్స్ రోడ్, తోటపల్లి, లక్ష్మీపూర్ గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు.ఇటీవల కుటుంబ సభ్యులను కోల్పోయిన కుటుంబాలను కలిసి వారి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ కష్టకాలాన్ని ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు.ఈ సందర్భంగా డా. రసమయి బాలకిషన్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాకాల మైపాల్ రెడ్డి, లింగాల లక్ష్మణ్, తిరుపతి, శేఖర్ బాబు, శ్రీనివాస్ రావు, దేవయ్య, కవ్వంపెల్లి శ్రీనివాస్, బాబు, అనిల్, రాజిరెడ్డి, అంజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అర్జున్, శంకర్, ఎస్. రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)నీట్ పరీక్ష నిర్వహణ సజావుగా జరిగేందుకు 163 బిఎన్ఎస్-ఎస్ (144 సెక్షన్) అమలు -- జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్‌నీట్ ప్రవేశ పరీక్ష ఎలాంటి అంతరాయం లేకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ నితికా పంత్ తెలిపారు.జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రం జనకాపూర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల బాలుర జూనియర్ కళాశాలను శుక్రవారం జిల్లా ఎస్పి పరిశీలించి,సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.పరీక్ష నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లు,భద్రతా చర్యలు,అభ్యర్థుల ప్రవేశం,సీసీ కెమెరాల పనితీరు తదితర అంశాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా బిఎన్ఎస్ఎస్ సెక్షన్163(144 సెక్షన్)అమలు చేయనున్నట్లు తెలిపారు.

## అభ్యర్థులు పరీక్ష కేంద్రంలోకి తీసుకురావాల్సిన వస్తువులు..

అడ్మిట్ కార్డు,పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు(2),పోస్ట్ కార్డు సైజ్ ఫోటో (1),ఒరిజినల్ ఆధార్ కార్డు ప్రింట్,పెన్,పెన్సిల్ లాంటి వస్తువులకు అనుమతి లేదని,ట్రాన్స్పరెంట్ వాటర్ బాటిల్ కు మాత్రమే అనుమతి ఉందని,ఆదివారం ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 1:30గంటల వరకు అభ్యర్థులకు పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఉంటుందని,ఈ సమయంలోనే అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5:15 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు.పరీక్ష సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని ఎస్పీ తెలిపారు.అమలు చేయబడిన నిషేధాజ్ఞల ప్రకారం పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదని,సభలు,సమావేశాలు,ర్యాలీలు,ధర్నాలు పూర్తిగా నిషేధం అని,పరీక్ష కేంద్రం నుండి 500మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు 21న ఉదయం 6గంటల నుండి సాయంత్రం 7గంటల వరకు మూసివేయాలని,ఈ ఉత్తర్వులను ఎవరైనా అతిక్రమించిన పక్షంలో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డిఎస్పి అశోక్,ఆసిఫాబాద్ సిఐ బాలాజీ వరప్రసాద్,కళాశాల ప్రిన్సిపల్ అబ్దుల్ రహీం పాల్గొన్నారు.

# ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలి ఏఐఎస్ఎఫ్

పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫాంల అక్రమ విక్రయాలపై చర్యలు తీసుకోవాలి.

నిబంధనలు ఉల్లంఘించే విద్యాసంస్థలపై ఎంఈఓ తనిఖీలు చేపట్టాలి.

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పవన్ చౌహాన్

మండల విద్యాధికారి మనోహర్ కి ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాశ్ నాయక్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది

ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలి




( లోకల్ గైడ్ షాద్ నగర్ )ప్రస్తుత విద్యాసంవత్సరంలో ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలు నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్న ఫీజుల దోపిడీని తక్షణమే అరికట్టాలని అఖిల భారత విద్యార్థి సమైక్య రంగారెడ్డి జిల్లా సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం ఫరూక్నగర్ మండల విద్యాధికారి కి ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం. పవన్ చౌహాన్, జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యా హక్కు అనేది -- వ్యాపారం కాదు అని అన్నారు. కానీ నేడు కార్పొరేట్ శక్తులు విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చేసి తల్లిదండ్రుల రక్తాన్ని పిండుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ, జీవోలకు విరుద్ధంగా విపరీతమైన డొనేషన్లు, ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.?పాఠశాలల ప్రాంగణాల్లోనే రూల్స్ కు విరుద్ధంగా టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫాంలు అమ్ముతూ అక్రమంగా సొమ్ము చేసుకుంటున్న వ్యాపార దోపిడీని తక్షణమే అరికట్టాలని వారు కోరారు. మండల విద్యాధికారులు నిరంతరాయంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, ప్రభుత్వ నిబంధనలు అమలు జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించి, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, లేనిపక్షంలో విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా విద్యార్థి లోకాన్ని ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు, ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ముఖ్య నాయకులు, సాయి చౌహన్ , నితీష్, చరణ్, హర్ష, చందు, శివ ప్రసాద్, శివానంద్, విశాల్, అబ్దుల్ రహమాన్ , తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి






నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 19 :ఓటరు జాబితాలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా సమగ్రంగా, పారదర్శకంగా రూపొందించేందుకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ --2026 ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. బూత్ లెవల్ ఆఫీసర్లు, బూత్ లెవల్ ఏజెంట్లకు ఈ నెల 24వ తేదీలోగా శిక్షణ కార్యక్రమాలను పూర్తి చేయాలని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 25వ తేదీ నుంచి బీఎల్ఓ లు తమ పోలింగ్ కేంద్రాల పరిధిలో ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అక్టోబర్ 1వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించే వరకు ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం అన్ని కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, షెడ్యూల్‌కు అనుగుణంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని సీ.ఈ.ఓ దృష్టికి తెచ్చారు. అన్ని స్థాయిల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, జిల్లా స్థాయిలో మూడు దశలలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించామని అన్నారు.బూత్ లెవల్ అధికారులకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేశామని, ఇంటింటి సర్వే సందర్భంగా బి ఎల్ ఓ లు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలపై సమగ్ర అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోపు ఎస్ఐఆర్ ప్రక్రియను సజావుగా పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రీ మ్యాపింగ్ 87. శాతం పూర్తయ్యిందని తెలిపారు. 1565 పోలింగ్ కేంద్రాల పరిధిలో రాజకీయ పార్టీలు బీ.ఎల్.ఏ ల నియామకాలు పూర్తి చేశాయని, వారికి ఐ.డీ కార్డులు సమకూర్చాల్సిందిగా సూచించామని అన్నారు. కాగా, జిల్లాకు బీ ఎల్ ఓ కిట్లు కేటాయించాలని సీ.ఈ.ఓ ను కోరారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ భుజంగ రావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, బోధన్ ఆర్డీఓ విజయలక్ష్మి, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, ఏఈఆర్ఓలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎడ్యుకేషన్ అవార్డ్స్--2026

– గ్రామీణ విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నదే మా లక్ష్యం

– సీజీఐ సంస్థ వారి సహకారంతో ప్రగతి వెల్ఫేర్ సొసైటీ వారి ఉత్తమ విద్య అవార్డుల పంపిణీ





( లోకల్ గైడ్ షాద్ నగర్ )విద్యార్థులలో ఉపాధ్యాయులలో ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రగతి మండల్ ఎడ్యుకేషన్ అవార్డ్స్--2026 కార్యక్రమం ఫరక్ నగర్ మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతిలో 450 కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులను, అలాగే మార్కుల సంఖ్యతో సంబంధం లేకుండా పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన బాలికలను బ్యాగులు, పుస్తకాలు, ప్రశంస పత్రాలు అందజేసి సత్కరించారు.తమ తమ సబ్జెక్టులో 100 శాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులను జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు. అలాగే మండలంలోని పాఠశాలల్లో 95 శాతం ఉత్తీర్ణత సాధించిన ముగ్గురు ప్రధానోపాధ్యాయునులకు ప్రత్యేక అవార్డులు, జ్ఞాపికలు అందజేశారు.కార్యక్రమంలో మొత్తం 605 మంది విద్యార్థులకు, 73 మంది ఉపాధ్యాయులకు అవార్డులు, జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందించారు.ఈ కార్యక్రమానికి నిధులు సమకూర్చిన సీజీఐ సంస్థ నుండి డైరెక్టర్లు అయిన సుధాకర్, కిరణ్ కుమార్, షర్మిల పాల్గొని గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల చదువును కొనసాగించడానికి ఈ కార్యక్రమాలకి సహకరిస్తున్నట్టు తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శేఖర్, అరుణ, శారద, అనూష మరియు రిటైర్డ్ హెడ్మాస్టర్ నందిగామ సురేష్ కుమార్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఇలాంటి అవకాశాలు కేవలం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలకే ఉంటాయని అందుకోసం ఎక్కువ మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరి ఇలాంటి అవకాశాలను సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రగతి వెల్ఫేర్ సొసైటీ సీనియర్ కోఆర్డినేటర్ శంకర్ మరియు సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ మురళీకృష్ణ మాట్లాడుతూ ఈ కార్యక్రమం జరగడానికి నిధులు సమకూర్చిన సి జి ఐ సంస్థ వారిని మరియు ఈ కార్యక్రమం జరగడానికి వేదికను సమకూర్చిన మున్నావర్ అహ్మద్ ను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ జగదీష్, ప్రగతి, కార్తీక్, శ్రీకాంత్, తులసి, లావణ్య, శృతి, 9 మంది జ+× వాలంటీర్లు ఇతరులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం, ఉపాధ్యాయుల కృషిని గౌరవించడం ద్వారా గ్రామీణ ప్రాంత విద్యా ప్రమాణాలు పెరుగుదలకు తోడ్పడడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

# ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు..




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,మాజీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి సురేఖ ల ఆదేశాల మేరకు.మంచిర్యాల ఎమ్మెల్యే నివాసంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు యువతే నేటి దేశ భవిష్యత్తు అనే నినాదంతో ఆయన ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు.దేశ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే తమ నాయకుడి ప్రధాన లక్ష్యమని నిరుద్యోగం,పేపర్ లీకేజీలతో యువత తీవ్ర ఇబ్బందులు పడుతోందని ఉద్యోగాల కల్పనకు విధానాల్లో మార్పు రావాలని ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.సామాజిక న్యాయం సమాన సమానత్వ అవకాశాల కోసం కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసిన మహనీయుడు ఆయన అని అన్నారు.బిజెపి ప్రభుత్వం పెత్తందారులకే పరిమితం అవుతుందని సామాన్యులు రైతులు యువత కోసం కాంగ్రెస్ నిరంతరం పోరాడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవాపూర్ ఆదాని సిమెంట్ కంపెనీ యూనియన్ అధ్యక్షులు కొక్కిరాల సత్యపాల్ రావు,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,మంచిర్యాల నగర కాంగ్రెస్ అధ్యక్షులు తూముల నరేష్,పలువురు కార్పొరేటర్లు,కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయకురాలు,ఎన్ ఎస్ యు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేములపల్లి పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ .



లోకల్ గైడ్ .నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.నల్గొండ జిల్లా వేములపల్లి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ వార్షిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి, రికార్డుల నిర్వహణ, కేసుల దర్యాప్తు పురోగతి, సిబ్బంది పనితీరు తదితర అంశాలను సమీక్షించారు.తనిఖీలో భాగంగా స్టేషన్‌లో నిర్వహిస్తున్న ఎఫ్ఐఆర్ రిజిస్టర్లు, కేసు డైరీలు, బీట్లు, వారెంట్లు, పెండింగ్ కేసులు, కమ్యూనిటీ పోలీసింగ్ రికార్డులు తదితర పత్రాలను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు న్యాయం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల నమోదైన రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, ఇతర నేరాల వివరాలను సమీక్షించి, వాటి నివారణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, అవగాహన కార్యక్రమాలు, ప్రమాదకర ప్రాంతాల గుర్తింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.గ్రామాలు, ప్రధాన కూడళ్లు, వ్యాపార సముదాయాలు, దేవాలయాలు , ప్రజా రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటును మరింత విస్తరించాలని సూచించారు. సీసీ కెమెరాలు నేరాల నియంత్రణతో పాటు నేరస్తులను గుర్తించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. దొంగతనాల నివారణకు రాత్రి వేళల్లో నైట్ బీట్లు, వాహన తనిఖీలు, అనుమానిత వ్యక్తులపై నిఘా చర్యలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. గ్రామాల్లో బీట్ అధికారులు ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ స్థానిక సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా, పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వలు మరియు తరలింపు, పేకాట, గుట్కా , ఇతర అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, సమాచారం సేకరణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అలాగే మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, యువతలో అవగాహన కార్యక్రమాలు, డ్రగ్స్ నిర్మూలన చర్యలు, శాంతిభద్రతల పరిరక్షణ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజలకు సత్వర సేవలు అందించే విధంగా స్టేషన్ సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ప్రతి ఫిర్యాదును బాధ్యతతో స్వీకరించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది హాజరు, ఆయుధాల నిర్వహణ, కమ్యూనికేషన్ వ్యవస్థలు, అత్యవసర స్పందన విధానాలను కూడా ఎస్పీ పరిశీలించి తగిన సూచనలు చేశారు.ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ సాధ్యమవుతుందని పేర్కొంటూ, అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ఎస్బి సీఐ ఆదిరెడ్డి, మిర్యాలగూడ రూరల్ సీఐ పి.ఎన్.డి ప్రసాద్, వేములపల్లి ఎస్.ఐ వెంకటేశ్వర్లు సిబ్బంది ఉన్నారు.

# టిడిపిలో పలువురు చేరిక.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) హైదరాబాదులోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో జరిగిన తెలుగుదేశం అనుబంధ కార్మిక సంఘం టిఎన్టియుసి రాష్ట్రవ్యాప్త సమావేశంలో బెల్లంపల్లి నియోజక వర్గానికి చెందిన సుమారు 20మంది తెలుగుదేశం పార్టీలో చేరారు.గతంలో బడుగు బలహీన వర్గాల వారికి అన్ని వర్గాల వారికి చేసిన పనులకు ఆకర్షితులై జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు,అరవింద గౌడ్,టి ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు ఎం కె బోస్ సమక్షంలో ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో టి ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు టి మణి రామ్ సింగ్ వారికి కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో గజ్జల దుర్గయ్య,రామటెంకి హరిబాబు,గోమాస రాజం,గోమాస వెంకటేశం,టి మధునయ్య,డి సాగర్,తైదల దుర్గయ్య,సింగతి కృష్ణ,బి కిరణ్,జి నాగార్జున,కె రాజనర్సు,మహేష్ బాబు,గజ్జల శంకర్,పి వెంకటేష్,టి అవినాష్,డి సాగర్,గుడిపల్లి శంకర్,పెద్ది రాము,రాజబాబు,ఎస్ కె అక్బర్ బాషా,పి రాజు,డి శ్రీహరి తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో గద్దెల నారాయణ,బుక్కెర అంజిబాబు,ఎబిఎన్ మోహన్ రావు,డి జగదీష్,నిమ్మకాయల ఏడుకొండలు,గడిపల్లి శంకర్,కె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాధికారతకు శిక్షణలే బలమైన పునాది

హసన్‌పర్తిలో ఎస్‌బిఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థను సందర్శించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్19(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన పెంపొందించేందుకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని మహిళలు, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు (సీఆర్పీలు) తమతో పాటు సమాజ ఆర్థికాభివృద్ధికి దోహద పడాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సూచించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండల కేంద్రంలోని సంస్కృతి విహార్‌లో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఎస్‌బీఐ ఆర్‌సెటీ)లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన 64 మంది కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాన్ని (ఫైనాన్షియల్ లిటరసీ అవేర్‌నెస్ ప్రోగ్రామ్) జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమం నిర్వహణ, లక్ష్యాలు, అందిస్తున్న అంశాలపై వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘాల సభ్యుల్లో డిజిటల్ లావాదేవీలు, నగదు రహిత చెల్లింపులు, సైబర్ నేరాల నివారణ, బ్యాంకింగ్ సేవల వినియోగం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బీమా పథకాల పై సీఆర్పీలకు సమగ్ర అవగాహన కల్పిస్తున్నట్లు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్, ఎస్‌బీఐ ఆర్‌సెటీ ఇన్‌చార్జి డైరెక్టర్ మహేందర్ కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామ స్థాయిలో మహిళా సంఘాల సభ్యులకు సమర్థవంతంగా చేరవేసి ఆర్థిక అక్షరాస్యతను మరింత విస్తరించాల్సిన బాధ్యత సీఆర్పీలపై ఉందన్నారు. ఆర్థిక వ్యవహారాలపై అవగాహన పెరగడం ద్వారా కుటుంబాలు ఆర్థికంగా మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు.అనంతరం సంస్థలో కుట్టు, బ్యూటీ పార్లర్ మేనేజ్‌మెంట్ కోర్సుల్లో శిక్షణ పొందుతున్న 40 మంది మహిళలతో కలెక్టర్ ముఖాముఖి నిర్వహించారు. శిక్షణ ద్వారా పొందుతున్న నైపుణ్యాలను స్వయం ఉపాధి అవకాశాలుగా మలుచుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలని సూచించారు. మహిళలు ఉపాధి అవకాశాలను సృష్టించుకునే దిశగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు.అనంతరం సంస్కృతి విహార్ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవన్ పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుని, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ మేన శ్రీను, తహసీల్దార్ కిరణ్ కుమార్, డీఈ శ్రీనివాసరావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పేదలు రైతులు యువత మహిళల సంక్షేమ కోసం అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది.

బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు.



లోకల్ గైడ్ .నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.నల్గొండ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి చేసుకున్న 12 సంవత్సరాల సుపరిపాలన, సేవా కార్యక్రమాలు దేశాభివృద్ధిలో సాధించిన విజయాలపై మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు , రాష్ట్ర




అధికార ప్రతినిధి రాహుల్ , జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి తదితరులు,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం భారతీయ జనతా యువ మోర్చా ముఖ్య నాయకులతో కలిసి నిర్వహించిన నమోబియువబికాన్క్లేవ్ సన్నాహక సమావేశంలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గత 12 సంవత్సరాల్లో మోదీ ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లిందని, పేదలు, రైతులు, యువత మరియు మహిళల సంక్షేమం కోసం అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విజయాలను ప్రతి ఇంటికీ చేరవేయడంలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. అలాగే రాబోయే నమో యువ కాన్క్లేవ్‌ను విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు.

# జూన్ 23 న “రాష్ట్ర వ్యాప్త పాఠశాలల బంద్” కు ఏబీవీపీ పిలుపు

ప్రైవేట్,కార్పొరేట్ విద్యా మాఫియాకు బ్రాండ్ అంబాసిడర్ లా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి

రేషనలైజేషన్ పేరుతో 23000 ప్రభుత్వ స్కూళ్ల మూసివేతకు కుట్ర

ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల విచ్చలవిడి ఫీజుల దోపిడీకి ప్రభుత్వం రెడ్ కార్పేట్

అటకెక్కిన విద్యాహక్కు చట్టం

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కరువు

ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులకు ఇంకా అందని స్కూల్ యూనిఫామ్స్




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్19(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల విద్య నిర్వీర్యం అవుతుందని,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా విద్యాశాఖ మంత్రిగా ఉండి ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలకు బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తున్నాడని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల ఎత్తివేతకు కుట్ర చేస్తూ, ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల ఆర్థిక దోపిడీకి కొమ్ముకాస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా ఏబివిపి ఆధ్వర్యంలో జూన్ 23న రాష్ట్ర వ్యాప్త పాఠశాలల బంద్ కు పిలుపునిస్తున్నట్లుగా ప్రకటించారు. వరంగల్ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం రోజున నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాచర్ల రాంబాబు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పేద విద్యార్థులకు విద్యను దూరం చేయాలని కుట్ర చేస్తున్నాడని, అందుకే రేషనలైజేషన్ పేరుతో 23000 ల పాఠశాలలను మూసేందుకు కంకణం కట్టుకున్నాడని,ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలకు ఏజెంట్ లా వ్యవహరిస్తున్నాడని, విచ్చలవిడిగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వం రెడ్ కార్పేట్ పరిచిందని ఎద్దేవా చేశారు.వెంటనే ప్రభుత్వం ఫీజుల దోపిడీని అరికట్టి, ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు,కార్పొరేట్ స్కూళ్లలో పేద విద్యార్థులకు ఉచితంగా 25 శాతం సీట్లను అందించే విద్యాహక్కు చట్టాన్ని ప్రభుత్వం అటకెక్కించిందన్నారు. రాష్ట్రంలో పాఠశాలలు పర్యవేక్షణ లేకుండా నడుస్తున్నాయని కావున ఖాళీగా ఉన్న ఎంఈఓ,డిఈఓ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ఆయన ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ఒక పర్మిషన్ పేరు మీద పలు బ్రాంచు లు నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుంచి ఆర్థిక దోపిడీకి పాల్పడుతు సరస్వతి నిలయాలు లాంటి పాఠశాలలను వ్యాపార కేంద్రాలుగా మారుస్తున్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి ఖాళీగా ఉన్న టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,అదేవిధంగా గురుకుల పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించాలని, ఫుడ్ పాయిజన్ కి తావులేకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, జాతీయ విద్యా విధానం 2020ని,విద్య హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పాఠశాలలు రీ ఓపెన్ అయిన ఇంతవరకు కొంతమంది విద్యార్థులకు స్కూలు యూనిఫామ్స్ ఇవ్వకపోవడం రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యా వ్యవస్థ పై చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో “బ్రేక్ ఫాస్ట్ స్కీమ్” ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ విద్యా వ్యవస్థను గాడిన పెట్టాలని,ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల ఆర్థిక దోపిడిని నియంత్రించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.విద్యార్థి వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈ నెల 23న ఏబీవీపీ పాఠశాలల బందుకు పిలుపునిచ్చిందని తెలిపారు.కావునా విద్యార్థులు,వారి తల్లిదండ్రులు ఈ బంద్ కు సహకరించి విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జూపల్లి దీపిక, రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజ్ కుమార్, విభాగ్ కన్వీనర్ ఆరేపెల్లి సుజిత్, గుంటి అభిలాష్,గుగులోత్ నవీన్, రేక అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\